

19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర


విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

బుధవారం 03-12-2025 పేజీలు : 26


2వ పేజీలో

## మైమరిపించే విశాఖ అందాలు



⇨ పర్యాటకులకు స్వర్గధామం.. ⇨ అడవి లో వీరబూస్తున్న ప్రకృతి అందాలు ⇨ విశాఖకు క్యూ కడుతున్న సందర్శకులు ⇨ ఈసారి పెరగనున్న టూరిస్టుల సంఖ్య ⇨ ఒరిస్సా, బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ నుంచి సందర్శకుల రాక ⇨ అందంగా ముస్తాబవుతున్న సుందరనగరం ⇨ పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి పొందుతున్న విశాఖ ⇨ పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు

3 లో



## సైబర్ నేరాలపై సీపీ ఉక్కుపాదం



- పెరుగుతున్న సైబర్ క్రైమ్ బాధితులు
- ఫోన్ కాల్స్ ,లింకులతో బాధితులకు వల
- విదేశాల్లో డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో మోసం
- బాధితులలో ఎక్కువగా విశాఖ వాసులే
- వాట్సప్ లో మహిళలకు వేధింపుల తో సీపీ సీరియస్
- గంటల వ్యవధి లో అరదండలు వేస్తున్న సైబర్ క్రైం పోలీసులు

## విశాఖ వేదికగా ఫిబ్రవరిలో ఐఎఫ్ఆర్

వార్త 6వ పేజీలో

## సచివాలయ సిబ్బందిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

వార్త 2వ పేజీలో

## హార్బర్ సబ్ డివిజన్‌లో గందరగోళం!



2వ పేజీలో

⇨ సిఐలను వేధిస్తున్న ఏసీపీ..? ⇨ సిపి వద్దకు చేరిన పంచాయతీ ⇨ విచారణకు ఆదేశించిన సీపీ..? ⇨ హార్బర్ సబ్ డివిజన్ సిఐ ల పై ఏసీపీ రుబాబు అంటూ ఆరోపణలు..? ⇨ గతంలో వన్ టౌన్ సీఐ పై కూడా వేధింపులు..! ⇨ పలుమార్లు సీపీ చెబుతున్న మారని తీరు.. ఆదేశాలు బేఖాతర్..

## జీవీఎంసీలో కమీషన్ల లొల్లి



■ పర్సంటేజీల కోసం కాంట్రాక్టర్లపై ఒత్తిళ్లు ■ జలగల్లా కార్పొరేటర్లు ■ మరోవైపు ఇంజనీరింగ్ అధికారుల ఒత్తిళ్లు ■ 1 నుంచి 2 శాతానికి కమీషన్ పెంచేసిన గాజువాక కార్పొరేటర్ ■ 5 నుంచి 6 శాతం చేసిన ఇంజనీరింగ్ అధికారులు ■ ఇప్పటికే రూ.400 కోట్లు బకాయిలు పెట్టిన జీవీఎంసీ ■ తలలు పట్టుకుంటున్న కాంట్రాక్టర్లు

వార్త 3వ పేజీలో

# మైమరిపించే విశాఖ అందాలు

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు, కైలాసగిరిపై అద్దాల వంతెన, రుషికొండ బ్లూఫ్లాగ్ బీచ్, సెంట్రల్ పార్క్‌లో మ్యూజికల్ ఫౌంటేన్, బీచ్ రోడ్డులో మెరైన్ యుద్ధ విమానాల ప్రదర్శన ఇవన్నీ పర్యాటకంగా విశాఖ నగరానికి మణిహారంగా ఉన్నాయి. గతంలో సందర్శనీయ ప్రదేశాలకు పరిమితమైన పర్యాటకులు నేడు ఉల్లాస, ఆహ్లాదకర పర్యాటకానికి ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ తరహా కొత్త అందాలు, ఆనందాలతో కూడిన 'వైబ్రెంట్' విశాఖను పరిచయం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

**భూముల కేటాయించేలా..** భవిష్యత్తులో విశాఖ కేంద్రంగా పర్యాటకాన్ని కొత్త పుంతలు తొక్కించనున్నారు. ఇందులో భాగంగా నగర శివారులో భారీ బడ్జెట్‌తో కొత్త స్టార్ హొటళ్లు రానున్నాయి. ఇప్పటికే మే ఫెయిర్, ఒబెరాయ్‌కు స్థలాలు కేటాయించారు. మరికొన్నింటికి కేటాయి స్తున్నారు. ప్రస్తుతం పర్యాటకశాఖ వద్ద 324 ఎకరాలుంటే అందులో 212 ఎకరాల్లో పీపీపీ ప్రాజెక్టులు నడుస్తున్నాయి.

మిగిలిన భూములను కేటాయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**పెరగనున్న పర్యటకుల సంఖ్య..** విశాఖకు స్థానికులే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులు అధికం. అక్టోబరు ఆరంభం నుంచి వారి సంఖ్య పెరగనుంది. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలకు ప్రణాళిక చేస్తే బ్రాండింగ్ మరింత పెరుగుతుంది. ఇటీవలి విశాఖ ఫుడ్ ఫెస్టివల్ ఆదరణ పొందింది. ఆ తరహా విభిన్న ఉత్సవాలు చేపడితే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన ఉత్సవాలకు కొనసాగింపుగా బుక్ ఫెస్టివల్, సంప్రదాయ ఫుడ్ ఫెస్టివల్, చిరుతిళ్ల సంత, గుడ్డుతో ప్రత్యేక వంటకాలు, పర్యాటక రోడ్డుషోలు, కళా ప్రదర్శనల నిర్వహణపై దృష్టి సారించాల్సి ఉంది.

**టూరిస్టులకు ప్రత్యేక ప్యాకేజీలు..** వారాంతాలపై దృష్టిసారిస్తే నగరానికి వచ్చే పర్యాటకులు సందడిగా గడిపేందుకు ప్రత్యేక ఉల్లాస ప్రదేశాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని రెస్టారెంట్ల సంఘం సభ్యులు అభిప్రాయపడుతున్నారు. వారాంతాల్లో సంగీత ఉత్సవాలు, కిడ్స్ ఫెస్ట్, తరచూ రోడ్డుషోలు వంటివి నిర్వహించాలని కోరతున్నారు. అన్ని హొటళ్ల వద్ద నగరాన్ని సందర్శించేలా ప్యాకేజీలు అందుబాటులో ఉంచాలని వివరిస్తున్నారు.

దీంతో కొందరికి ఉపాధి కలుగుతుందని చెబుతున్నారు.

**వీఎంఆర్డీఏ పార్క్..** ఆర్కే బీచ్ వ్యూను చూస్తూ పర్యాటకులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పిక్నిక్లు జరుపుకునేందుకు, ఆహ్లాదాన్ని పొందేందుకు అనువైన ప్రదేశం. ఇటీవలే రూ.35 కోట్లతో పార్కు అత్యాధునికంగా అభివృద్ధి చేశారు.

**అటు కురుసుర.. ఇటు టీయూ 142..** ఆర్కే బీచ్ లో విహరించి కాస్తా ముందుకు వెళ్తే.. పర్యాటకులను ఆకట్టుకునే కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం ఉంటుంది. దాని ఎదురుగానే టీయూ-142 యుద్ధ విమాన మ్యూజియం. ఇప్పుడు వీటి సరసన... సీ హారియర్ మ్యూజియం సిద్ధమవుతోంది. ఇంకాస్త ముందకెళితే విక్టరీఎట్ సీ దర్శనమిస్తుంది.

**పురాతన బొర్రా గుహలు..** మీరు చరిత్ర ప్రేమికులైతే, బొర్రా గుహలు ఉత్తమ పర్యాటక ఆకర్షణలలో ఒకటిగా నిలుస్తాయి. అరకులోయలోని అనంతగిరి కొండల మధ్య ఉన్న ఈ గుహలు వేల సంవత్సరాల పురాతనమైనవే కాదు.. దేశంలో కనిపించే అన్ని గుహలలో అతిపెద్దవి. పూర్తిగా సహజ సున్నపురాయితో తయారైన ఈ గుహలు ప్రకృతిలో కాలిడోస్కోపిక్, జలపాతాలతో పాటు రాళ్లపై పడే కాంతి చాలా రంగురంగులుగా దర్శనమిస్తుంటాయి. ప్రతి ఏడాది సుమారు 3 లక్షల మంది పర్యాటకులు ఈ గుహలను సందర్శిస్తుంటారు.

**చరిత్ర చెప్పే మ్యూజియం..** వీటన్నింటినీ సందర్శించి.. ఇంకొంచెం ముందుకెళ్తే.. విశాఖ మ్యూజియం కనిపిస్తుంది. దాని ఎదురుగానే.. భారత నౌకాదళానికి చెందిన మొట్టమొదటి సబ్మెరైన్ కల్వరి ప్రోల్ కనిపిస్తుంది. విశాఖ మ్యూజియంలో భారత దేశ చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు ప్రదర్శిస్తుంటారు.

**అలా ఆర్కే బీచ్..** వైజాగ్ వచ్చే ప్రతి ఒక్కరూ బీచ్కు వెళ్లి తీరాల్సిందే. అందుకే వీకెండ్స్ అయితే ఇసకేస్తే రాలనంత జనం బీచ్ లో వాలిపోతారు. షాపింగ్ మొదలుకొని స్టే, డిన్నర్ వరకూ సకల సౌకర్యాలు పర్యాటకులకు ఇక్కడ లభిస్తాయి.

**ఆకట్టుకుంటున్న ఏజెన్సీ ప్రాంతాలు....** మన్యంలో పర్యాటకుల సందడి ఎక్కువగా ఉంది, ముఖ్యంగా వంజంగి వ్యూ పాయింట్ వంటి ప్రదేశాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ పర్యాటకులు మంచు అందాలను ఆస్వాదిస్తూ, ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, బొర్రా గుహలు, అగర్‌గూడ, గుండాల జలపాతాలు వంటి ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు.

**భారీ సంఖ్యలో తరలివస్తున్న పర్యాటకులు..** విశాఖ జిల్లా ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల సందడి నెలకొంది. మన్యం అందాలను చూసేందుకు భారీ సంఖ్యలో దీంతో వంజంగి హిల్స్‌లోని మేఘాల కొండకు చేరుకుని పర్యాటకులు మంచు అందాలను తమ కెమెరాలలో బంధిస్తున్నారు. సూర్యోదయం వేళ అక్కడి ప్రకృతి అందాలకు వారంతా ఫిదా అవుతూ సేల్ఫీలతో సందడి చేస్తున్నారు. పచ్చని కొండల మధ్య తేలియాడే పాల సముద్రం లాంటి మేఘాల సమూహాన్ని వీక్షించి తన్మయత్వం పొందారు. ఓ పక్కన పచ్చని చెట్లు. అంబరాన్ని తకుతున్నట్లుందే గిరి శిఖరాలు.. ఆ కొండలు మధ్య మధ్యలో తేలియాడుతున్న మేఘాలు.. ఉషోదయం వేళ చల్ల గాలి చలి.. ఆహ్లాదం కలిగించే వాతావరణం మరింత అద్భుతంగా ఉందని.. పర్యాటకులు చెబుతున్నారు. పాడేరు ఘాట్‌లోని మోదకొండమ్మ తల్లి పాదాలు గుడి ప్రాంతం, కాఫీ తోటలు, మత్స్యగుండం, జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతాలు, చింతపల్లి మండలంలోని లంబసింగి పర్యాటక ప్రాంతం, తాజంగి రిజర్వాయర్ వద్ద కూడా పర్యాటకుల సందడి నెలకొంది

**తీరప్రాంత వినియోగంతో అద్భుతాలు..** విశాఖకు 135 కిలోమీటర్ల సువిశాల సాగర తీరం ఉన్నా.. టూరిజం పరంగా సరిగా వినియోగించుకోలేకపోతున్నారు. పోర్ట్ ఆఫ్ కాల్ పేరుతో క్రూయిజ్ టూరిజం అభివృద్ధి చేయవచ్చు. పెద్ద క్రూయిజ్ను సముద్ర మధ్య భాగంలో నిలిపి.. డైనింగ్, ఫంక్షన్లు నిర్వహించేలా, క్యాసినోలు మొదలైన కమర్షియల్ టూరిజంని ప్రవేశపెడితే అద్భుతంగా ఉంటుంది. గోవా ఈ తరహాలోనే అభివృద్ధి చెందింది. అక్కడ జనాభా 2 మిలియన్లుంటే.. వచ్చే పర్యాటకులు మాత్రం 5 మిలియన్లుంటారు. కారణం.. పర్యాటకుల అభిరుచికి అనుగుణంగా స్థానికుల్లోనూ మార్పు వచ్చింది. ఫలితంగా గోవా మొత్తం టూరిస్ట్ డెస్టినీగా మారిపోయింది. దానికంటే మిన్నగా విశాఖను అభివృద్ధి చేయవచ్చు. ప్రజలు ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేస్తే... వైజాగ్ కచ్చితంగా.. దేశంలోనే నెంబర్ వన్ పర్యాటక ప్రాంతంగా మారుతుంది.

**ఛార్టర్లను అందుబాటులోకి తీసుకురావాలి..** ఛార్టర్లను విశాఖకు తీసుకురావాల్సిన అవసరం ఉంది. పొరుగు దేశాల నుంచి ఛార్టర్లు వస్తే.. ఒకేసారి 400 మంది పర్యాటకులు వస్తారు. వారికి తగిన ఏర్పాట్లను కల్పించాల్సి ఉంది. దీనివల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయి. గల్ఫ్, ఖతార్, కౌలాలంపూర్, బ్యాంకాక్, సింగపూర్, దుబాయ్, కొలంబో మొదలైన దేశాల నుంచి ఇక్కడి పర్యాటకులకు ఆహ్వానం పలికేలా ప్యాకేజీలు రూపొందించాలి. విదేశీ పర్యాటకులకు అనుగుణంగా ఎయిర్పోర్టులో మౌలిక వసతులు, నగరంలో సదుపాయాలు, హాస్పిటాలిటీ పెంచాలి. వైజాగ్ ప్రపంచాన్ని టూరిస్టులకు పరిచయం చేసేందుకు స్కిల్ డెవలప్మెంట్ ఉన్న స్టాఫ్ని నియమించుకోవాలి.

**10 విభిన్నతల టూరిజం..** బీచ్ టూరిజం, టెంపుల్ టూరిజం, క్రూయిజ్ టూరిజం, సస్టైనబుల్ టూరిజం, ఎకోటూరిజం, విలేజ్ టూరిజం, కల్చరల్ టూరిజం, అగ్రి టూరిజం, క్రియేటివ్ టూరిజం, డార్క్ టూరిజం.. ఇలా పది విభిన్న రకాల పర్యాటక అభివృద్ధికి కావల్సిన వనరులు విశాఖలో ఉన్నాయి. ఉదాహరణకు అరకులో కూల్ టూరిజం అభివృద్ధి చేయవచ్చు. గ్రామీణ విశాఖ, అరకు ప్రాంతంలో అగ్రి టూరిజం, విలేజ్ టూరిజం ప్రమోట్ చేస్తే అంతర్జాతీయ నగరాల నుంచి పర్యాటకులు క్యూ కడతారు. అదేవిధంగా.. హొమ్ స్టే సంస్కృతి తీసుకురావాలి. టూరిజం మార్కెట్లో హొమ్లో స్టేలకు మంచి డిమాండ్ ఉంది.

# హార్బర్ సబ్ డివిజన్లో గందరగోళం..?

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ పోలీసు శాఖకు తన మార్కు పాలనతో గుర్తింపు తీసుకొస్తున్న సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చికి కొందరు పోలీసు అధికారులు తలనొప్పిగా మారారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పోలీసు శాఖకు చెడ్డ పేరును తీసుకొస్తున్నారు.తీరు మార్చుకోవాలని కొన్నిసార్లు సిపి హెచ్చరించిన సిపి ఆదేశాలను బేకాతర్ చేస్తూ నచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు.తాజాగా విశాఖలో ఓ ఏసిపి తీరు వివాదాస్పదంగా మారింది.తన మాటే కాదు చేతలు కూడా వివాస్పదంగా ఉన్నాయి.కిందిస్థాయి అధికారులను, పోలీసు సిబ్బందిను తరచూ వేధింపులకు గురి చేస్తూ వస్తున్నారనే ఆరోపణలు నేడు బహిరంగంగా వచ్చిపడుతున్నాయి. ఎవరైనా గట్టిగా నిలదీసి అడిగితే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అక్కడ పని చేసే సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అతని వ్యవహార శైలిపై సిపి ఇటీవల ఎంక్వయిరీ వేయడం జరిగింది.విచారణ ఆనందం నివేదిక అందజేయాలని సదరు ఎంక్వయిరీ అధికారిని ఆదేశించడం జరిగింది.వన్ టౌన్,హార్బర్, మల్కాపురం,న్యూపోర్టు తో హార్బర్ సబ్ డివిజన్ కి ఎసి పి గా వ్యవహరిస్తున్న అధికారితోనే సమస్యలు వచ్చి పడుతున్నాయి.ఆ అధికారి వల్ల హార్బర్ సబ్ డివిజన్ లో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.ప్రస్తుతం హార్బర్లో ఉన్న స్టేషన్ సిబ్బంది ఏసిపి తో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో చేసిన వన్ టౌన్ సీఐ గా పనిచేసిన అధికారికి అక్కడ ఏసీపీ కి పడకపోవడం తో రచ్చ రచ్చ తో సీపీ వద్ద పంచాయతీ వెళ్ళింది.లావాదేవీలు విషయంలో ఇబ్బందులు గురి చేస్తున్నట్లు గతంలో పని చేసిన సీఐ సీపీ కి పిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.ఇప్పటికే అనేకసార్లు సదరు ఎసిపికి సీపీ వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగినట్లు సమాచారం.తాజాగా మొన్న కనకమహాలక్ష్మి అమ్మవారి భద్రత విషయంలో సరిగ్గా లేకపోవడంతో ఛార్జ్ మెమో లు అందజేసినట్లు భోగట్టా. ఇప్పటికే ఈ ఏసిపి పై అనేకమంది పిర్యాదులు చేసినట్లు తెలుస్తుంది. ఎన్నిసార్లు సీపీ చెప్పిన వినకుండా తనకు నచ్చినట్టుగా వ్యవహరిస్తున్న ఆ అధికారిపై సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి.ఆ ఏసీపీ మొదటినుంచీ వివాదాస్పదుడే. ప్రస్తుతం నగరంలోని ఆ ఏసీపీ, సీఐల మధ్య వాగ్వివాదం నడుస్తుంది. అతనే షాడో సీపీ లా వ్యవహరించి సిబ్బందిని భయపెట్టి, బెదిరిస్తున్నారంటూ అతనిపై మొదటినుండీ ఆరోపణలు ఉన్నట్లు కమిషనరేట్ గోడలే చెబుతున్నాయి. మొన్నటికి మొన్న ఒక సీఐ తో వాగ్వివాదం పెట్టుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెదిరింపులకు బెదరబోమన్న ఆ సీఐ పై కక్ష సాధింపు చర్యకు పాల్పడుతున్నారు. సదరు ఏసిపి తమ సిబ్బందిని అనధికారికంగా వినియోగించుకుంటున్నారని తిరిగి స్టేషన్ కు పంపమంటే తమపై రుబాబు చేస్తూ బెదిరిస్తున్నారని సీఐ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రతి విషయం ఈ సబ్ డివిజన్ సిబ్బంది ఈ అధికారి తో ఇబ్బందులు ఎదురుకుంటున్నప్పడకి సిపి దృష్టికి తీసుకువెళ్లలేము కదా అని అంటున్నారు. అయితే మొత్తానికి ఈ పంచాయతీ సిపి వద్దకు చేరింది. ఆ ఏసీపీ పేరెత్తితే బెంబేలెత్తిపోతున్న సిబ్బంది కూడా సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.తన దారికి రానివారిని తనదైన శైలిలో దారికి తెచ్చుకుంటున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. గతంలో వన్ టౌన్ సీఐ కూడా ఇతని బాధితుడే. సిపి ఆదేశాలు బేకాతర్ అనాధకారికంగా సిబ్బందిని ఉపయోగించుకుంటున్నారని సిపి హెచ్చరించిన సరే ఆ ఏసిపి పట్టించుకోవడం పట్ల సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి. తమ సిబ్బందిని తిరిగి పంపించాలని కోరిన సిఐలపై వేధింపులు పాల్పడటం చర్చకు దారి తీసింది. తాజాగా మల్కాపురంలో ఒక కానిస్టేబుల్ ను వెనక్కి తిప్పి పంపమంటే సదరు అధికారి పై బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలుస్తోంది!!దీనిపై విచారణ చేయమని సిపి ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగింది.డిసిపి 2 కి ఎంక్వయిరీ చేసి రిపోర్ట్ ఇవ్వమని సిపి ఆదేశించారు.ప్రతి విషయం సిపికి చెప్పుకోలేక సతమతమవుతున్నట్లు హార్బర్ స్టేషన్ సిబ్బంది చెబుతున్నారు.ఇందులో నిజమెంతోందో డీసీపీ 2 అధికారి నివేదిక ఆధారంగా తెలుస్తోంది..!

# సచివాలయ సిబ్బందిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

- సాగర్ నగర్-1 సచివాలయ సిబ్బంది పనితీరు పై అసహనం
- వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే సస్పెండ్ చేస్తా..

**విశాఖ సిటీ, డిసెంబర్ 02, మేజర్‌న్యూస్:** నిర్దేశించిన లక్ష్యాల మేరకు వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే సస్పెండ్ చేయక తప్పదని సచివాలయ ఉద్యోగుల పనితీరు పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సాగర్ నగర్-1, 2 వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయం-1లో ప్రభుత్వ లక్ష్యాల మేరకు తగిన విధంగా పురోగతి లేకపోవడాన్ని గమనించిన ఆయన అసంతృప్తి చెందారు. సిటిజన్ సర్వే, ఈ-కేవైసీ చేయటంలో బాగా వెనుకబడి ఉన్నారని, ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని నిలదీశారు. ఇంకా 400 మంది తాలూక ఈ-కేవైసీ పెండింగ్ ఉండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన వారం రోజుల సమయం ఇచ్చారు. ఈ వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే అత్యంత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డుల నిర్వహణ, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై అప్డేట్ గా ఉండాలని, ఎప్పటి పనే అప్పుడే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ ఉషారాణి ఉన్నారు.అనంతరం అదే కాంపౌండ్ లో ఉన్న యూపీహెచ్సీని సందర్శించిన కలెక్టర్ అక్కడి పరిస్థితులను గమనించారు. అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పలువురు సామాన్య ప్రజలతో మాట్లాడారు. రోజువారీ ఓపీ, సిబ్బంది హాజరు, ఇతర వివరాలపై అక్కడ అధికారులను ఆరా తీశారు. ప్రజలకు నాణ్యమైన రీతిలో మెరుగైన సేవలందించాలని ఈ సందర్భంగా సూచించారు.





# సైబర్ నేరాలపై సిపి ఉక్కు పాదం..

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

సైబర్ క్రైమ్ నేరస్తులపై విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఉక్కు పాదం మోపుతున్నారు.వచ్చిన ప్రతి ఫిర్యాదు పై వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు.బాధితులకు తగు న్యాయం చేస్తున్నారు.ఆయన సిపిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేరాల నియంత్రణకు అహర్నిశలు శ్రమిస్తున్నారు.విశాఖలో ప్రశాంత వాతావరణము నెలకొల్పేందుకు కృషి చేస్తున్నారు.శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యం చేస్తున్నారు.మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పాత నేరస్తులు ,రౌడీ షీటర్ల పై నిఘా పెడుతున్నారు.అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.ఒక విధంగా చెప్పాలంటే సిపి గా ఈయన వచ్చిన తర్వాతే విశాఖలో కాస్ట్ ఆఫ్ కూస్తో శాంతిభద్రతలు నెలకున్నాయి అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి వాటి పరిష్కారం కోసం పనిచేసే అధికారి గా మాత్రమే కాకుండా ఒక కుటుంబ సభ్యుడిగా వ్యవహరిస్తూ ఉండటం పట్ల సర్వత్ర ప్రశంసలు వస్తున్నాయి.చివరికి రాష్ట్ర ప్రభుత్వం కూడా పోలీసు శాఖకు ఈయన చేస్తున్న సేవలను గుర్తించి ప్రశంసలు గుప్పిస్తుంది.విశాఖ పోలీస్ శాఖలో తన మార్కు పాలన చూపిస్తూ నేరస్థులకు చుక్కలు చూపిస్తున్నారు.అలాగే సైబర్ క్రైమ్ పే ప్రత్యేక దృష్టిసారించి నేరస్తుల పని పడుతున్నారు.సోషల్ మీడియాను అడ్డాగా చేసుకుని పలువురును మోసం చేస్తూ బెదిరిస్తూ భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్న మోసగాలను కటకటాల వెనక్కి పంపిస్తున్నారు.వాట్సప్ అలాగే ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ వంటి యాప్ లా ద్వారా అమాయకమైన ప్రజలకు వల విసురుతూ వారిని సైబర్ నేరస్థులు మోసం చేస్తున్నారు.తాజాగా మరో కేసులో ఒక మహిళను సోషల్ మీడియా ద్వారా విధిస్తున్న నిందితుడు అరెస్టు చేయడం జరిగింది.ఇంస్టాగ్రామ్ ద్వారా ఒక మహిళను ఒక వ్యక్తి పరిచయం చేసుకున్నాడు. పర్సనల్ ఫొటోస్ ని తీసుకొని తరువాత డబ్బులకు ఆశపడి ఫొటోస్ మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా పోస్ట్ చేస్తానని వివిధ రకాల వాట్సప్ అలాగే ఇంస్టాగ్రామ్ వేదికగా వేధిస్తున్న ముద్దాయిపై సిపి ఆదేశాలతో సబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి , సాంకేతిక సహాయంతో గుర్తించి, రిమాండ్ కి పంపించడం జరిగింది.నగరానికి చెందిన ఒక మహిళకు ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయమైన ముద్దాయి ఆమెను ప్రేమిస్తున్నానని నీట్ సీట్ %ంమఫ్% ఇప్పిస్తానని పరిచయం పెంచుకుని సాధారణ ఫోటోలను సేకరించి నీట్ సీట్ కావాలంటే రూ.30 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పి, దానికి నిరాకరించినందుకు, గతంలో సేకరించిన సాధారణ ఫోటోలను న్యూడ్ గా మార్ఫింగ్ చేసి దొంగతనం చేసిన సెల్ ఫోన్ లు సిమ్ కార్డులను ఉపయోగించి క్రియేట్ చేసిన వాట్సప్ అకౌంట్స్ నుండి పిర్యాదికి పంపించి, డబ్బు కోసం బెదిరింపు మెసేజెస్ చేయడంతో అవి చూసి భయానికి లోనైన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించిన పోలీసులు సిపి ఆదేశాలతో రంగంలో దిగడం జరిగింది. బాధితురాలికి ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయం అయిన వ్యక్తి డబ్బు కోసం వేదింపులకు పాల్పడినట్లు, గుర్తించి సదరు వ్యక్తి గతంలో కూడా ఇలాంటి నేరానికి పాల్పడి నగరానికి చెందిన ఒక మహిళ వద్ద నుండి రూ. 3,50,000 రూపాయలు మోసగించినట్లు దర్యాప్తులో బయటపడటంతో, దర్యాప్తు ప్రక్రియలో ముద్దాయి గుంటూరు జిల్లా, చెందిన మదినపాటి నాగులు మీరా గా గుర్తించారు. అనంతరం, నవంబర్ 29న అతడిని అరెస్ట్ చేసి, చట్టపరమైన ప్రక్రియలతో రిమాండ్‌కు తరలించడం జరిగింది.ఈ ఒక్క కేసు అనే మాత్రమే కాదు సిపి ఆధ్వర్యంలో చాలా కేసులను ఛేదించడం జరిగింది. ముఖ్యంగా సైబర్ క్రైమ్ పై దృష్టి సారించిన సిపి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.గతంలో విదేశాల్లో డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరిట రాష్ట్రానికి చెందిన పలువురిని కంబోడియాకు తీసుకెళ్లి మోసం చేసిన సంఘటన జరిగింది. అక్కడ చీకటి గదుల్లో బంధించి ఫెడెక్స్, టాస్క్‌గేమ్స్, ట్రేడింగ్‌తో పాటు ఆన్‌లైన్ స్కాంలు చేయాలని వారిని చిత్రహింసలకు గురి చేసిన విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. సైబర్ మోసాల్లో వచ్చిన డబ్బులో 99 శాతం కంబోడియా ముఠా తీసుకుంటారు. మిగిలిన ఒక శాతం కూడా బాధితులు అక్కడే ఖర్చు చేసేలా పబ్, క్యాసినో, వ్యభిచారం వంటి సదుపాయాలు కల్పించినట్లు అధికారుల విచారణలో తేలింది. ఈ కేసులో విశాఖ పోలీసులు ఈ ముఠా చేతుల్లో చిక్కిన 58 మందిని రక్షించారు.

సిపి పారదర్శకంగా వ్యవహరించి ఈ కేసులో బాధితులు రక్షించడం జరిగింది.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలను కంప్యూటర్ నైపుణ్యం, మెలకువలతో సైబర్ మోసాలను సులువుగా ఛేదించవచ్చునని సిపి తెలియజేశారు. సైబర్ నేరాల దర్యాప్తులో మెలకువలు, ఎప్పటికప్పుడు కొత్తగా తెలుసుకోవాల్సిన విషయాలు, నైపుణ్యం పెంపు వలన పోలీసులకు కూడా దర్యాప్తు లో మరింత ఉపయోగపడే అవకాశం ఉంటుంది.సైబర్ మోసాల కేసులు, సోషల్ మీడియా కేసుల దర్యాప్తునకు సంబంధించి ప్రత్యేక టూల్స్ ద్వారా కచ్చితమైన సమాచారాన్ని, నేరానికి పాల్పడిన ప్రదేశాన్ని గుర్తించవచ్చునని సిపి తెలియజేస్తున్నారు.

## సాంకేతిక నైపుణ్యంతో కేసులను త్వరగా పరిష్కరించవచ్చు

### – సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి

దర్యాప్తునకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం ద్వారా సైబర్ నేరాలను త్వరగా కనిపెట్టి, కేసులను వేగంగా ఛేదించివచ్చని సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి చెప్పారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. సొమ్ము బదిలీని ఆపి, వెనక్కు రప్పించే అవకాశం వుంటుందన్నారు.సైబర్ నేరాల ఉచ్చులో యువత, మహిళలే ఎక్కువ అని తెలిపారు– వీరిలో అత్యధికంగా విశాఖ వాసులే ఉంటున్నారని పేర్కొన్నారు.

మీకు లాటరీ తగిలింది. మీరు మా కంపెనీ బహుమతికి అర్హత సాధించారు. అది కావాలంటే కొంత సొమ్ము మాకు పంపండి! ఫోన్‌లో ఈ లింక్ తాకితే అద్భుతం చూస్తారు! మీ బ్యాంకు ఖాతా ఆధునీకరణకు పిన్ చెప్పండి! మీ పేరు నేరగాళ్ల జాబితాలో ఉంది తొలగించాలంటే చెప్పినంత ఇవ్వండి ఇలా సైబర్ నేరగాళ్లు విశాఖ వాసుల సొమ్ములను స్వాహా చేస్తున్నారని వెల్లడించారు.చిటికెలో లక్షలు రూపాయలు సంపాదించేద్దాం అని అరాటపడే ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్లకు చాలా తేలికగా చిక్కుతున్నారని చెప్పారు. గతంలో నిరాక్షరాస్యత, అజాగ్రత్తల వల్ల సైబర్ మోసాల బారిన పడేవారు అధికం అని అన్నారు. నేటి కాలంలో ఉన్నత చదువులు చదివిన యువత, ఐటీ ఉద్యోగులే ఎక్కువగా మోసపోతున్నారని తెలిపారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా సైబర్ నేరగాళ్ల సొమ్ములన్నీ ఖాళీ చేస్తారని హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నమోదవుతున్న సైబర్ కేసుల్లో అత్యధికంగా విశాఖ వాసులు ఉండటం గమనార్హం అని పేర్కొన్నారు. ప్రతి రోజూ 100 మందికి పైగా ఫోన్ కాల్స్, లింకులు పంపి సైబర్ నేరగాళ్లు వల వేస్తుంటారని, స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్, టాస్క్ గేమ్, ఫెడెక్స్, ట్రాయ్ కాల్, పార్ట్ టైం జాబ్ వివిధ పద్ధతిలో బాధితులకు ఫోన్ చేసి నమ్మిస్తారని చెప్పారు. తాజాగా మనీ ల్యాండరింగ్ కేసులు ఉన్నాయంటూ బెదిరింపు కాల్స్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని వెల్లడించారు.ప్రజలు అటువంటి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## నేడు బోనీ గ్రామంలో రైతన్న మీకోసం

**ఆనందపురం, డిసెంబర్ 2, మేజర్న్యూస:** ఆనందపురం మండలం బోనీ గ్రామ పంచాయతీ లో బుధవారం ఉదయం 10 గంటలకు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సంధ్య రత్నప్రభ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు హాజరుకాను నేపథ్యంలో రైతులు అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఏవో తెలిపారు.

## అతిథి అధ్యాపకులకు నెలవారి జీతాలు ఇవ్వాలి

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ అతిథ్యాపకులు ఈరోజు రిజిస్టర్ ప్రొఫెసర్ రాంబాబు గారిని కలవడం జరిగింది అతిథి అధ్యాపకులకు నెలవారి జీతాలు ఇవ్వాలి అని అదే రకంగా కనీస అవసరాలని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రిజిస్టర్ గారిని కోరడం జరిగింది. అదే రకంగా ఆంధ్ర యూనివర్సిటీలో పని చేసినటువంటి ఏజెంట్ ప్రొఫెసర్ మరియు పిఓపి లను కాలము పూర్తయిన సందర్భంగా వారిని వెనక్కి పంపాలని, వారి స్థానంలో గెస్ట్ ఫ్యాకల్టీ లకు అవకాశం కల్పించాలని రిజిస్టర్ గారిని కోరడం జరిగింది . రాష్ట్రం లోని ఇతర విశ్వవిద్యాలయంలో నెలవారి జీతాలను గెస్ట్ ఫ్యాకల్టీ లకు అందిస్తున్న సందర్భంగా మరియు యూజీసీ నిబంధనల ప్రకారం నెలవారి జీతాలు ఇవ్వవలసిందిగా మరియు సెంటినరీ సెలబ్రేషన్ సందర్భంగా గెస్ట్ ఫ్యాకల్టీలకు నెలవారి జీతాలు ఇస్తేనే పండగ వాతావరణం యూనివర్సిటీలో నెలకొంటుందని ఈ సందర్భంగా సురేష్ మేనన్ ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్టర్ గారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ శేషు డాక్టర్ ప్రసాద్డ, డాక్టర్ విక్రమ్, డాక్టర్ వెంకటరత్నం డాక్టర్ శ్రీను డాక్టర్ దాస్ డాక్టర్ నారాయణ డాక్టర్ దేవదానం డాక్టర్ ఫణి డాక్టర్ మాథ్యూస్ డాక్టర్ సులోచన డాక్టర్ సురేంద్ర డాక్టర్ నిశాంత్ డాక్టర్ రవీంద్ర డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో కమీషన్లు లొల్లి

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** జీవీఎంసీలో పర్సంటేజీల లొల్లి తారాస్థాయి చేరింది. ఒకవైపు కార్పొరేటర్లు.. మరోవైపు ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లను పీల్చి పిప్పి చేస్తున్నారు. ప్రతి పనికీ కమీషన్లు పీక్కు తింటున్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు. వారికి బిల్లులు ఇప్పించే విషయంలో మాత్రం చేతులెత్తేస్తున్నారు. కార్పొరేటర్ నుంచి మేయర్ వరకు.. ఇంజనీరింగ్‌లో డీఈఈ నుంచి సీఈ వరకు ప్రతి ఒక్కరూ కాంట్రాక్టర్లను ఖాళీ చేసేస్తున్నారు. గత ఏడాదిన్నర కాలంగా జీవీఎంసీ కాంట్రాక్టర్లకు రూ.400 కోట్ల మేర బకాయిలు పెట్టింది. వాటి విషయాన్ని పట్టించుకోని కార్పొరేటర్లు, అధికారులు కమీషన్ల విషయంలో పక్కగా ఉంటుండడంతో కాంట్రాక్టర్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.

**నిధుల మళ్లింపు..** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవీఎంసీ ఖజానాను ఖాళీ చేసేసింది. స్థానిక సంస్థ నిధుల నుంచి ప్రభుత్వ ఖజానాకు మళ్లించింది. దీంతో జీవీఎంసీ ఖాళీ అయిపోయింది. మరోవైపు గత ఏడాదిన్నరలో నగరంలో అనేక కీలక కార్యక్రమాలు జరిగాయి. వరుస సమావేశాలు, ఈవెంట్లకు విశాఖ వేదికైంది. తాజాగా సీఐఐ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు ఇక్కడే జరిగింది. ఈ కార్యక్రమాలకు దేశ, విదేశాల నుంచి వీఐపీలు నగరానికి రావడంతో విశాఖలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సుందరీకరణ పనులు ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు. అయితే వీటికి సంబంధించిన బిల్లులు మాత్రం కాంట్రాక్టర్లకు ఇవ్వడం లేదు. ఏడాదిన్నరలో రూ.400 కోట్లు బకాయిలు పెట్టారు.

**వీరు ఇవ్వరు.. వాళ్లను ఇవ్వనీయరు..** జీవీఎంసీ వద్ద నిధులు లేని సమయంలో కాంట్రాక్టర్లకు ఇతర మార్గాల ద్వారా బిల్లులు చెల్లించే విధానాన్ని అమలు చేస్తున్నారు. ఎంఎస్ఎంఈకి చెందిన ఇన్‌వాయిస్ మార్ట్ అనేక సంస్థ ద్వారా గతంలోనే అనేకసార్లు బిల్లులు చెల్లించారు. కాంట్రాక్టర్ల బిల్లులను సదరు సంస్థకు సమర్పిస్తే.. బిల్లులో 5 శాతం మినహాయించుకుని మిగితా మొత్తాన్ని కాంట్రాక్టర్లకు చెల్లిస్తుంది. ఏడాది తర్వాత ఇన్‌వాయిస్ మార్ట్ సంస్థ ఆ మొత్తాన్ని తిరిగి జీవీఎంసీ నుంచి వసూలు చేసుకుంటుంది. కానీ సారి అలా చేయడానికి కూడా జీవీఎంసీ అధికారులు సహకరించడం లేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. సదరు సంస్థ రూ.100 కోట్లు ఇవ్వాడానికి అంగీకరిస్తే.. రూ.50 కోట్లు విషయంలో సాంకేతిక సమస్యల పేరుతో అడ్డంకులు సృష్టిస్తున్నారని కాంట్రాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా ఆ నిధులు కూడా రాకుండా పోయాయని వాపోతున్నారు.

**అనేకేళ్లుగా ఎస్‌డీసీ నిధులు నిలిపివేత..** 2014–19 సమయంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గం ఎమ్మెల్యేలకు రూ.5 నుంచి రూ.10 కోట్లను స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) కింద మంజూరు చేశారు. ఈ నిధులతో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టారు. గత వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ఎస్‌డీఎఫ్ ద్వారా చేసిన పనుల బిల్లులను నిలిపివేశారు. దీంతో అనేక ఏళ్లుగా రూ.25 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయాయి. కాంట్రాక్టర్లు కోర్టులకు వెళ్లి తమకు అనుకూలంగా తీర్పులు తెచ్చుకున్న వారికి మాత్రమే ఇప్పటి వరకు ఎస్‌డీఎఫ్ బిల్లులు చెల్లిస్తూ వస్తున్నారు. ఇప్పటి కీ రూ.25 కోట్లు వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు లె లుస్తోంది.

**గాజువాక కార్పొరేటర్ దందా..** జీవీఎంసీలో కాంట్రాక్టర్ల పర్సంటేజీల విషయంలో గాజువాకకు చెందిన ఒక కార్పొరేటర్ చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు కార్పొరేటర్లకు 1 శాతం కమీషన్ ఇస్తున్నారు. ఇకపై ఎస్టిమేషన్ వాల్యూలో 2 శాతం చెల్లించాలని గాజువాక కార్పొరేటర్ కొత్త ప్రతిపాదనను తీసుకువచ్చినట్లు సమాచారం. దీని కోసం అధికారుల ద్వారా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. అలాగే మరోవైపు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు కూడా ఈ పర్సంటెజీలను పెంచేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు 5 శాతంగా ఉన్న కమీషన్‌ను 6 శాతానికి పెంచేసినట్లు చర్చ జరుగుతోంది. ఒకవైపు బిల్లుల రాక ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్టర్లను కమీషన్లు పెంచేసి పీక్కుతినడంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది.




## శరవేగంగా రామతీర్థం గిరిప్రదక్షిణ రహదారి నిర్మాణం



**నెల్లిమర్ల, డిసెంబరు 2, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలంలోని రామతీర్థం బోడికొండ చుట్టూ గిరిప్రదక్షిణ రహదారి నిర్మాణం శరవేగంగా సాగుతుంది. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చొరవతో రూ.2 కోట్లు ఉపాధిహామీ పథకం నిధులతో తారు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఎన్ ఆర్ రోడ్డు నుంచి గొర్లిపేట మీదుగా రామతీర్థం వరకూ ఈ రహదారి నిర్మాణం సాగుతుంది. రహదారి నిర్మాణం పూర్తయితే గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు సౌకర్యవంతంగా ఉండడంతో పాటు బోడికొండపైన ఉన్న కోదండరాముని ఆలయానికి కూడా సులువుగా చేరుకోవచ్చని స్థానికులు చెబుతున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బుడా చైర్మన్ తెంటు



**బాడంగి, డిసెంబర్ 2 (మేజర్ న్యూస్) :** కోడూరు గ్రామానికి చెందిన మరిపి దినేష్ తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో, ఆయన చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.35 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం బాడంగి గెస్ట్‌హౌస్ వద్ద బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు అందజేశారు. దినేష్ పరిస్థితిని గ్రామ పెద్దలు, ఎమ్మెల్యే బేబీ నాయన మరియు బుడా చైర్మన్ తెంటు దృష్టికి తీసుకెళ్లడంతో, వారు ప్రత్యేకంగా స్పందించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికసహాయంమంజూరు అయ్యింది.ఈ సహాయం అందడంతో లబ్ధిదారుడి కుటుంబం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ లక్ష్మునాయుడులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, పిఎసిఎస్ చైర్మన్ ఎల్. సత్యం, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్టపల్లిలో వైద్య బృందం పర్యటన



**చీపురుపల్లి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** మండలంలోని మెట్టపల్లి గ్రామాన్ని మంగళవారం జిల్లా వైద్య రాపిడ్ రెస్పాన్స్ బృందం సందర్శించింది. ఈ గ్రామంలో స్క్రబ్ టైఫాస్ వ్యాధి వలన చనిపోయిన వ్యక్తి గృహాన్ని, పరిసరాలను సదర్శించి, కుటుంబ సభ్యులను విచారణ చేసింది. అనంతరం కొంత మంది వ్యక్తుల రక్త నమూనాలు సేకరించారు. స్థానికులకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బృందం సూచనలు చేసింది. ఈ బృందంలో జిల్లా వైద్య కళాశాలకు చెందిన వైద్య బృందం శరత్ నాయక్, వినోద్ లాల్వాని, శ్రావణి, జిల్లా డిఎస్‌వో సత్యనారాయణ, కర్లం వైద్య సిబ్బంది ఉన్నారు.

## పాఠశాల స్థాయిని పెంచేలా కృషి చేయాలి



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి నుండి ఉన్నత పాఠశాల స్థాయికు పెంచేలా ఉపాధ్యాయులు సంఘటితంగా విద్యాబోధన చేసి సమాజ నమ్మకాన్ని పొందాలని రామభద్రపురం మండల విద్యాశాఖాధి కారి తిరుమల ప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం నాయుడువలస పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. 6,7,8, తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్, గణితం విషయాలను, నోట్ పుస్తకాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక తరగతుల వర్క్ బుక్స్‌లను పరిశీలించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరను పరిశీలించారు. ఆనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి, ఈ నెల 5వ తేదీన నిర్వహినున్న మెగా తల్లిదండ్రులు సమావేశం నిర్వహణకు సూచనలు చేశారు. పండుగ వాతావరణంలో తల్లిరాండ్రుల సమావేశాలను నిర్వహించాలన్నారు. వీరితో పాటు హెచ్ ఎమ్ వేణు ఉపాధ్యాయులు జెసి రాజు, రాజమ్మ, జగదీశ్వరి, కృష్ణం నాయుడులు వున్నారు.

## నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి

### – జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు కోరారు. విజయనగరం పట్టణ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గంటా రవి మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాలుర వసతి గృహాన్ని సందర్శించిన డీఎస్పీ



**చీపురుపల్లి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** పట్టణంలోని గవిడివీధిలో ఉన్న సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని డీఎస్పీ ఎస్ రాఘువులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి శంకరరావు, సబ్ ఎస్ఐ దామోదరరావుతో కలసి మంగళవారం సందర్శించారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల యొక్క గదులను, వారి రోజువారి ఆహార పట్టికను పరిశీలించారు. అనంతరం పిల్లలందరికి గంజాయి సేవించి న యడల కలిగి నష్టాలు, సైబర్ క్రైమ్ పట్ల జాగ్రతలు, రహదారి భద్రత, మహిళల పట్ల వ్యవహరించాల్సిన తీరు తదితర అంశాలు పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో బాగా స్థిరపడాలని, వ్యక్తిగత జీవితాలు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి మంగళగిరి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన ర్యాలీ

### హెచ్ఐవిపై అవగాహనా పెంచడం, వివక్షను తొలగించడమే లక్ష్యం

– వైద్యాధికారి డా "బి .సింహాద్రి నాయుడు




**కొత్తవలస, డిసెంబర్ 2 (మేజర్ న్యూస్) :** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, జెడ్పీ. హై స్కూల్ విద్యార్థులతో కలసి మంగళవారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఈ.ఓ. నరసింహారావు తెలిపారు. "అంతరాయాన్ని అధిగమించడం ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం"2025 థీమ్ తో ర్యాలీ నిర్వహించారు.హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, చికిత్స, మరియు అవగాహాపెంచడం, అసమానతలను అంతంచేయడం, హెచ్ఐవితో జీవిస్తున్న వారినీ వివక్ష లేకుండా ఆదరించడం,2030 నాటికి ఎయిడ్స్ అంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. రక్షణ లేని శృంగారం ఒంటికి ఇంటికి చేటు, లిసురక్షిత శృంగారం జీవితమంతా బంగారం, హెచ్.ఐ.వి.గురించి తెలుసుకోండి జీవితాన్ని ఆనందంగా మలుచుకోండి.ఈ కార్యక్రమంలో పి. హెచ్. ఎన్,జగదాంబ, హెచ్. వి. పద్మావతి, హెచ్. ఎస్. ఈశ్వరరావు, యు.డి.సి. సురేష్, ఆప్తల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ ఆశ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, పి.డి. చంద్రశేఖర్, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్, బిపిఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### – నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ఆదేశం



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** నగరంలో అనధికార భవనాలు, అనుమతులు లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించందుకు చర్యలు తీసుకోవాలని ప్రణాళిక అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. మంగళవారం ఉదయం నగర పాలక సంస్థ కార్యాలయంలో లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్ (ఎల్ టిపి)లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భవన, లేఅవుట్ క్రమ బద్ధీకరణ పథకాలు సద్వినియోగం అయ్యేలా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని చెప్పారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని క్రమబద్ధీ కరణ దరఖాస్తులు పెరిగే విధంగా చూడాలన్నారు. ప్రతి భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఉన్న అనుమతులకు అనుగుణంగా ఉన్నాయా? లేదా? అనే విషయాన్ని గమనించాలన్నారు. లేని పక్షంలో అనుమతులకు అతిక్రమించి జరిగిన నిర్మాణాలను తొలగించాలని ప్రణాళిక సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఐవి రమణమూర్తి,హరిబాబు, టిపిఎస్ అనిత పాల్గొన్నారు.

# తాళ్లవలస నీటి నమూనాలను విశాఖ లాబరేటరీలో పరీక్షించాలి

**– డయేరియా బాధితులకు మంత్రి భరోసా**

**– నీటి సమస్య పరిష్కారానికి రూ. 60 లక్షల తక్షణ మంజూరు**





**సంతబొమ్మాళి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పించే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అంటూ తాళ్లవలస డయేరియా బాధితులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. మండలంలో తాళ్లవలస గ్రామంలో ఇటీవల నమోదైన డయేరియా కేసులను జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ప్రభావిత రోగుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డయేరియా ప్రస్తుతం అదుపులోనే ఉందని స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవలు, సురక్షిత తాగునీటి ఏర్పాటుపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న వారికి మెరుగైన చికిత్స అందుతోందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపడానికి చర్యలు తీసుకుంటున్నామని, టెక్కలి కేంద్రం నుంచి నీటిని ఇంటింటికి కుళాయి ద్వారా అందించేందుకు ప్రణాళిక రూపొందించామని, దీనికిగాను రూ. 60 లక్షలు మంజూరు చేసామన్నారు. సీజనల్ జ్వరాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ గ్రామంలో ఇలాంటి సమస్య అంతకుముందు లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటి నాణ్యత పరీక్షల్లో త్రాగునీరులో ఎటువంటి సమస్య లేదన్నారు. మరింత ఖచ్చితత్వం కోసం, బ్లడ్ శాంపిల్స్‌తో పాటు, మంచి నీటి నమూనాలను విశాఖపట్నంలోని అత్యాధునిక లాబరేటరీకి పంపించామని, అక్కడ అడ్వాన్స్‌డ్ టెస్టులు నిర్వహించిన తర్వాత పూర్తి స్పష్టత వస్తుందని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ్య నిర్వహణ అత్యంత కీలకమని డ్రైనేజీ నీరు ఎట్టి పరిస్థితుల్లో చెరువులో కలవకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ డయేరియా త్రాగునీటి వల్ల రాలేదని తినే ఆహారం ఇన్ డైజేషన్ వల్ల వాంతులు విరోచనాలు అయ్యాయన్నారు. ఇళ్లలో నీటిని నిల్వ ఉంచకూడదని తెలిపారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని అన్నారు. వ్యవసాయ పొలాల మధ్య ఉన్న వాటర్ ట్యాంక్ ను, మురికి నీరు చెరువులో కలిసే ప్రదేశాన్ని పరిశీలించారు. మురికి నీరు చెరువులో కలవకుండా డ్రైనేజీ ద్వారా మళ్ళించడానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎస్సీ వీధిలో కలెక్టర్ సందర్శించి పారిశుధ్యం మెరుగుపరచాలని పంచాయతీ అధికారులకు ఆదేశించారు. మెడికల్ క్యాంప్ ఇంకా కొనసాగించాలని వైద్యాధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఇంటింటికి వెళ్లి గ్రామస్తులు తాగుతున్న నీటిని పరీక్షలు చేసి గ్రామస్థులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య, టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, డిఎం అండ్ హెచ్ ఓ కె. అనిత, తహసీల్దార్ హేమ సుందర్ రావు ,ఇన్చార్జి ఎంపిడిఓ దుంప శ్రీనివాసరావు, స్థానిక పీహెచ్సీ విశ్వనాథ్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

# భారీగా ఫీజులు బకాయిలు పెట్టిన కూటమి ప్రభుత్వం

**– బకాయిలు పడ్డ నిధులను తక్షణమే విడుదల చేయాలి**

**– మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం డిమాండ్**

**సరుబుజ్జిలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్య రంగం గందరగోళంలో చిక్కుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం తీవ్ర నిరాశను కలిగిస్తున్నదని మాజీ స్పీకర్, వైసీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు. ఆమదాలవలసలో తన స్వగృహంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ నిర్లక్ష్యంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎనిమిది క్వార్టర్లకు గాను సుమారు రూ.7,800 కోట్లు కాలేజీలకు బకాయిలుగా పెండింగ్‌లో ఉంచారు. ఎన్నికల సమయంలో నేరుగా కాలేజీలకు ఆరు నెలలకు ఒకసారి చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మొండి చేయి చూపుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, అనేక చోట్ల ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్నా బకాయిల కారణంగా కళాశాలలు ఫీజులు కట్టాలని ఒత్తిడి చేయడం వల్ల చాలామంది అప్పులు తీసుకోలేక చదువును మధ్యలోనే వదిలేస్తున్నారు అని చెప్పారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి జగన్మోహన్ రెడ్డి హయాంలో పునర్జీవం లభించగా, ఇప్పుడు చంద్రబాబు సర్కారు ఆ పథకాన్ని అడుగంటబెట్టిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యాదీవెన కింద



రూ.12,609 కోట్లు క్రమం తప్పకుండా త్రైమాసికాల వారీగా చెల్లించడమే కాక, గత టిడిపి ప్రభుత్వపు రూ.1,778 కోట్ల బకాయిలను కూడా తీర్చారని ఆయన గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యాదీవెన, వసతిదీవెన పథకాల కింద మొత్తం రూ.18,663 కోట్లు ఖర్చు చేసి విద్యార్థులకు పూర్తి భరోసా కల్పించారని వివరించారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా విద్యార్థుల చదువుకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసిన ప్రభుత్వమే అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పాఠశాలల నుండి ఉన్నత విద్య వరకు మొత్తం వ్యవస్థ కుదేలైంది. ఫీజులు బకాయిలుగా పెడుతూ, విద్యను ప్రైవేటు కాలేజీల చేతిలో బండబాతులా వదిలేశారు. ఎన్నడూ లేని విధంగా ప్రైవేటు కాలేజీలు 'మేము నడపలేము' అంటూ రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటం మానుకోండి. వెంటనే రూ.7,800 కోట్లు విడుదల చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పూర్వపక్షంగా అమలు చేయాలి. ఆలస్యం ప్రతి విద్యార్థి జీవితానికే నష్టం అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ

**– జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. మంగళవారం ఎల్.ఎన్. పేట మండలంలో ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లులను ఆయన తనిఖీ చేశారు. మిల్లుల్లో అనధికారికంగా ధాన్యం నిల్వలు ఉండరాదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వద్ద ఇంటర్నెట్ కు సంబంధించి సాంకేతిక సమస్య ఉంటే వైఫైని వినియోగించుకోవాలని సూచించారు. తనిఖీలో ఎల్ఎన్ పేట తహసీల్దార్ జె. ఈశ్వరమ్మ, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సారూ మా మొర వినరూ...

**– ప్రభుత్వ కాలనీ మహిళల విజ్ఞప్తి – సమస్య పరిష్కరిస్తాం : స్పందించిన ఎమ్మెల్యే**



**నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జమ్ము పంచాయతీ గడ్డయ్యపేట కాలనీ ప్రజలు తమకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సత్యనారాయణ కు వినతి పత్రం అందించారు. ముఖ్యంగా కాలనీ ప్రాంతంలో త్రాగునీరు రోడ్లు సదుపాయాలతో పాటు, స్మశాన భూమి లేకపోవడంతో మృతి చెందిన కుటుంబ సభ్యుల మృతదేహాలను దహనపరిచేందుకు అవకాశం లేకుండా పోయిందని పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని, తమ సమస్యపై సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పరిశీలించి న్యాయం చేస్తామని తహసిల్దార్ తెలియజేశారు.

**– సమస్యలు పరిష్కరిస్తా ఎమ్మెల్యే బగ్గు..**

స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నరసన్నపేట పట్టణంలో నిర్వహిస్తున్న ఒక కార్యక్రమంలో ఉన్నారని తెలుసుకొని మహిళలు అక్కడికి చేరుకున్నారు. మధ్యాహ్నం వరకు వేచి ఉండి తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. తమ ప్రాంతానికి స్మశాన వాటిక ఏర్పాటుకు త్వరగా చూపాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే కాలనీ ప్రజలకు దగ్గర్లో స్మశాన స్థలం మంజూరుకు హామీ ఇచ్చారు. త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని, రోడ్లకు దశలవారీగా పరిష్కార మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులతో పాటు కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూలపేట పోర్టు వాహనాల ఇష్టారాజ్యం

**– పోర్టు వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు**

**సంతబొమ్మాళి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో కూర్మనాథపురం గ్రామం వద్ద మూలపేట పోర్టు వాహనదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో వాహనాలను గ్రామస్తులు మంగళవారం అడ్డుకున్నారు. మెయింటెనెన్స్ కోసం పోర్టు ట్రిప్పర్ రోడ్డు పక్కన పార్కింగ్ చేశారు. మెయింటెనెన్స్ పనులు పూర్తయిన తర్వాత లిఫ్ట్ డౌన్ చేయకుండా రోడ్డుపైకి రావడంతో విద్యుత్ వైర్ టిప్పర్ మధ్యలో చిక్కుకుంది. అది గమనించని ట్రిప్పర్ డ్రైవర్ ముందుకు వెళ్లడంతో విద్యుత్ వైర్లు మధ్య రాపిడ్ జరిగి మంటలు వచ్చి పెద్ద శబ్దం వచ్చింది. దీంతో గ్రామస్తులందరూ ఒక్కసారిగా రోడ్డు మీదకి ఎక్కి పోర్టు వాహనాలను అడ్డుకున్నారు. సమస్య పరిష్కరించేంతవరకు వాహనాలను కదలనీయమని రోడ్డుమీద గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. వాహనాల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా నడపడం వలన విద్యుత్ వైర్లు తెగి ఇంటిలో టీవీలు ఫ్రిజ్లు దగ్ధమయ్యావని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇదే తంతు జరిగినప్పటికీ పోర్ట్ యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయంతో ఏర్పడడంతో సంఘటన స్థలానికి సంతబొమ్మాళి ఎస్సై సింహాచలం చేరుకున్నారు. గ్రామస్తులతో మాట్లాడిన సెసమెరా అనడంతో గంటల తరబడి వాహనాలను కదలనియలేదు. దీంతో పోర్టు హెచ్ ఆర్ మేనేజర్ రాఘవరెడ్డి సంఘటనా స్థలానికి వచ్చి సమస్యను పరిష్కరించే బాధ్యత యాజమాన్యం . తీసుకుంటుందని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.



# వృద్ధురాలకు పెందుర్తి పోలీసులు ఆసరా..!

**పెందుర్తి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** విశాఖ పెందుర్తి మండలం రాంపురం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు ఒడిసిల కావ్య, రొంగలి చింతలమ్మ రాంపురం గ్రామ పరిసరాల్లో సుమారు 65 సంవత్సరాల వయసు గల ఒక వృద్ధ మహిళ చలిలో వణుకుతూ, ఆకలితో బాధపడుతూ అల్లాడుతుండగా గమనించారు.మానవతా దృక్పథంతో ఆమెకు బట్టలు కట్టి, వెంటనే పెందుర్తి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అప్పగించారు. వృద్ధురాలిని విచారించినప్పటికీ, ఆమె స్పష్టమైన వివరాలు తెలిపే పరిస్థితిలో లేదు. ఈ నేపథ్యంపై, పెందుర్తి సీఐ సతీష్ కుమార్ వెంటనే చర్యలు తీసుకుని, ఆమెను లొయల ఓల్డ్ ఏజ్ హోమ్ ఆశ్రమంలో రక్షణ నిమిత్తం చేర్పించారు.అదే సమయంలో ఆమె ఫోటో మరియు వివరాలనువిశాఖ సిటీ, అనకాపల్లి జిల్లా పోలీస్ గ్రూపులకు, సంబంధిత సోషల్ మీడియా గ్రూపులకు వెంటనే పంపించారు. ఈ సమాచారాన్ని గాజువాక ప్రాంతంలో నివసిస్తున్న ఆమె కుమార్తె గౌడు వరలక్ష్మి గుర్తించారు. ఆమె తెలిపిన ప్రకారం, సదరు వృద్ధురాలు 30-11-2025 మధ్యాహ్నం సమయంలో కనిపించకుండా పోయిందని ఈ విషయమై గాజువాక పోలీస్ స్టేషన్లో అదృశ్యం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.తర్వాత వృద్ధురాలు , కుమార్తె మరియు బంధువులు పెందుర్తి పోలీసుల్ని సంప్రదించగా సీఐ సతీష్ సమక్షంలో వృద్ధురాలు కుమార్తె కు సురక్షితంగా అప్పగించారు.ఒడిసిల కావ్య మరియు రొంగలి చింతలమ్మ ఇద్దరినీ అభినందిస్తూ, ఈ చలికాలంలో వారి మనుష్యత్వం




కారణంగా ఒక ప్రాణం ప్రమాదం నుంచి తప్పించబడిందని ప్రశంసించారు.అలాగే, వృద్ధురాలి వివరాలు తక్షణమే కనుగొని, ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించినందుకు పోలీసుల కృషిని ప్రజలు మరియు బంధువులు అభినందించారు.

# విశాఖ వేదికగా ఫిబ్రవరిలో ఐఎఫ్ఆర్

**- అంతర్జాతీయ అతిథుల కోసం మ్యూజియంను సుందరంగా తీర్చిదిద్దండి - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో విశాఖ వేదికగా ఘనంగా 2026 ఫిబ్రవరిలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ ( ఐ ఎఫ్ ఆర్ ) కార్యక్రమం జరుగనున్నందున అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ దేశాల అతిథులు, ప్రతినిధులు విశాఖలో విహరించనున్నారని ,విశాఖ మ్యూజియం ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ కు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో విశాఖ మ్యూజియం అంతటా కలియతిరిగి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో విశాఖ నగరంలో జరుగనున్న అంతర్జాతీయ వేదికగా ఐ ఎఫ్ ఆర్ కార్యక్రమం జరుగనున్నదని , ఈ విషయమై ఎపెక్స్ కమిటీ కోఆర్డినేషన్ మీటింగ్ లో నేవల్ అధికారులు పలు విషయాలను, అతిథులు



సందర్శించవలసిన ప్రాంతాలను ప్రస్తావించారన్నారు. ఈ కార్యక్రమానికి దేశ ,విదేశాల నుండి అధిక సంఖ్యలో నేవల్ అధికారులు, ప్రతినిధులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ముఖ్య అతిథులు విశాఖ నగరంలో పలు ప్రాంతాలను సందర్శిస్తారన్నారు. అందుకు జీవీఎంసీ నిర్వహిస్తున్న విశాఖ మ్యూజియంను అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, మ్యూజియంలో ఉన్న ప్రదర్శనలను అన్ని వివరాలతో క్రమ పద్ధతిలో ప్రదర్శనకు ఏర్పాటు చేయాలన్నారు. మ్యూజియంలో ప్రదర్శించిన అన్ని వస్తువుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పరిశుభ్రత పనులు చేపట్టాలని,అవసరమగు మరమ్మత్తులు, ల్యాండ్ స్కాపింగ్, గార్డెన్ అభివృద్ధి పనులు, పెయింటింగులు, లైటింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, అలాగే డ్రింకింగ్ వాటర్ తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి విశాఖ మ్యూజియంలో గల మేరీ టైం, హెరిటేజ్ మ్యూజియం లను అతిథులు, ప్రతినిధులను ఆకర్షించేలా అందంగా తీర్చిదిద్దాలని , త్వరితగతిన అవసరమగు పనులను పూర్తి చేయాలని ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీరు గంగాధర్, సహాయక ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**విశాఖ సిటీ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు హైవేలో జీబ్రా క్రాసింగ్ వద్ద సోలార్ బ్యాంకర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చితో కలసి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం విశాఖ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రుల వివరాలను, వారికి ప్రభుత్వం తరపున అందజేసిన సహాయాన్ని వివరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గుర్తు తెలియని వాహనాల ద్వారా ప్రమాదానికి గురైన బాధితులకు అందుతున్న పరిహారం గురించి సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యల గూర్చి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మేజర్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, పాఠశాల, కళాశాలల పరిసర ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయవలసిందిగా జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. రోడ్ల పై జీబ్రా మార్కింగ్, రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అవసరమైన చోట బస్ షెల్టర్ల ఏర్పాటుతో పాటు భారీ వాహనాలు నిలిపేందుకు ట్రక్-బేలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురి కాకుండా ప్రజలు వినియోగించుకునేలా పోలీస్, జీవీఎంసీ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన కూడళ్లతో పాటు అవసరమైన చోట సిసి కెమోరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు మధ్యలో ఉన్న చెట్ల వల్ల రోడ్లపై వాహనదారులకు లైటింగ్ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పోలీస్ కమిషనర్ పలు అంశాలపై సూచనలు చేశారు. జిల్లా రవాణా అధికారి ఆర్.సి.హెచ్. శ్రీనివాస్ గత సమావేశంలో చర్చించిన అంశాలను చేపట్టిన పురోగతిని సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో పోలీసు, వైద్యారోగ్య శాఖ అధికారులు, జీవీఎంసీ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాక్టీకాలిటీస్ ఇన్ సస్టైనబుల్ ఆక్వా కల్చర్" అనే అంశంపై ప్రసంగం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు మరియు మెరెన్ లివింగ్ రిసోర్స్ విభాగపు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా మెరెన్ లివింగ్ రిసోర్స్ విభాగంలో నేడు ప్రాక్టీకాలిటీస్ ఇన్ సస్టైనబుల్ ఆక్వా కల్చర్" అనే అంశంపై డా. ఎస్. రాయప్రోలు (సీనియర్ జనరల్ మేనేజర్ టెక్నో కమర్షియల్ సిల్స్ అండ్ మార్కెటింగ్ ఆక్వా కల్చర్) ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏం.వి.ఆర్.రాజు, విభాగాధిపతి ఆచార్య రమేష్ బాబు మరియు విభాగపు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**సమన్వయకర్త మొల్లి అప్పారావు...**

**వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్**



**ఆరిలోవ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలోవార్డు అనుబంధ విభాగాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి అనుబంధ సంఘాల కమిటీలు చాలా ముఖ్యమని అనుబంధ విభాగాల అధ్యక్షులు ప్రతి ఒక్కరూ,మీయొక్క కమిటీలో 8 మంది సభ్యులతో కూడిన కమిటీని వేసుకోవాలని పార్టీకి కష్టపడే వ్యక్తులకు మాత్రమే అవకాశం ఇవ్వాలని నియమితులైన ప్రతీ ఒక్కరికి కేంద్ర కార్యాలయం నుంచి ఐడెంటిటీ కార్డులు వస్తాయని,కష్టపడే కార్యకర్తలు ప్రతిఒక్కరికి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు,రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్,తూర్పు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కె.శిరీష,జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాత్ర,తూర్పు బి.సి విభాగం అధ్యక్షుడు బేతా దుర్గారావు,తూర్పు డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు రాపేటి సన్యాసినాయుడు,సత్యాల సాగరిక,ప్రసంగి వాసు,బేగం,బంగార్రాజు,కాకర గోవిందు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇప్పటి నుంచే పరిజ్ఞానం పెంచుకోవాలి

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఇప్పటి నుంచే పరిజ్ఞానం పెంచుకోవాలిని ఏ యూ కాలేజీ అఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. నరసింహారావు సూచించారు. మంగళవారం ఆంధ్రా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఫైనల్ ఇయర్




విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆహ్వాన పలికారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ లిప్రొఫెసర్ ఎ. నరసింహారావు అధ్యక్షత వహించి ఆంధ్రా యూనివర్సిటీ గురించి వివరించారు. విభాగాధిపతి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం మాట్లాడుతూ విభాగం గొప్ప తనాన్ని గూర్చి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ హరి బాబు, డాక్టర్ హరీష్, డా.రత్న రాజు, విద్యార్థులకు తమ సందేశాన్ని అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.






# అభాగ్యులకు అండగా నిలుస్తాం

**- జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు వెల్లడి**



**దేవరాపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మచిలీపట్నం నుంచి వలస వచ్చి దేవరాపల్లి శారదా నది ఒడ్డున చెత్తకుప్పల మధ్య అత్యంత దయనీయంగా జీవనం సాగిస్తున్న రెండు కుటుంబాల దీనస్థితిపై జిల్లా యంత్రాంగం స్పందించింది. వ్యవస్థాగత వైఫల్యంగా భావించి గతంలో నిరాశ వ్యక్తం చేసిన ప్రజలకు, కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆదేశాలు, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు తీసుకున్న మానవీయ చర్యలు తిరిగి ఆశను రేకెత్తించాయి ? ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో అప్పారావు నాయుడు వెంటనే దేవరాపల్లి చేరుకున్నారు. చెత్త ఏరుకుంటూ వీధి బాలికలుగా జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాలకు చెందిన అక్కమ్మ, అన్నమ్మ, మేరి అనే బాలికల దయనీయ స్థితిని ఆయన గమనించారు. ఆ బాలికలను పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. ?ఏమాత్రం ఆలస్యం చేయకుండా, డీఈవో అప్పారావు నాయుడు స్వయంగా తన కారులోనే ఆ ముగ్గురు బాలికలను సమీపంలోని విద్యా కేంద్రాలకు తీసుకువెళ్లారు. వారి వయస్సును అనుసరించి, మేరి (6 సంవత్సరాలలోపు) బాలికను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించగా, అక్కమ్మ, అన్నమ్మలను స్థానిక ఎంపీపీ పాఠశాలలో చేర్పించారు.. డీఈవో తన సొంత ఖర్చుతో బాలికల కోసం తినుబండారాలను, కొత్త బట్టలను కొనుగోలు చేసి అందించారు. ఈ సందర్భంగా డీఈవో వెంట మండల విద్యాశాఖ అధికారిణి సి.హెచ్. ఉమా, ఇతర విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు? గతంలో, ఈ కుటుంబాల దుస్థితిపై అధికారులు స్పందించకపోవడంపై ప్రజల్లో తీవ్ర నిరాశ వ్యక్తమైంది. అయితే, కలెక్టర్ ఆదేశాలు, డీఈవో అప్పారావు నాయుడు తక్షణమే స్పందించిన తీరు, ఆ ముగ్గురు బాలికలకు విద్యాభాగ్యం కల్పించిన చర్యపై స్థానిక ప్రజలు, విద్యావంతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం మానవీయ కోణంలో తీసుకున్న ఈ చర్యలు అభినందనీయమని, మిగిలిన ప్రభుత్వ శాఖలు కూడా ఈ కుటుంబాలకు నివాసం, ఆధార్ కార్డులు కల్పించడానికి తక్షణమే చొరవ చూపాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. చెత్త కుప్పల మధ్య నివాసం ఉంటున్న కుటుంబాలను స్థానిక తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, ఎస్సై వి. సత్యనారాయణ పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా, స్వచ్ఛంద సంస్థలతో మాట్లాడి ఆ కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తామని మండల అధికారులు తెలిపారు.

# 13 ఏళ్ల నిరీక్షణకు తెర.. 246 మంది రైతులకు 186 ఎకరాల భూమి అప్పగింత

**- రికార్డుల్లో లోపాల సవరణకు ఆదేశాలు - తక్షణమే పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి - ఆన్‌రాక్ కంపెనీలో నిర్వాసితులకే ఉద్యోగాలు ఇవ్వాలి - స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, డిసెంబర్ 2 మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గం మకవరపాలెం మండలంలో రైతులు గత 13 ఏళ్లుగా రికార్డుల్లో భూ సమస్యను పరిష్కరించి, 246 మంది రైతులకు 186.14 ఎకరాల భూమిని తిరిగి అప్పగించినట్లు ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 2012లో ఏపీఐఐసీ కోసం సేకరించిన భూముల్లో రికార్డుల పరమైన లోపాలు తలెత్తాయని, దీంతో రైతులు తమ భూమి ఎక్కడుందో తెలియక, రుణాలు అందక, ప్రభుత్వ పథకాలకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, అధికారులతో సమగ్ర విచారణ జరిపించినట్లు తెలిపారు. అనకాపల్లి జాయింట్ కలెక్టర్ పాత రికార్డులన్నింటినీ పరిశీలించి, ఆ భూములను తిరిగి రైతులకు అప్పగిస్తూ (ఆర్.సి. నెం. 1219/2025/డి3) ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. తక్షణమే ఆర్డీవో, తాసిల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు, రైతు భరోసా వంటి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆన్‌రాక్ అల్యూమినియం కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల వివరాలను స్పీకర్ వెల్లడించారు. కంపెనీ నిర్వహణలో భూములు కోల్పోయిన రైతులకు, స్థానికులకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని షరతు విధించినట్లు చెప్పారు. నిర్వాసిత కాలనీలో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులను వెంటనే పూర్తి చేయాలి. ఉద్యోగాల విషయంలో సిఫార్సులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోనని, అర్హులైన నిర్వాసితులకే న్యాయం జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశం లో నర్సీపట్నం ఆర్ డి ఓ వి వి రమణ, నర్సీపట్నం తహసీల్దార్ రామారావు, మాకవరపాలెం తహసీల్దార్ వెంకటరమణ, మాకవరపాలెం టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లునాయుడు, రాచపల్లి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

**- వసతిగృహాలలో విద్యార్థుల రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** జిల్లాలో పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అదికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నుండి గిరిజిన, సాంఘిక సంక్షేమ, బి.సి.సంక్షేమ, కెజిబివి, విద్యాశాఖ అధికారులు మరియు వసతిగృహాల సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వసతిగృహాలలో విద్యార్థుల హాజరు, పరీక్షల ముందస్తు ప్రణాళిక, మౌళిక సదుపాయాలు, విద్యాప్రమాణాల మెరుగు పరచుటకు తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతిగృహాలలో ఉంటున్న విద్యార్థులు అందరూ పది,ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చదివించాలన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు మ్నెదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణులు అయ్యేలా సాధన చేయించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులు అందరూ వసతిగృహలలోనే ఉండాలని, పరీక్షలకు సన్నద్ధంకావాలని, పరీక్షలు పూర్తయిన పిదపమాత్రమే ఇంటికి



పంపించాలన్నారు. విద్యార్థుల రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వసతిగృహం నుండి పాఠశాలలకు వెళ్లు విద్యార్థులు పాఠశాలలలకు క్షేమంగా వెళ్లిన విషయం ఉపాద్యాయులను అడిగి తెలుసుకోవాలని, నిత్యం పర్యవేక్షణ చేసుకోవాలని తెలిపారు. బాలికల హాస్టలులోనికి సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం అనుమతించకూడద న్నారు. విద్యార్థులకు రక్షితమంచినీరు, నాణ్యమైన బోజనం, నిరంతర వైద్యపరీక్షలు అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శద్ధ తీసుకొని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. ప్రతి రోజు చదవటం వ్రాయటం తర్ఫీదు చేయాలని, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా పరీక్షలకు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వసతిగృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షంనీరు,మురుగునీరు నిల్వలేకుండా చూడాలని, తుప్పలు లేకుండా శుభ్రంచేయాలని, కుక్కలు లోనికి రాకుండా చర్యలుతీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు షెడ్యూలు ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బి.సి.వెల్ఫేర్ అదికారి కె.శ్రీదేవి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జి.మంగవేణి, జిల్లా సాంఘ్నిక సంక్షేమ అదికారి బి.రామనాథం, ఎస్ఎస్ ఎపిసి పి. అప్పారావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి వినోద్ బాబు, ఇతర అధికారులు హాజరైనారు.

# కేక్ షాపులో తెల్లవారుజామున అగ్ని ప్రమాదం..10 లక్షల ఆస్తి నష్టం

**- మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది**

**- సంఘటనా స్థలికి హుటాహుటిన చేరుకున్న పోలీసులు**



**నర్సీపట్నం, డిసెంబర్ 2 మేజర్‌న్యూస్:** స్థానిక శారదా నగర్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఒక షాపింగ్ కాంప్లెక్స్ లో మంగళవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో షాపింగ్ కాంప్లెక్స్ లోని కేక్ షాప్ పూర్తిగా దగ్ధమైంది. దీని కారణంగా ఉదయాన్నే బిల్డింగ్ మొత్తం దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది శ్రమించి, బిల్డింగ్ వెనుక వైపు నుంచి వీలు చేసుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సంఘటన స్థలానికి పోలీసులు హుటాహుటిన చేరుకొని ప్రమాద కారణాలపై విచారణ చేపట్టారు. ఈ ప్రమాదంలో పది లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. విచారణ అనంతరం అన్ని వివరాలు వెల్లడిస్తామని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. కాగా ఈ అగ్ని ప్రమాదం కారణంగా షాపులోని ఫ్రిడ్జ్ లు, ఏసీలు, ఓవెన్ లు, మెటీరియల్ పూర్తిగా దగ్ధం అయ్యాయని, సుమారు రూ 15 లక్షల ఆస్తి నష్టం జరిగిందని షాపు యజమాని రుత్తల పాత్రుడు ఆవేదన వ్యక్తం చేశారు.

# నక్కపల్లి రెవెన్యూ డివిజన్ మాకు వద్దు - అనకాపల్లి రెవిన్యూ డివిజన్ మాకు కావాలి



**మునగపాక, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక బొడ్డేడ క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ అనకాపల్లి రెవెన్యూ డివిజన్ ఆఫీసుకి అతి దగ్గరలో ఉన్న మునగపాక అచ్యుతాపురం రాంబ ల్లి, ఎలమంచిలి నాలుగు మండలాలను అనకాపల్లి ఆర్డీవో ఆఫీస్ లోనే ఉంచాలని, నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఆఫీసులో చేర్చవద్దని డిమాండ్ చేశారు, నక్కపల్లి లో ఆర్డిఓ ఆఫీస్ ఏర్పాటు కు మేము వ్యతిరేకం కాదని, ఎలమంచిలి నియోజకవర్గం నక్కపల్లి ఆర్డీవో ఆఫీస్ లో విలీనం చేస్తే మేం ప్రతిఘటిస్తామని ప్రసాదు తెలిపారు, స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయం తెలుసుకోకుండా, గ్రామసభలు ఏర్పాటు చేయకుండా, ప్రజల అభిప్రాయాన్ని, తీసుకోకుండా ఏ విధంగా విలీనం చేస్తారని అన్నారు, నక్కపల్లి కి సుమారు 60 కిలోమీటర్ల దూరం ఉన్న ఆఫీస్ కి వెళ్లడం అవసరమా, ఆ రోడ్డు లో రోజు నిత్యం ప్రమాదాలు జరుగుతాయని, అనకాపల్లి దగ్గరలో ఉన్న ఆర్డిఓ ఆఫీస్ లోనే యదవిధిగా కొనసాగించాలని ప్రసాద్ అన్నారు, పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ సమస్యను పరిష్కరించుకోవాలని, లేదంటే చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని అన్నారు, ఈ ప్రాంత ఎమ్మెల్యే,ఎంపీలు,ఇంచార్జ్ మంత్రులు , స్థానిక కూటమి ప్రతినిధులు పునరాలోచన చేయవలసిన బాధ్యత వీరిపై ఉందని బొడ్డేడ ప్రసాద్ అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, సర్పంచులు దిమ్మల అప్పారావు, దాసరి అప్పారావు, కారుకొండ రాజు, ఎంపీటీసీలు మద్దాల వీరు నాయుడు, ఇల్లా నాగేశ్వరరావు, బొడ్డేడ బుజ్జి, శరగడం జగన్నాధ రావు,పాల సంఘం అధ్యక్షులు దొడ్డి బుజ్జి, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, నాయకులు ఆడారి కాశి బాబు,బొద్దపు శ్రీరామమూర్తి, నరాల శెట్టి సూర్యనారాయణ, ద్వారం జానకి, ఆడారి రాంబాబు, మల్ల రామ జగన్నాధరావు, తదితరులు పాల్గొన్నారు.




## ఎంఎస్ఎంఈ పార్కు పనులు సకాలంలో పూర్తి చేయండి : ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** పాతపనుకువలస ప్రాంతం లో నిర్మిస్తున్న ఎంఎస్ ఎం ఈ పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మ క జయకృష్ణ ఆదేశించారు . అక్కడ జరుగుతున్న పనులను క్షుణ్ణంగా రోడ్లు తిరిగి పరిశీలించారు. అక్కడ మహిళలతో మాట్లాడారు. మరో నెలరోజుల్లో పూర్తి చేస్తామని, లూజ్ సాయిల్ కాబట్టి కొంత జరుగుతుందని ఇంజినీరింగ్ అధికారులు బదులిచ్చారు. వీలైనంత మేరకు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

# క్రమశిక్షణ అంకితభావంతో పని చేయాలి

## - టిడిపి కార్యకర్తలకు సూచనలు ఇస్తున్న మంత్రి సంధ్యారాణి



**పాచిపెంట/సాలూరు, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో, అంకితభావంతో, పట్టుదలతో, నిబద్ధత తో పనిచేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కార్యకర్తలకు సూచించారు. మంత్రి కార్యాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన సాలూరు నియోజకవర్గం లో మంత్రి సంధ్యారాణి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణతో, అంకితభావంతో, పట్టుదలతో, నిబద్ధతతో, అహర్నిశలూ పని చేసి పార్టీని గెలిపించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పసుపు జెండా ఎగురవేయాలిని నూటికి నూరు శాతం కూటమి విజయం సాధించే విధంగా పనిచేయాలని తెలిపారు. పార్టీ లేకపోతే మనకు గుర్తింపు, గౌరవం లేదు.. కావున పార్టీ పిలుపునిచ్చిన ప్రతీ కార్యక్రమం తప్పకుండా విజయవంతం చేయాలి అని తెలిపారు. ప్రతీ 1 వ తేదీన ఇంటింటికి వెళ్లి కార్యకర్తలు, నాయకులు పింఛన్లు పంపిణీ చేయాలి,

గ్రామాల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలి.. అదే నిజమైన భరోసాతో కూడిన నాయకత్వం. పార్టీ అధ్యక్షులుతో క్లస్టర్, యూనిట్ ఇంఛార్జులు కలిసి గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలు పరిష్కరించా కోవాలని అన్నారు. వారంలో 2 రోజులు నాయకులు గ్రామాల్లో పర్యటించాలి.. ప్రజల మనస్సులు గెలుచుకున్నవారే నిజమైన నాయకులు.. వారే విజేతలు.. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు అనుభవించిన కష్టాలను అందరికీ గుర్తుచేయాలి అని తెలిపారు.

పెన్షన్లు పెంచి, (4,6,10,15 వేలు) ఇంత పెద్ద స్థాయిలో ఇవ్వడం మన ఆంధ్రప్రదేశ్ లోనే గాని దేశంలో ఎక్కడా లేదు.. అని ప్రజలకు వివరించాలి, మై టీడీపీ యాప్ ను నాయకులు అందరూ ఉపయోగించుకోవాలి,

**20 కోట్లతో 40 ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరు :** సాలూరు నియోజకవర్గంలో ?20 కోట్ల తో 40 ఆరోగ్య సబ్ సెంటర్లు మంజూరు అయ్యాయని అన్నారు. చేసే పనిని ప్రజలకు చెప్పుకోవాలి.. వారికి మనపై నమ్మకం కలిగించాలి వారితో మమేకం కావాలి, ఈనెల 5 వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కు తప్పనిసరిగా మీమీ పాఠశాలలోనే హాజరు కావాలి, కష్టపడితేనే ఫలితం వస్తుంది అదే పెద్దల విజయ రహస్యం అని తెలిపారు. ఈ సమావేశంలో మండల/టౌన్ పార్టీ ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌తో జీవితాలను నాశనం చేసుకోవద్దు!

**మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీ**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ సైకిల్ యాత్ర**

**ప్రజలను ఆలోచింపజేసిన పోలీస్ శాఖ అభ్యుదయ సైకిల్ యాత్ర**





**మక్కువ, డిసెంబర్ 2, (మేజర్ న్యూస్) :** మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభ్యుదయ సైకిల్ యాత్ర మంగళవారం మక్కువ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలం లోని శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి వనం గుడి నుండి మంగళవారం సైకిల్ యాత్ర మక్కువ మండలంలో ప్రవేశించింది. మక్కువ ఎస్ఐ , ఎం వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికి ఎంతో అట్టాసంగా ముందుకు సాగించారు. గంజాయి కు గుడ్ బై.. ఆరోగ్యకరమైన సమాజానికి హాయ్.. అంటూ నినాదాలు చేస్తూ సైకిల్ యాత్ర ఉత్సాహంగా ముందుకు సాగించారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై, ప్రజలను, యువతను, విద్యార్థులను, మమేకం చేసుకుంటూ పార్వతీపురం మన్యం జిల్లా పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను, ప్రజలకు వివరించి, నిలువరించే సంకల్పంతో అభ్యుదయం సైకిల్ యాత్ర చేపడుతున్నామ న్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదక ద్రవ్యాల నిర్మూలనే ధ్యేయంగా నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్రకి భారీ ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో కొటియా సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తుతో జీవితం నాశనం అవుతుందని హితువుపలికారు. మాదక ద్రవ్యాలుపై ప్రజలకు , విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాలురు రూరల్ ఎస్సై నరసింహమూర్తి, పాఠశాల హెచ్ఎం రోజా రాణి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధి లక్షణాలు స్పష్టంగా గుర్తించే లక్ష్యంగా సర్వేలు చేపట్టాలి

**డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు**



**భామిని, పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆరోగ్య సర్వేలు పారదర్శకంగా నిర్వహించి వ్యాధి లక్షణాలు స్పష్టంగా గుర్తించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కర రావు స్పష్టం చేశారు. భామిని పి.హెచ్.సి ని ప్రోగ్రాం అధికారులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలో సేవలపై ఆరా తీసి మందులు,వైద్య పరీక్షల లభ్యతపై తెలుసుకున్నారు. అనంతరం ఆశాడే కార్యక్రమంలో పాల్గొని గ్రామీణ వైద్య సేవలపై సమీక్షించారు.

మాతా,శిశు ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. తల్లిపాలు ఆవశ్యకతపై అవగాహన పెంపొందించాలని,అలాగే పిల్లల వయసు పెరిగే కొద్దీ పోషకాల అవసరమవుతాయని,అందుకు కాంప్లిమెంటరీ ఫీడింగ్‌పై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. పి.హెచ్.సీ ల్లో ప్రసవాలు ఎక్కువగా జరిగేలా కార్యాచరణ చేయాలన్నారు. ఆర్.బి.ఎస్.కె, ఎన్.సిడి, టిబి, లేప్రసీ, శాన్స్, ఫీవర్ సర్వేలు పక్కాగా నిర్వహించి సకాలంలో వ్యాదులను గుర్తించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సమస్యలను సత్వరమే తెలియజేయడంలో ఆశ లు కీలకమని అన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందజేయడంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. విజయపార్వతి, జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు,ప్రోగ్రాం అధికారి డా. సూర్యకౌశిక్,డిఎంఓ సత్యన్నారాయణ, వైద్యాదికారులు డా. సంతోషిలక్ష్మి,డా. భార్గవ నాయుడు, సబ్ యూనిట్ అధికారి తిరుపతిరావు,సూపర్వైజర్ గౌరీశ్వరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**పాలకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ పడాల భూదేవి**



**పాలకొండ , మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఈనెల 5వ తేదీన, పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని భామిని మండలంలో పర్య టించనున్నారని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ పర్యటనను విజయవంతం చేయాలని, పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పడాల భూదేవి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును మరింత మెరుగైన రీతిలో తీర్చిదిద్దేందుకు గాను, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా పేరెంట్స్&టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్నట్లు, ఆమె తెలిపారు. పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం, భామిని మండల కేంద్రంలో గల, ఏపీ మోడల్ స్కూల్, మరియు జూనియర్ కళాశాలలో జరుగనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొంటారని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందు రోజు గురువారం సాయంత్రం నారా లోకేష్ రోడ్డు మార్గం గుండా శ్రీకాకుళం, పాలకొండ పట్టణాల మీదుగా మీదుగా భామిని చేరుకుంటారని అక్కడ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు తోపాటు, మీటింగ్ నిర్వహించనున్న పాఠశాలను కూడా పరిశీలిస్తారని భూదేవి తెలిపారు. గురువారం రాత్రి ఆయన అక్కడే బస చేస్తారని, శుక్రవారం ఉదయం 10. 30 గంటలకు ముఖ్యమంత్రికి, మంత్రి లోకేష్ స్వాగతం పలకనున్నట్లు ఆమె వివరించారు. అనంతరం ముఖ్యమంత్రితో పాటు, అక్కడ జరిగే అన్ని కార్యక్రమాల్లో లోకేష్ పాల్గొంటారని ఆమె పత్రికలకు వివరించారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

**- నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



**పార్వతీపురం, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ :** ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, విద్యుత్ సమస్యలు, భూసమస్యలు కాలువలు పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను పరిశీలించి సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

# సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం


## – కలెక్టర్ ఆదేశాలతో సమావేశం ఏర్పాటు చేసిన తాసిల్దార్ ఎంపీడీవోలు




**తెర్లాం, డిసెంబరు 2 (మేజర్ న్యూస్) :** సచివాలయానికి వచ్చిన అర్జీదారులతో మర్యాదపూర్వకంగా మసలుకోవాలని తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఎంపీడీవో రేగి రాంబాబు లు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సచివాలయం ఉద్యోగులు డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల పనులను నిమిత్తం వచ్చిన అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ఆన్లైన్ దరఖాస్తు చేయు సమయం అందు నిర్దేశిత అన్ని డాక్యుమెంట్లు ఉంటేనే వాటిని నమోదు చేయాలని తెలిపారు. దరఖాస్తుకు ముందే ఇతర శాఖల కార్యదర్శులు వీఆర్వో వి ఎస్ పిఎస్ అనుమతులు తీసుకొని రావాలని వారికి తెలియజేయాలన్నారు. నిర్ణీత రుసుము కంటే అధికముగా రుసుము వసూలు చేయరాదన్నారు. సచివాలయ సర్వీసులు పెండింగ్ ఉన్నవి ఎప్పటికప్పుడు సంబంధిత కార్యదర్శులతో మాట్లాడి వారికి తెలపాలన్నారు. అన్ని రికార్డులు కచ్చితంగా మెయింటైన్ చేయాలని సమయపాలన ముఖ్యమని వారి సూచించారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారితోపాటు ఆర్ఐ ఎం.కృష్ణమూర్తి నాయుడు డిజిటల్ అసిస్టెంట్లో తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే 'బెస్ట్' రామకృష్ణ "అల్ ది బెస్ట్"

## – బెస్ట్ ల్యాబ్ టెక్నీషియన్‌గా రామకృష్ణకు జిల్లా స్థాయి అవార్డు – జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందుకున్న అవార్డు





**భోగాపురం, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలో సుందరపేట సి.హెచ్.సి పేరు చెప్పగానే ఠక్కున గుర్తొచ్చేది కళ్లేపల్లి రామకృష్ణ.. ఎందుకంటే ఆసుపత్రికి ఈయనకి ఉన్న అవినాభావ సంబంధమే కారణం. సుమారు పదేళ్లకు పైగా ఆసుపత్రిలో ఐసిటిసి సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక అవార్డులను అందుకున్న కళ్లేపల్లి.రామకృష్ణకు డిసెంబర్ 1న నిర్వహించిన "ప్రపంచ ఎయిడ్స్ దినం" సందర్భంగా జిల్లాలో "బెస్ట్ ల్యాబ్ టెక్నీషియన్" అవార్డ్, ప్రశంసా పత్రం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నారు. ఖచ్చితత్వమైన హెచ్ఐవి పరీక్షలు చేసినందుకు, సకాలంలో ఉన్నతాధికారులకు నివేదికలు ఇచ్చినందుకు, ఆయా రోగులకు సహకారం అందించినందుకు, పరీక్షా కేంద్రాన్ని "సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్" గా తయారు చేయటం వంటి విషయాలలో రామకృష్ణకు ఈ అవార్డ్‌కు అర్హత సాదించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణను, ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ఐసీటీసీ డాక్టర్ షాలిని, వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం వేతనదారులకు అధిక మొత్తంలో వేతనం వచ్చేలా చూడాలి : ఎంపిడిఓ



**బొబ్బిలి, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో కాసిం దొరవలస గ్రామ పంచాయతీ, దొంగూరు వలసలి ఎర్ర చెరువు లో ఎంపిడిఓ పి. రవికుమార్ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం పరిశీలించారు.స్థానిక ఎంపీడీవో రవికుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వేతన దారుడు 307 రూపాయలు పూర్తి వేతనం వచ్చేలాగా పనిచేయాలని తెలియపరిచారు. ఉదయం 6:30 నుంచి పనులు రావలసిందిగా తెలియపరిచారు. అలాగే బొబ్బిలి మండలంలో కాశీం దొర వలస సచివాలయ పరిధిలో చిలకమ్మ వలస గ్రామంలో వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. బొబ్బిలి మండలంలో కాసిం దొర వలస సచివాలయంలో కౌశలం ఎగ్జామ్ సందర్శించారు. బొబ్బిలి మండలం జి ఎస్ ఆర్ పురం గ్రామంలో అంగన్వాడి కేంద్రం సందర్శించారు. అంగన్వాడి పరిసరాలు లోపల పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయి. మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని తెలిపారు. బొబ్బిలి మండలం గొర్లి సీతారాంపురం గ్రామంలో ఎలిమెంట్ స్కూలు నందు కిచెన్ షెడ్ తనిఖీ చేసారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా గా మరియు మెనూ ప్రకారం భోజనాలు చేయడం జరుగుతున్నది. బోధనా సిబ్బంది కూడా పాల్గొన్నారు. బొబ్బిలి మండలంలో గొర్లె సీతారాంపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ ను ఎంపిడిఓ తనిఖీ చేసారు. పంచాయతీ కార్యదర్శి క్లీనింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని 15 రోజులకు ఒకసారి ట్యాంక్ క్లీన్ చేయాలని తెలియపరిచారు. బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామంలో కౌశలం ఎగ్జామ్ కనిపిస్తున్న స్థానిక ఎంపీడీవో పి. రవికుమార్ మరియు డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కరరావు, ఉపాధి హామీ పథకం ఏపిఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ కె.నారాయణరావు



**బాడంగి, డిసెంబర్ 2 (మేజర్ న్యూస్) :** ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, ఎలాంటి సందేహాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించకుండా జాగ్రత్తగా ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు సూచించారు. మంగళవారం ఆయన బాడంగి ఎస్సై జె. తారకేశ్వరరావుతో కలిసి పిన్నవలస గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ నారాయణరావు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి రవాణా–వాడకంపై కఠిన చర్యలు తీసుకుంటామని,పేకాట, ర్యాగింగ్, అసాంఘిక కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని అట్టివారి పేరు గోప్యతగా ఉంచుతామని ప్రజలకు సూచించారు. మహిళల భద్రత, మహిళ చట్టాలపై అవగాహన కల్పిస్తూ డయల్ 100, మహిళా యాప్ తదితర అత్యవసర సేవలను వినియోగించుకోవాలని కోరారు. రహదారి భద్రత చర్యలపై ప్రత్యేకంగా చర్చిస్తూ హెల్మెట్–సీట్‌బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు సహకరించాలని, ఎలాంటి వివాదాలు, ప్రలోభాలకూ లోను కాకుండా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే విధంగా క్రమశిక్షణతో వ్యవహరించాలని సీఐ, ఎస్ ఐ లు సూచించారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



**నెల్లిమర్ల, డిసెంబరు 3, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండగుంపాంలో 100 మంది పేదలకు విజయనగరం ప్రకాష్ సిల్క్ పేలస్ అధినేత ఉప్పు ప్రకాష్ మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సంక్రాంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచి పతివాడ అప్పన్న మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రకాష్ సిల్క్ పేలస్ అధినేత ప్రకాష్ వ్యాపారం సక్రమంగా సాగి మరింత మంది పేదలకు సహకారం అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మొయిద రాంబాబు, పతివాడ రాజారావు, గ్రామ నాయకులు రెడ్డి సన్యాసి నాయుడు, పతివాడ నారాయణ, పతివాడ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలలో బంగారు పతకం సాధించిన పల్లవికి అభినందనలు



**నెల్లిమర్ల, డిసెంబరు 2, మేజర్ న్యూస్ :** ఇటీవల జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన కొండవెలగాడకు చెందిన క్రీడాకారిణిని శనపతి పల్లవిని టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ అభినందించారు. విజయనగరంలోని సువ్వాడ స్వగృహంలో మంగళవారం పల్లవికి శుభాకాంక్షలు తెలియజేశారు. పల్లవి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని రవిశేఖర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, కోచ్ చల్లా రాము, రెల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## 15న ఏ.పి.ఎన్.జి.ఓ. తెర్లాం తాలూకా యూనిట్ ఎన్నికలు



**తెర్లాం, డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** ఈనెల 15న ఏపీ ఎన్జీవో తెర్లాం తాలూకా యూనిట్ ఎన్నికలు జరగనున్నాయని ఆ శాఖ బొబ్బిలి తాలూకా యూనిట్ ఎన్నికల అధికారి జి సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తెర్లాం తాలూకా యూనిట్ ఎన్నికలలో 15 మందిని ఎంపిక చేయడం కోసం ఈ ఎన్నిక నిర్వహించ నున్నట్టు ఆయన తెలిపారు. తెర్లాం వాసవి కళ్యాణ మండపంలో జరుగు ఎన్నికకు ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు నామినేషన్ స్వీకరిస్తామని ఆయన తెలిపారు. బొబ్బిలి తాలూకా యూనిట్ సహాయ ఎన్నికల అధికారిగా బి రామారావు బొబ్బిలి యూనిట్ కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు బి బలరాం ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. తెర్లాం తాలూకా యూనిట్‌లో 15 పోస్టులు గాను ప్రెసిడెంట్ సెక్రటరీ కోశాధికారి అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ జాయింట్ సెక్రెటరీ మహిళా వైస్ ప్రెసిడెంట్ మహిళా జాయింట్ సెక్రెటరీ తో కలిపి మొత్తం 15 పోస్టులు గాను ఎన్నికల ప్రక్రియ జరుగునుందని ఆయన తెలిపారు. ఈ ఎన్నిక తెర్లాం బాడంగి రెండు మండలాల నుంచి అభ్యర్థులను ఎన్నుకోవడం జరుగుతుందని అందుకు సంబంధిత అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# ఈ నెల 13న ఏపీఎన్జీవో ఎన్నికలు

## భోగాపురం తాలూకా యూనిట్ అధ్యక్షునిపై ఉత్కంఠ ఎన్నికల అధికారి అప్పలనాయుడు వెల్లడి



**భోగాపురం, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** భోగాపురం తాలూకా ఏపీ ఎన్జీవో ఎన్నికల ప్రక్రియ ఈనెల 6న ప్రారంభం కానుంది. అదే రోజు ఉదయం 10 గంటలనుండి రెండు గంటల మధ్యలో అభ్యర్థుల నుంచి నామినేషన్ ప్రక్రియ స్వీకరించగా, 13న ఎన్నిక ప్రక్రియ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల ఆదికారిగా చీపురుపల్లి తాలూకా అధ్యక్షులు ఎల్. అప్పలనాయుడు వ్యవహరించగా, సహాయ ఎన్నికల అధికారిగా తెర్లాం యూనిట్ కార్యదర్శి అప్పలస్వామి ఉంటారు. ఏ. పి. ఎన్. జి. ఓ సభ్యత్వం తీసుకున్న భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, గేజెటెడ్ అధికారులు ఈ ఎన్నికల్లో ఓటును వినియోగించుకుంటారని వారు ఎన్నికల అధికారి అప్పలనాయుడు తెలిపారు. భోగాపురం ఎంపీడీవ, వెలుగు కార్యాలయ ఆవరణలో జరుగునున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ వేసినరోజే అభ్యర్థుల స్క్రూట్ ని ఉంటుందని, పోటీ ఉంటేనే 13న ఎన్నికల నిర్వహిస్తారని లేదంటే అధ్యక్షుని ఎంపిక నామినేషన్ రోజే ప్రకటించబడే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా జిల్లా ఎన్జిఓ ప్రతినిధి ఆదిలక్ష్మి వ్యవహారించనున్నారు.

## కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా పత్తి గుల్ల శంకర్రావు



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** బాడంగి, బొబ్బిలి, తెర్లాం, రామభద్రపురం మండలాలకు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగాఏఐసీసీ అబ్జర్వేటివ్ రవీంద్ర దాస్, బొడ్డు శ్రీనివాస రావు, జిల్లా అధ్యక్షులు మరిపి విద్యాసాగర్ ఆధ్వర్యంలో కొండ కెంగువ గ్రామానికి చెందిన పత్తి గుల్లశంకర్రావు యూత్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. మంగళవారం బొబ్బిలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్వల శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాం బార్కి రామకృష్ణ, ఉపాధ్యక్షులు మహంతి రామారావుల ఆధ్వర్యంలో పనిచేసి యువకులలో చైతన్యము తీసుకువచ్చి, పలు సమస్యలపై దృష్టి పెడతానని ఎంపికైన శంకర్రావు తెలిపారు. అలాగే గిరిజన గ్రామాల్లో కూడా రహదారులు, కొండకెంగువ ఏడుంపులు గెడ్డ ఆనకట్టపై దృష్టి పెడతానని చెప్పారు. అలాగే మండలాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయుటకు కృషి చేసి కూటమి ప్రభుత్వము పనితీరుపై గ్రామాల్లో ప్రజలకు తెలియజేస్తామన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**నెల్లిమర్ల, డిసెంబరు 3, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండ గుంపాంలో 100 మంది పేదలకు విజయనగరం ప్రకాష్ సిల్క్ పేలస్ అధినేత ఉప్పు ప్రకాష్ మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సంక్రాంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచి పతివాడ అప్పన్న మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రకాష్ సిల్క్ పేలస్ అధినేత ప్రకాష్ వ్యాపారం సక్రమంగా సాగి మరింత మంది పేదలకు సహకారం అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మొయిద రాంబాబు, పతివాడ రాజారావు, గ్రామ నాయకులు రెడ్డి సన్యాసి నాయుడు, పతివాడ నారాయణ, పతివాడ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇసకాసురులు

## చోద్యం చూస్తున్న అధికారులు



**పూసపాటిరేగ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** వరదలతో నది పరివాహక ప్రాంతంలో ఉన్న చంపావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలించకపోవడంతో చంపావు తిన్నదికి కంఠ శోకం తప్పడం లేదు. ఒకపక్క నది జల ప్రవాహంతో పరవళ్ళు తొక్కుతున్న చంపావతి నది కళకళ లాడుతుండగా, మరోవైపు ఇదే అదును చూసుకొని జల ప్రవాహంలో ఉన్న ఇసుకను సైతం వాహనాల ద్వారా తరలించకపోతున్నారు. ఇంత చోద్యం చూస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చంపావతి నది కొప్పెర్ల, రెల్లివలస ప్రాంతాల్లో ఆనుకొని ఉండడంతో చంపావుతున్నదిలో ఉన్న ఇసకనే వ్యాపారంగా మలుచుకున్న కొందరు వాహనదారులు చంపావతిలో ఉన్న ఇసుకను పట్టపగలే తరలించకపోతున్నారు.

ఒకప్పుడు చంపావతి నుంచి ఇసుకను వేరు వేరు ప్రాంతాల్లో డంపింగ్ చేసి రాత్రుల సమయంలో విశాఖపట్నం పరిసర ప్రాంతాలకు తరలించుకుపోయి కాసిల్ వర్షం కురిపించేవారు. ఇప్పటి పరిస్థితుల్లో అలాకాకుండా చంపావతి నది నుంచే ఇసుకను వాహనాలకు ఎక్కించి సుదీర్ ప్రాంతాలు తరలించి ఇసకాసురులు లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుకసురులు బహిరంగంగానే ఇంత బరితెగించినప్పటికీ అటు రెవెన్యూ శాఖ గాని ఇటువైపు పోలీసులు గాని ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలు తావిస్తోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి చంపావతి నదిలో ఉన్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు చేపట్టి నదిని పరిరక్షించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## – ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 2: మేజర్ న్యూస్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ వివిధ స్వయం ఉపాధి కోర్సులలో ఉచితంగా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పిలుపునిచ్చారు. విజయనగరంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో రిఫ్రిజరేషన్ అండ్ ఏసీ మెకానిక్స్, వీడియో గ్రాఫిక్స్ అండ్ ఫోటోగ్రఫీ కోర్సుల శిక్షణా తరగతులను మంగళవారం ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రెండు కోర్సుల్లో ఇచ్చే శిక్షణ యువతకు చక్కని ఉపాధి మార్గం చూపుతుందని, ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా జూనియర్ బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డి. భాస్కరరావు, అధ్యాపకుడు హర్ష, వర్మ, విశ్రాంత ఎల్డీఎం శ్రీనివాసరావు, కెనరా బ్యాంక్ విశ్రాంత చీఫ్ మేనేజర్ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# పౌర సేవలను సమర్ధవంతంగా అందించాలి

## నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ఆదేశం




**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** నగరంలో 30వ నెంబర్ వార్డు సచివాలయాన్ని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన ఆయన పౌర సేవలను సమర్ధవంతంగా అందించాలని కార్యదర్శులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్న ఎమినిటీస్ సెక్రటరీని మందలించారు. బాధ్యతల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 15న ఎపి ఎన్జీఓ చీపురుపల్లి తాలూకా ఎన్నికలు

**చీపురుపల్లి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** రాష్ట్ర గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం చీపురుపల్లి తాలూకా యూనిట్ ఎన్నికలు ఈనెల 15న జరగనున్నాయని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎ అప్పలనాయుడు, బగ్గం సురేష్ లు తెలిపారు. చీపురుపల్లి యూనిట్ లో అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, సహాయధ్యక్షులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి, మహిళా ఉపాధ్యక్షురాలు, మహిళా సహాయ కార్యదర్శితో కలిపి మొత్తం 15 పోస్టులకు గాను 8న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నామినేషన్ లు స్వీకరిస్తారని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ స్థానిక మండల పరిషత్ కార్యలయం నందు జరుగుతుందన్నారు. ఎన్నికల అధికారిగా భోగాపురం తాలుకా యూనిట్ అధ్యక్షులు కె దుర్గారావు, సహాయ ఎన్నికల అధికారి ఆర్ శ్రీ స్వప్న, ఎన్నికలకు పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షులు కె.బి.శ్రీనివాసరావు వ్యవహరిస్తారని చెప్పారు. చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాలకు చెందిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయలని తెలిపారు.

# చైతన్య మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించిన ఇంచార్జ్ డి.ఎస్.పి ఆర్.గోవిందరావు



**కొత్తవలస, డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆంజనేయ పేటలో ఉన్న చైతన్య మానసిక దివ్యాంగుల పాఠశాలను విజయనగరం ఇంచార్జ్ డిఎస్పి ఆర్.గోవిందరావు సిఐ షణ్ముఖరాలతో కలిసి మంగళవారం సందర్శించారు. ముందుగా పాఠశాల వాతావరణంలో పరిశీలించి పాఠశాలలో ఉన్న మానసిక దివ్యాంగుల లను కలిసి వారి పరిస్థితిని అక్కడ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగులు అంటే ఏమీ తెలియని వారిని వారు దేవుడితో సమానమని అన్నారు ఇలాంటి వారిని అన్ని విధాల చూడాలంటే ఎంతో ఓపిక. సహనం అవసరమన్నారు. తెలిసి తెలియని మనుషులతో కల్మషం లేకుండా ఉండే ఇలాంటి దివ్యాంగులకు అన్నీ తానే నడిపిస్తున్న చైతన్య మానసిక దివ్యాంగుల పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. వారితో కాసేపు సరదా గడిపి చలికాలం కావడంతో అందులో ఉన్న 50 మంది దివ్యాంగుల పిల్లలకు దుప్పట్లను అందజేస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముఖర ఎస్సై ఎన్ జోగారావు మరియు ఎన్ జోగారావు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం




**బొబ్బిలి, డిసెంబర్ 02: మేజర్ న్యూస్ :** బొబ్బిలి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం, సంస్థాగత నిర్మాణ కార్యక్రమం మంగళవారం సూర్య రెసిడెన్సి లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ ఆర్ రవీంద్ర దాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకుల నుంచి కార్యకర్తల నుంచి మీరు ఎవరు పేరును ప్రతిపాదిస్తే వారికి జిల్లా అధ్యక్షుడు బాధ్యతలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాగే మీలో ఎవరైనా సరే జిల్లా అధ్యక్షులు బాధ్యతలు చేపట్టాలి అనుకుంటే అప్లికేషన్స్ మేము ఇస్తాం అప్లికేషన్స్ నింపి మాకు ఇవ్వండి అని చెప్పడం జరిగింది . మరి అలాగే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా అందరూ పనిచేయాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమం జిల్లా అధికార ప్రతినిధి ముువ్వల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ జివిటి రావు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు కొత్తగా ఎన్నుకోవడం జరుగుతుంది మీరు నచ్చిన వారిని ఎన్నుకోవచ్చు మీ అభిప్రాయాలను తెలియజేయాలని అన్నారు. ఏపీ సిసి ఎస్టి సెల్ చైర్మన్ ఆర్ నవభారత్ బొడ్డు శ్రీనివాస్, ఎక్స్ ఏపీ సి సి జనరల్ సెక్రెటరీ మరిపి విద్యాసాగర్, డిసిసి అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు, డిసిసి జనరల్ సెక్రెటరీ జి బంగారు నాయుడు, మరియు బొబ్బిలి మండల అధ్యక్షులు అల్లు వెంకటరమణ, తెర్లాం మండల అధ్యక్షులు గుడివాడ శ్రీనివాస్, రాంబద్రపురం మండల అధ్యక్షులు ఆర్. రామకృష్ణ, బొబ్బిలి పట్టణ అధ్యక్షులు ఏ అప్పారావు, యువజన నాయకులు మండపాక శ్రీనివాసరావు బొబ్బిలి పట్టణ అధ్యక్షురాలు రాధా నాలుగు మండలాల వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న జిల్లా వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ శంభంగి



**బొబ్బిలి, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ :** పోల కృష్ణ మనవడు మనవరాలు పుట్టినరోజు ఆహ్వానం మేరకు విజయనగరం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీ శంబంగి వేణుగోపాల నాయుడు హాజరయ్యారు. బొబ్బిలి వెలమ వారి కల్యాణ మండపంలో పోల కృష్ణ కుమారుడు పోల వరుణ్ శ్రీమతి షర్మిళారాణి కుమారుడు, కుమార్తె. ఆద్విక్ ఆరుణ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా పిల్లలిద్దరినీ ఆశీర్వదించారు. వారితోపాటు బొబ్బిలి మున్సిపల్ కౌన్సిలర్లు పాలవలస ఉమా,ఇంటి గోవింద తో పాటు అడ్వకేట్ పోల అరుణ్ కుమార్ మరియు కర్రి సత్యనారాయణ, ఇన్చార్జిలు తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి




**రామభద్రపురం, డిసెంబరు 2 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని కార్మికులు మంగళవారం సీఐటీయు నాయకుడు బలసా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. పేరుకుపోయిన చెత్త వద్ద పసుపుకుంకుమలు పెట్టి పూజలు నిర్వహించారు. గత కొన్ని నెలలుగా జీతభత్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పనిచేసే క్రమంలో గౌజులు, యూనిఫాంలు, సబ్బులు, ఆయిల్ వంటివి లేకపోవడంతో చాలా వంది కార్మికులు అనారోగ్యం పాలవుతున్నా రని ఆందోళన వ్యక్తం చేశారు. నెలకు రూ. 15వేలు జీతం చెల్లించాలని, బకాయి ఉన్న నాలుగు నెలల జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్యామలా, వెంకటేష్, విజయ్, భవాని, పరమేశు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**రామభద్రపురం, డిసెంబరు 2 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని ఆరికతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కోరాడ నికిల్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బొత్స రత్న కిశోర్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి నెలలో ఢిల్లీలో జరగనున్న పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున జాతీయ స్థాయిలో పాల్గొనే 16 మంది సభ్యుల జట్టులో నికిల్ కూడా ఒక క్రీడాకారుడుగా ఎంపికైనట్టు తెలిపారు. ఇటీవల కడప జిల్లా పులివెందులలో జరిగిన 69వ అండర్- 14 సాఫ్ట్ బాల్ పోటీల్లో విజయనగరం జిల్లా బాలుర జట్టులో రాష్ట్రస్థాయిలో నికిల్ 3వ స్థానం సాధించడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈయన ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గులిపల్లి కృష్ణవేణి, సర్పంచ్ పెంకి = పుష్పమ్మ, వైస్ ఎంపీపీ పెంకి అరుణ, ఉపాధ్యాయులు రమణమూర్తి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## గృహనిర్మాణ రిజిస్ట్రేషన్ కు"నేడే" ఆఖరు తేదీ!



**మెరకముడిదాం డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** మండలంలోని సొంత ఇల్లు లేని వారికి గృహమును పొందుటకు గత నెల రోజులుగా జరుగుతున్న ఆధార్ సర్వే కార్యక్రమంను ఈనెల 3వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు మండల శాఖ ఇంజనీర్ మురళి ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హత గల లబ్ధిదారులు ఎవరైనా ఇంకనూ మిగిలి ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని మండలంలో గృహ లబ్ధిదారులకు సర్వే చేస్తున్న అందరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తెలియజేయడం జరిగిందని అన్నారు.

## డిప్యూటీ ఎంపిడిఓగా పదోన్నతిపై వెళ్లిన నాగమణి సన్మానం



**చీపురుపల్లి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** గరివిడి మండలం కొండపాలెం మేజర్ పంచాయతీ కార్యనిర్వాహక అధికారిగా విధులు నిర్వహిస్తూ గరివిడి మండల ((గ్రామ సచివాలయ వార్డు సచివాలయ అధికారి) డిప్యూటీ ఎంపిడిఓగా పదోన్నతి పొందిన సకల నాగమణి కి కొండపాలెం పాలకవర్గం, సిబ్బంది మంగళవారం ఘనంగా సత్కరించి ఆమె సేవలను కొనియాడారు. కొండపాలెం సర్పంచ్ పి ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తిక్, ప్రాదేశిక సభ్యులు యడ్ల సూర్యారావు, వార్డు సభ్యులు, సిబ్బంది దుస్సాలువ తో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించారు. నాగమణి సేవలను వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో పి. కుమార్, వాల్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ మాస్టర్ ట్రైనర్‌తో ఫీల్డ్‌లో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బందికి శిక్షణ



**లక్క వరపు కోట, డిసెంబర్ 3 (మేజర్ న్యూస్) :** మండలంలోని గనివాడ గ్రామంలో మంగళవారం ఏఫ్ ఏం టి ఈశ్వరరావు సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్‌టిఎల్ ప్రకాష్ ఆర్‌టిఓ, హేమసుందర్ పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం 9 సార్వత్రిక సూత్రాలు గురించి ఏ గ్రేడ్ మోడల్ ఏటీఎం మోడల్ ఏవిధంగా క్యాడర్ వేసుకొని అధిక ఆదాయం పొంది రైతులకు ఆదర్శవంతంగా నిల్వాలి అనే అంశాల పైన శిక్ష ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏటీఎం మోడల్ వేయడం వేయడం జరిగింది. ఈ ఏటీఎం మోడల్ ఆకుకూరలు పప్పు జాతి పంటలు కాయగూర పంటలు తీగ జాతి, దుంప జాతి పంటలు అంచలవారిగా దసలవారీగా వేయడం జరిగింది. ఏటీఎం మోడల్ వలన రైతు నెలకు కనీసం 10 నుండి 15వేల రూపాయలు ఆదాయం పొందాలని ఉద్దేశంతో వేయడం జరుగుతుంది అని సిబ్బంది అందరూ కూడా ఎటువంటి మోడల్ వేసుకొని గ్రామంలో ఉన్న రైతులకి ఆదర్శవంతంగా నిలవాలని దీని ఉద్దేశం అని ఆర్‌టిఎల్ ప్రకాష్ తెలియజేయడం జరిగింది. సిబ్బందికి సమావేశం పెట్టి భవిష్యత్తు ప్రణాళిక పైన చర్చించారు.

## ఎమ్మెల్యే అదితిని కలిసిన డుయు సేవ సభ్యులు




**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజును డిస్ట్రిక్ట్ అర్బన్ సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ (డుయు సేవ) సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అసోసియేషన్ కు అన్ని విధాలా సహకారం అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేను డుయు సేవ అధ్యక్షుడు బూసాల శ్రీను,ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్. రమాదేవి, కమలాకర్, సభ్యురాలు జి. ఉమామహేశ్వరి కలిశారు.

## బూర్లె పార్వతమ్మ ఆద్వర్యంలో ఆధార్ నెంబర్!



**మెరకముడిదాం డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** మండలలో గల కొర్లాం గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ బూర్లె. పార్వతమ్మ, కుమారుడు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఆధార్ సెంటర్ ను నిర్వహించారు. ఆధార్ కార్డులు తప్పొప్పులు ఉన్నవారి కోసం సర్పంచ్ పార్వతమ్మ, వైయస్సార్ మండల జనరల్ సెక్రటరీ బూర్లె . సురేష్ కుమార్ సౌజన్యం తో రెండు నెలల వ్యవధిలో మూడు మార్లు ఆధార్ సెంటర్ నిర్వహించటం జరిగింది. మంగళవారం నిర్వహించిన ఆధార్ సెంటర్లో సుమారు 100 మందికి ఆధార్ కార్డులు సేవలు అందించారు. సొంత గ్రామంలోనే, ఆధార్ కార్డులు సేవలు అందించడం పట్ల సేవలు పొందిన వారు సర్పంచ్ పార్వతమ్మ, సురేష్ కుమార్‌లకు అభినందనలు తెలియజేశారు.

## ధ్యానం మనశ్శాంతి, వ్యక్తిత్వ వికాసానికి మార్గం : రాజయోగి సుబ్బారెడ్డి




**చీపురుపల్లి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** ధ్యానం అంటే మనసును శుద్ధి చేసుకుంటూ ఆత్మసాక్షాత్కారం పొందే మార్గమని బ్రహ్మకుమారీస్ రాజయోగి బి కె సుబ్బారెడ్డి తెలిపారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో వరల్డ్ యోగా దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ జె బాల భాస్కరరావు అధ్యక్షతన, బ్రహ్మకుమారి హేమలత ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం వలన శాంతి, సంతోషం, సమతుల్యత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వివరించారు. బ్రహ్మకుమారీస్ హేమలత మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ డిసెంబర్ 21ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించిందని, అందుచేత నేటి నుండి 21 వరకు ప్రత్యేక ధ్యాన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్టు చెప్పారు. ధ్యానం వలన ఒత్తిడి, ఆందోళన, నిరాశలను అధిగమించవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు ధ్యానం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం పొందగలరని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి వెంకటరమణ, ఏఓ జి అనిల్ కుమార్, విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రని మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం



**పార్వతీపురం, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీన పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగబోయే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను కళాశాల ప్రిన్సిపాల్ శైలజరాణి,ఆకుల రాజు అధ్యాపకులు ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా పేరెంట్స్, టీచర్స్ 3.0 తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. దీంతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోండి



**సీతానగరం డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ స్పందించాలని మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి తోలాపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో పనులు లేక ప్రత్యామ్నాయంగా భవన నిర్మాణ రంగంలో పనులు దొరుకుతాయని ఈ రంగాన్ని ఎంచుకున్నామని, గతంలో విరివిగా పనులు దొరికేవని, గృహ నిర్మాణానికి అవసరమయ్యే ఐరన్,సిమెంటు, ఇటుక,ఇసుక, మెటీరియల్ ధరలు అమాంతంగా పెరగడంతో పాటు కార్మికుల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు కూడా ఒక కారణమని, భవన కార్మికుల సంక్షేమ నిధి లో 12వేల కోట్లు పన్నుల రూపంలో వచ్చిన డబ్బులు ఉన్నాయని, కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన ఈ డబ్బులను ఇతర పథకాలకు ఖర్చు చేస్తున్నారని,గత సంవత్సర కాలంగా పనులు లేక ఇబ్బంది పడుతున్న కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు, మరియు జనవరి 4న విశాఖలో జరుగుతున్న సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను కార్మికులందరు పాల్గొనిజయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్,రాము. ఆర్,శంకర్ రావు.బి,లక్షుం నాయుడు పాల్గొన్నారు.

## మినుం విత్తనాలు పంపిణీ చేసిన ఎంపీపీ రామారావు



**గరుగుబిల్లి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని...ఈమేరకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల కోసం పలు కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు.ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన మినుము విత్తనాలను మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు పంపిణీ చేశారు.ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందజేస్తున్న మినుము విత్తనాలను రైతులు వినియోగించుకోవాలి కోరారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల వ్యవసాయ శాఖ అధికారి తట్టికోట జ్యోత్స్న, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు,గుంట్రెడ్డి అన్నపూర్ణమ్మ, రౌతు రామినాయుడు, బోను చంద్ర శేఖరరావు, నల్ల శ్రీనివాసరావు, గుంట్రెడ్డి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు గుర్తించడంలో ఆశలే కీలకం

**– జిల్లా రోగ నిరోధకత అధికారి విజయ్ మోహన్ – వైద్యాధికారి డాక్టర్ ఎన్.ఎం.కె తిరుమలప్రసాద్**




**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలు సత్వరమే గుర్తించడంలో ఆశ కార్యకర్తలే కీలకమని పార్వతీ పురం మన్యం జిల్లా రోగనిరోధకత (ఇమ్మ్యునైజేషన్) అధికారి డాక్టర్ విజయ్ మోహన్ అన్నారు.మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశడే సమావేశంలో జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసిన అనంతరం ఆశ కార్య కర్తలకు తగు సూచనలు, సలహాల ను అందజేశారు.గ్రామాల్లో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించి సమాచారమును చేరవేయడంలో ఆశ కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలన్నారు.అక్కడ గుర్తించిన ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా ఆపరిధిలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది వెంటనే తగు కార్యాచరణ చేపట్టాలన్నారు.ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు, నవజాత శిశువులు, దీర్ఘకాలిక రోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, హైరిస్క్ ఆరోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే ఉన్న త స్థాయి సిబ్బందికి తెలియజేసి వారి ఆరోగ్య పర్యవేక్షణ కొనసాగిం చాలన్నారు.

గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాధులు ప్రబలకుండా ఉండేలా గ్రామ స్థాయి వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాల్సి ఉందని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్‌కు సూచించారు.ఈసమావేశంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వైద్య సిబ్బంది ఎన్ జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి, దాసరి మృత్యుంజయరావు, ల్యాబ్ టెక్నీషియన్ పొన్నగంటి శ్రీనివాస రావు వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్, వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** ప్రజా ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ విజయ్ మోహన్ సూచించారు.ఈమేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం సందర్శించిన జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్ పలు విభాగాలను తనిఖీ చేశారు.ల్యాబ్, మందులు, టీకా నిల్వలు, ఒపి రికార్డులు, వార్డు పరిశీలించారు.ల్యాబ్ లో నమోదవు తున్న పరీక్షల నివేదికలను పరిశీ లించి జ్వరాలు గుర్తిస్తే అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అక్కడకు వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య పరిశీలన చేశారు. కుక్క కాటు,పాము కాటు మొదలగు అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన మందులు, ప్రథమ చికిత్స అందు బాటులో ఉంచాలన్నారు.హైరిస్క్ గర్భిణీలను గుర్తించడంలో సిబ్బంది అలసత్వం వహించరాదని, ప్రసవ సమయం దగ్గర పడే కొద్దీ వారి ఆరోగ్యం పట్ల నిశిత పరిశీలన ఉండా లని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా నవజాత శిశువుల పర్యవేక్షణ ఉండాలని, ప్రమాదకర సూచి కలు గుర్తించిన వెంటనే ఎస్ ఎన్ సియు లో అడ్మిట్ చేయించాల న్నారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్, వైద్య సిబ్బంది చింతాడ ఉదయకుమారి, ఎన్ జగదీశ్వరి, దాసరి మృత్యుంజ యరావు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టపరిచేలా ఉన్న లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



సీతానగరం డిసెంబర్ 2 మేజర్ న్యూస్ : లేబర్ కోడ్స్ అమలు ఉత్తర్వు లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలనీ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి కార్మిక చట్టాలు అమలు చేయాలి, కనీసం 26000 ఇవ్వాలి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ప్రకటించాలనీ వంటి డిమాండ్లతో సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన జనవరి 4 చలో విశాఖ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని సిఐటియు నాయకులు కోరారు ఈ మేరకు ఆయన పెదఅంకలాం పిహెచ్సి ఆశ మీటింగ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను అమలులోకి తెస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కార్మికులకు వారి హోక్కులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పలుమార్లు సమ్మెలో నిరసనలు తెలియజేసిన కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుందని అంబానీ,ఆదాని కార్పొరేట్లకు,పెట్టుబడిదారులకు ఇప్పుడున్న చట్టాలు అనుకూలంగా ఉన్నాయని కార్పొరేట్లకు కార్మికులను, ఉద్యోగులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ లో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను తెచ్చింది దీనికి వ్యతిరేకంగా కార్మిక ప్రజా ఉద్యమాలు పెంపొందించాలి. మన హక్కులను కాపాడుకునేందుకు జరిగే పోరాటాలను ఉధృతం చేయాలి. దీనిలో భాగంగా విశాఖలో సిఐటియు అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా విశాఖలో జనవరి 4న జరిగే బహిరంగ సభకు కార్మికులంతా చలో విశాఖ కార్యక్రమం జయప్రదం చేయాలని ఈ సభలకు ఉద్యోగ కార్మిక సోదరులందరూ సహాయ సహకారాలు అందించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పెదఅంకలాం పీహెచ్ ఆశా లీడర్స్ చందాన అన్నపూర్ణ, కోట రమా దేవికిల్లాడ ప్రమీల బడే రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్జీవో పాలకొండ తాలూకా అధ్యక్షుడు గా పైల ఈశ్వరరావు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ఏపీ ఎన్జీవో మరియు జిజిఓ ఉద్యోగుల సంఘం డివిజన్ఎన్నిక మంగళవారం ఏకగ్రీవం గా జరిగింది.తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎన్నిక ప్రక్రియ జరగగా ఎన్నికల అధికారులు వైవి సత్యనారాయణ సహాయ ఎన్నికల అధికారి విజయ్ కుమార్ కుమార్ దగ్గరుండి ఎన్నికలు ప్రక్రియనిర్వహించారు. అన్నిటికీ ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఏకగ్రీవం అయ్యింది. అధ్యక్షులుగా పైల ఈశ్వరరావు, సహాధ్యక్షులుగా సీతంపేట ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ బి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జె రమేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా జే నాయుడు, పి జగదీష్, ఎం లక్ష్మీ నాయుడు, కే చిన్నారావు, మిస్సమ్మ సంయుక్త కార్యదర్శిగా డి బాపి నాయుడు, వి ప్రశాంత్, జై కృష్ణ, హర గోపాలు ఎస్ హరిణి కోశాధికారిగా శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎన్జీవో పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమ నాయుడు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పై పోరాటానికి ముందుండేది ఎన్జీవో సంఘమైన అన్నారు గత ఐదు ఏళ్లుగా పాలకులు తమ సమస్యల పట్ల పట్టించుకోవడం లేదన్నారు ఎన్నో సంఘాలు వచ్చినప్పటికీ ఎన్జీవో సంఘమే కీలకమౌతుందన్నారు.

# సుంకిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహణ

**– ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.దీప్తి – జాతీయ సేవ పథకంలో భాగంగా ఆరోగ్య శిబిరం**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని సుంకి గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం లో భాగంగా మంగళవారం రావి వలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరమును నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో వైద్య సిబ్బంది తనిఖీలు నిర్వహించ డంతో పాటు మందులను అందజేశా రు. ఈకార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ ఎస్ సూర్య ప్రకాష్ రావు,వై. కుసుమ ( సి. హెచ్. ఒ), పి.సుశీల (ఎం.ఎన్.ఎమ్), ఎం.నాగవేణి (ఆశ వర్కర్) తదితర వైద్య సిబ్బంది బి.పి పరీక్షలు,మధుమేహ పరీక్షలు, హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి మందు లు అందజేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు డిజిటల్ అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యత అనగా కంప్యూటర్ వాడకం వలన కలిగే ప్రయోజనా లు,విద్య ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని,సమాచారాన్ని సమర్థవంతంగా ఉపయోగించు కోవడానికి సహాయపడుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి దీప్తి తెలిపారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా మండల పరిషత్ పరిషత్ ప్రాథమిక పాఠశాల గోడలకు రంగులు వేయడం జరిగిందని ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి.దీప్తి తెలిపారు. ఈకార్యక్రమంలో ఉద్యాన కళాశాల సిబ్బంది యు వి దివ్య ప్రశాంతి, ఎస్. వంశీకృష్ణ , మరియు సహ ఉద్యోగి ఎం.మారుతి తదితరు లు పాల్గొన్నారు.

# రబీలో పలు పంటలు విధానంతో బహు ప్రయోజనాలు

**ప్రకృతి వ్యవసాయ ప్రబందకులు యం.శ్రావణ్ కుమార్ నాయుడు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పెట్టుబడులను తగ్గించేందుకు మరియు భూమిని సారవంతం చేసేందుకు పురుగులు,తెగుళ్లు రాకుండా ఉండడానికి పంటల అధిక దిగుబడులు సాధించడానికి పంట మార్పిడి విధానం ఏకైక మార్గమని పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకలు ఎం శ్రావణ్ కుమార్ నాయుడు వెల్లడించారు. మండల పరిధిలోని గిజబ గ్రామంలో రబీ డ్రై సోయింగ్ లో బాగంగా, పంట మార్పిడి విధానంలో భాగంగా మినుములతో పాటు కంది, ఆము దం, సజ్జ, జొన్న, గోరుచిక్కుడు, గోంగూర, ముల్లంగి,గోంగూర మొదల గు పంటలు రైతులు మరడాన శ్రీను, లచ్చుపతుల ఉమ, మరడాన వెంకటనాయుడు వేసిన పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఎం శ్రావణ్ కుమార్ నాయుడు రైతులతో మాట్లాడుతూ 70రోజులలో మినుము పంట అయిపోతుందనీ మిగిలిన పంటలు వేసవి లో భూమి ఖాళీగా ఉండకుండా ఈ పంటలు భూమిని కప్పి ఉంచి పచ్చ గా ఉంటాయనీ వీటి ద్వారా భూమి లో ఉన్న సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయన్నారు. భూమి కూడా సారవంతం చెందడం జరుగుతుంద ని మొక్కలలో జీవవైవిధ్యం పెంపొం దించడం జరుగుతుందని భూమిలో నత్రజని స్థాపక బ్యాక్టీరియాలు అభివృద్ధి చెందడం జరుగుతుంద న్నారు. ఈవిధంగా వేసుకోవడం వల్ల ఏ విధమైన రసాయనిక ఎరువులు , పురుగు మందులు వాడకుండా, పెట్టుబడి లేకుండా, పంటల దిగు బడులు ఆశాజనకంగా వస్తాయని, రైతులకు బహుళ ప్రయోజనాలు కలుగుతుందన్నారు. అలాగే అరటి లో కూడా అంతర పంటలు వేసుకోవాలని చెప్పారు. అన్ని గ్రామాలలో పంట మార్పిడి విధానం ద్వారా ఈ విధంగా పంటలు వేయడానికి కార్య కర్తలు అందుబాటులో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో వై పి రవితేజ, ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ, యూనిట్ ఇంచార్జ్ పోలినాయుడు , వెంకటనాయుడు,ఉమ భవానీ, లలిత, అపర్ణ, రైతులు పాల్గొన్నారు.

# మొన్న మొంధా...నేడు దిత్వాతో అన్నదాతల్లో అలజడి



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** మొన్న మొందా తుఫాను... నేడు దిత్వా తుఫానుతో అన్నదాత ల్లో అలజడి నెలకొంది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు పండిస్తు న్న వరి పంటలు చేతికందుతున్న సమయంలో తుఫాన్ కారణంగా తీవ్ర నష్టాలకు గురి కావాల్సి వస్తుం దని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు కోతకు సిద్ధంగా ఉన్న వరిపంట కోతలు చేపట్టలేక.... మరోవైపు కోసిన వరి పంటలు వర్షాలకు తడిసి ముద్ద అవుతుండడంతో పాటు...ఇంకోవైపు నూర్పు చేపట్టిన ధాన్యం బస్తాలు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ విక్రయించలేని పరిస్థితి ఉండడంతో కళ్లాల్లో ధాన్యం బస్తాలపై టార్పాలిన్లను వేశారు. దిత్వా తుఫాన్ నేపథ్యంలో కోసిన వరి పంటలు హడావిడిగా కుప్పలు వేయడంవల్ల పాడవుతాయని కర్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పండిస్తున్న వరిపంటలు చేతికందు తున్న సమయంలో దిత్వా తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తుండడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. దిత్వా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో కోసిన వరిపంట తడిసి పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పండి స్తున్న వరి పంటలు చేతికందే సమ యంలో అన్నదాతకు ఆందోళన తప్పడం లేదు. నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన తుఫాను కార ణంగా కోసిన వరి పంటలు అదరా బాదరాగా కుప్పలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. అదే విధ%శీ%గా తుఫాన్ కారణంగా మండల పరిధి లోని ఆయా గ్రామాల్లో కోతలకు సిద్ధంగా ఉన్న వరి పంటలను కోయలేని పరిస్థితి ఏర్పడింది. తుఫాను పూర్తిస్థాయిలో విడిచి పెడితే తప్ప వరి పంటలు కోయలేమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇటీవల యంత్రాలతో వరి నూర్పులు చేపట్టిన రైతులు ధాన్యం బస్తాలను సురక్షిత ప్రాంతంకు తరలించారు. విక్రయించేందుకు ధాన్యం బస్తాలను సిద్ధం చేసిన తరుణంలో తుఫాన్ కారణంగా పలువురు రైతులు ధాన్యము ను మిల్లులకు తరలించగా మరికొంత మంది రైతులు కల్లాల్లోనే నిల్వచేసి టార్పాలిన్ లను వేశారు. ఇదిలా ఉండగా ద్విత్వా తుఫాన్ కారణంగా రైతులు వరి పంట కోతలను వాయి దా వేసుకోవాలని తెలియజేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి తట్టికోట జోత్స్న చెప్పారు.

## సవర భాషా వాలంటీర్ల
# సమస్యలు పరిష్కరించాలి

**టీడీపీ ఇంచార్జ్‌కి వినతిపత్రం అందజేసిన వాలంటీర్లు**



సీతంపేట మండలం టీడీపీ కార్యాలయం లో టీడీపీ ఇంచార్జ్ పడాల. భూదేవి గారిని సవర భాషా వాలంటీర్లు కలసి వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరిస్థామని భూదేవి గారు హామీ ఇచ్చారు.

# పింఛన్లు పంపిణీ చేసిన ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు



**గరుగుబిల్లి, అక్టోబర్ 2, మేజర్ న్యూస్ :** ఎన్ టి ఆర్ భరోసా ఫించన్ లు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతోందని... అదేవిధంగా పేదల ముఖంలో ఆనందం చూడ డమే ప్రభుత్వ ధ్యేయమని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధి కార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు. మండల పరిధిలోని చిలకాం, దత్తివలస తదితర గ్రామాల్లో పేదల సేవలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు) మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ కేవలం సంక్షేమము మాత్రమే కాదని ప్రజల పట్ల ప్రభు త్వానికి ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుందని తెలిపారు. ప్రతి నెల ఒకటవ తేదీన పింఛ న్లను అంద జేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఒకటవ తేదీ ఆదివారం అయితే ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మాజీ ఎంపీపీ ద్వారపు రెడ్డి గౌరమ్మ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతీ నెలే ఒకటినే పెన్షన్

**దేవనాపురంలో పెన్షన్లు అందించిన ఎమ్మెల్యే జయకృష్ణ**



**సీతంపేట డిసెంబర్ 1మేజర్ న్యూస్ :** సీతంపేట మండలం దేవనపురం గ్రామంలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయక్రిష్ణ సోమవారం పెన్షన్లు అందించారు. గ్రామంలో ఉన్న స్కూల్ లో మధ్యాహ్నం భోజనం యొక్క నాణ్యతను శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో ప్రతీ నెల ఒకటవ తేదీలో నే పెన్షన్ పంపిణీ కార్యక్రమం విజయ వంతంగా జరుగుతుందన్నారు. దేవనపురం గ్రామంలో గ్రీవెన్స్ నిర్వహించి ఆ గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని తక్షణ పరిష్కరం అయ్యేలా చూడమని అధికారులకు శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ ఆదేశించారు

అలాగే పెదరామ గ్రామంలో ఉన్న శిథిలవ్యవస్థ వచ్చిన వంతెనను , జగతిపల్లి గ్రామంలో కొత్తగా వేస్తున్న రోడ్డును ఎమ్మెల్యే జయక్రిష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాష్ట్ర కార్యదర్శి తేజావతి , లక్ష్మయ్య , భాస్కరరావు , ఐ పవన్ , బి బి మిశ్రా , హౌసింగ్ ఏ ఇ వెంకటేష్ వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు,మరియు అధికారులు పాల్గొన్నారు.

## నాగేశ్వర రావుకుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట, డిసెంబర్ 1 (మేజర్ న్యూస్) :** నిమ్మక నాగేశ్వరరావు తండ్రిగారు సోమయ్య ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సోమవారం నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. నాగేశ్వరరావు చెల్లెలు పంచాయతీ సెక్రటరీ శ్రీదేవి కుటుంబ సభ్యులతో పాటు ఐటీడీఏ టీడీపి కోఆర్డినేటర్ ఐ.పవన్, ప్రభుకుమార్‌లు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ముందు లొంగిపోయిన మావోయిస్టు




పాడేరు, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: అల్లూరి జిల్లా.పాడేరు.ప్రధాన కేంద్రం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుక్మా జిల్లాకు చెందిన (సిపిఐ) మావోయిస్టు పార్టీ సభ్యుడు ముచ్చక.నంద నేడు స్వచందంగా లొంగిపోయాడని, ఇతను 2023లో మావోయిస్టు కార్యకలాపాలకు ఆకర్షితులై మావోయిస్టు పార్టీ బాల సాంగరాన్ విభాగంలో 19 సంవత్సరాల వయస్సులోనే చేరి తరువాత ఏసీమ్ సభ్యునిగా 2024 వరకు కొనసాగాడని, అనంతరం 2024 డిసెంబర్లో డీవీసీమ్ పార్టీ సభ్యుడిగా పనిచేసి కేర్లపాల్ ఏరియా కమిటీకి చెందిన 26వ ప్లాటును కి బదిలీ అయ్యి వెస్ట్ బస్టార్ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ వ్యవసాయ విభాగంలో పనిచేస్తూ పశ్చిమ బస్టార్ నందు బీజాపూర్ జిల్లా ప్రాంతానికి సమీపంలో అటవీ ప్రాంతంలో పదిమంది సభ్యులతో పాటు (ఏసీఎం) భీమా ఆధ్వర్యంలో ప్రాథమిక శిక్షణ పొంది అప్పటినుండి ఇప్పటివరకు ఇతను కేర్ల పాల్ 26వ ప్లాటున్ లో పార్టీ మెంబర్గా కొనసాగుతున్నాడని తెలిపారు. నేడు మావోయిస్టు కార్యకలాపాలు నచ్చక నేడు స్వచ్ఛందంగా లొంగిపోయాడని తెలిపారు. అలాగే ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్కౌంటర్లో నేపధ్యంలో కొంతమంది తప్పించుకున్న వారిపై పూర్తిస్థాయిలో కూంబింగ్ ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మిగిలిన వారు కూడా స్వచ్ఛందంగా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని అదేవిధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పథంలో నడిచే విధంగా తోడ్పడాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు.లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకునేవారు స్వచ్ఛందంగా గాని, బంధుమిత్రుల ద్వారా గాని, తమ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో గాని లేదా జిల్లా పోలీసు ఉన్నత అధికారులు గానీ సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

# అంబేద్కర్ పార్కులో బోర్ వెల్

## - ఎట్టకేలకు పార్కు అభివృద్ధిపై దృష్టి



అరకులోయ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: అరకులోయ మండల కేంద్రంలో ఆలన పాలన లేక నిరుపయోగంగా పడి ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ పార్కు అభివృద్ధికి ఎట్టకేలకు గిరిజన ప్రజా ప్రతినిధులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం నిర్వాహకులు దృష్టి సారించారు.ఇంతవరకు అంబేద్కర్ పార్క్ అభివృద్ధిపై శ్రద్ధ చూపని వారంతా ప్రస్తుతం అభివృద్ధి మంత్రంతో ముందుకు వచ్చారు.గతంలో కొంతమంది దాతల సహాయార్థం అంబేద్కర్ విగ్రహం చుట్టుపక్కల ఇనుపకంచె ఏర్పాటుచేసిన అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం ఆ తరువాత ఈ పార్కును అభివృద్ధి చేయాలన్న సంగతే పూర్తిగా మరిచిపోయింది.దీంతో అంబేద్కర్ పార్క్ కు సంబంధించిన విలువైన స్థలం కొంత మేర ఆక్రమణకు గురైంది.అన్యాక్రాంతమైన స్థలం సంఘటనపై ఆక్రమణదారులు అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధి వర్గం దురియా.గోవర్ధన్,దురియా. ప్రశాంత్,సాంబమూర్తిల మధ్య వాదోపవాదాలు జరిగాయి. అయినప్పటికీ ఆక్రమణదారులతో జరిగిన స్వల్ప ఘర్షణలు, వాదోపవాదాలు ఏమాత్రం ఎటువంటి ఫలితాన్ని ఇవ్వలేదు.ఈ సంఘటన తర్వాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పార్కు అభివృద్ధిపై అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం నిర్వాహకులు గోవర్ధన్,సాంబమూర్తి,ప్రశాంత్, భూపతి లెనిన్ రాజు తదితరులు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి దాతల కోసం వాకాబు చేయడాన్ని ఆరంభించారు.ఎట్టకేలకు సంఘ నిర్వాహకుల ప్రయత్నాలు బోరింగు మంజూరుతో ఫలించిందని చెప్పవచ్చు.ప్రశాంత్, గోవర్ధన్, సాంబమూర్తి, లెనిన్ రాజు వంటి వారి కృషి ఫలితంగా అంబేద్కర్ పార్కులో రక్షిత మంచినీటి కల్పించేందుకు మండల జెడ్పిటిసి శెట్టి.రోషిణి కొత్తగా బోరింగును మంజూరు చేశారు.బోరింగు మంజూరు కావడంతో ఆలస్యం చేయకుండా వెనువెంటనే పార్కు ప్రాంగణంలో జిల్లా పరిషత్ నిధులతో బోర్ వెల్ ను మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం నిర్వాహకులు దురియా. గోవర్ధన్,సాంబమూర్తి, భూపతి లెనిన్ రాజు.,ప్రశాంత్ విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ పార్కులో మంచినీటి బోరు వేయించాలని పలు పర్యాయాలు కొంతమంది ప్రజాప్రతినిధులను అభ్యర్థించినప్పటికీ ఫలితం కానరాలేదన్నారు. చివరిసారిగా ఈ సమస్యను ఇటీవల జెడ్పిటిసి శెట్టి.రోషిణి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆమె వెంటనే స్పందించి బోర్ వెల్ ను మంజూరు చేశారని తెలిపారు. బోర్ వెల్ మంజూరు చేసిన జెడ్పిటిసి శెట్టి. రోషిణికి ఈ సందర్భంగా అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు గోవర్ధన్,ప్రశాంత్,సాంబమూర్తి, భూపతి లెనిన్ రాజు చెప్పారు. ఇది ఇలా ఉండగా! స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ముంగిట ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం చుట్టుపక్కల అభివృద్ధికి అనేకసార్లు అప్పటి ఎమ్మెల్యే,ప్రస్తుత ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు సభలు,సమావేశాలలో, విలేకరుల సమావేశాల్లో హామీలు గుప్పించినప్పటికీ ఆ హామీలు నేటికీ కార్యరూపం దాల్చక పోవడం శోచనీయం. అప్పట్లో అంబేద్కర్ విగ్రహం సమీపంలో గిరిజన సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డాక్టర్ కుంభా.రవిబాబు ఆ తర్వాత ఆ భవన నిర్మాణ సంగతే మర్చిపోవడం పలు విమర్శలకు దారితీసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేయక తప్పదు.

# స్పౌజ్ కోటా పెన్షన్ల పంపిణీ..



నరసన్నపేట డిసెంబర్ 2 మేజర్ న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని నూతనంగా మంజూరైన స్పౌజ్ కోట పెన్షన్లను సర్పంచ్ బూరల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. జగన్నాధపురం వీధికి చెందిన పొన్నాడ పద్మ, ఆదివారం పేటకు చెందిన కురుమోజు అన్నపూర్ణ, కొత్త వీధికి చెందిన నాయుడు సత్యవతి లకు డిసెంబర్ నెలకు మంజూరైన పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిన సతీష్, బంకుపల్లి లోకనాథ్ శర్మ, రఘు పాత్రుని శ్రీధర్, టిడిపి నాయకులు చిరంజీవి రావు, సూరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్. ఎల్.ఎన్ సర్వేలో ఎంఈఓ...



నరసన్నపేట డిసెంబర్ 2 మేజర్ న్యూస్: నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు తమ్మయ్యపేట, కరగాం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఎఫ్ ఎల్ ఎన్ సర్వేలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి విద్యార్థుల రైటింగ్, రీడింగ్ నైపుణ్యాలను పరిశీలించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలియజేశారు. అన్ని పాఠశాలల్లోనూ సిఆర్ఎంటీలు, మండల విద్యాశాఖ అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అన్నారు.

# జగన్మోహన్ రెడ్డితో ఎమ్మెల్యే మత్స్యలింగం భేటీ



అరకులోయ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా,తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో అరకు లోయ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మంగళవారం భేటీ అయ్యారు. నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కలయికలో మాజీ సీఎం, పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కు ఎమ్మెల్యే అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని రాజకీయ పరిణామాలపై కీలకంగా, కూలంకుషంగా వివరించి చర్చించారు.అనంతరం స్థానిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించేలా చర్యలు తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగంకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం. చాణక్య,ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి. అశోక్, వైసీపీ నియోజకవర్గ బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి,వైసీపీ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా. సూర్యనారాయణ, అరకులోయ, డుంబ్రిగుడ, పెదబయలు, హుకుంపేట, ముంచంగి పుట్టు మండల పార్టీ అధ్యక్షులు స్వాభి. రామ్మూర్తి, పాంగి. పరుశురాం, మజ్జి. చంద్రబాబు, పాంగి. అనిల్ కుమార్, పాంగి. పద్మారావు, జామ గుడ గ్రామ పంచాయతీ (సూపర్) సర్పంచ్ తెరవాడ. వెంకట్రావు, వైసిపి సీనియర్ నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మాఫియాల అరెస్టుకు డిమాండ్




అరకులోయ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: నెల్లూరు నగరంలో రెచ్చిపోయిన గంజాయి మాఫియాలను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది.అరకులోయ మండల కేంద్రంలో గంజాయి మాఫియాలకు వ్యతిరేకంగా సిపిఎం నాయకులు, కార్యకర్తలు ,గిరిజనులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కేంద్రం అరకులోయలో సిపిఎం ఆధ్వర్యంలో కె.పెంచలయ్య కు శ్రద్ధాంజలి ఘటిస్తూ మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి. రామారావు మాట్లాడుతూ కళాకారుడు,సిపిఎం యువ నాయకుడు కె.పెంచలయ్య నెల్లూరు జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ఆటపాటల రూపంలో సభలు, సమావేశాలు పెట్టి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విస్తృతంగా ప్రచారం చేస్తూ ఎంతో దృఢ సంకల్పంతో పనిచేసే వారన్నారు. గంజాయి తదితర వంటి మత్తు పదార్థాల నివారణకు కృషి చేస్తున్న పెంచలయ్య వ్యవహారంపై ఆగ్రహించిన నెల్లూరు జిల్లా గంజాయి మాఫియాలు కుటుంబ సభ్యులతో ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తున్న పెంచలయ్యను వేట కొడవలితో హత్య చేశారని ఆయన తెలిపారు.ఈ మేరకు సిపిఎం నేత కళాకారుడు పెంచలయ్యను అతి దారుణంగా చంపిన గంజాయి మాఫియాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కిండంగి. రామారావు డిమాండ్ చేశారు. ఈ కిరాతక సంఘటనతో ఇంటి యజమానిని కోల్పోయిన కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పొద్దు.బాలదేవ్, తాంగుల.హరి, ఎస్.బాబూరావు, ఎస్.వెంకట్, సంజీవరావు, జయరాం, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుండుపోటుతో ఆకస్మిక మరణం చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయుకులు రేవిడి ఆనందరావు

## – కుటుంబ సభ్యులను పరామర్శించిన ధర్మశ్రీ



**అచ్చుతాపురం, డీసంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో పూడిమడక ఎస్సీ కాలనీ చెందిన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవిడి ఆనందరావు (53) నిన్న అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో, విశాఖపట్నంలో గల పినాకిల్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించారు ఆనందరావుకి, భార్య –ముగ్గురు ఆడపిల్లలు, పెద్ద కుమార్తెకు ఇటీవలే టీచర్ జాబ్ వచ్చింది. రెండవ కుమార్తె డిగ్రీ, 3వ కుమార్తె ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుంది. తండ్రి ఆకస్మాక మరణంతో కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోయింది. విస్యం తెలుసుకున్న ఎలమంచిలి నియోజకవర్గం వై ఎస్ ఆర్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పూడిమడక చివారు ఎస్సీ కాలనీలో గల వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా మీ కుటుంబానికి ఎటువంటి అవసరం వచ్చిన సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాసుపల్లి పద్మావతి శ్రీనివాసరావు వై ఎస్ ఆర్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు, కో ఆప్షన్ ఎంపీటీసీ చేపల శ్రీరాములు, ఉమ్మడి జగన్ (పూడిమడక వైస్సార్సీపీ యూత్ అధ్యక్షులు మేరుగు రాజేష్), కోవిరి మహేష్ , తదితరులు పాలుగోన్నారు.

# వయోజనులకు చదువు నేర్పేందుకే అక్షర ఆంధ్రా

## – ఎంపీపీ సూరిబాబు



**అనకాపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అక్షర ఆంధ్రా(ఉల్లాస్) కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్స్ కి పుస్తకాలు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ వయోజనులకు అక్షర ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా చదువు నేర్పించుటకు గాను ఈ సంవత్సరం అనకాపల్లి మండలానికి వెలుగు డిపార్ట్మెంట్ ద్వారా 2500 మంది మహిళలకి, ఎన్ఆర్ఈజీఎస్ డిపార్ట్మెంట్ ద్వారా 1000 ఉపాధి కూలీలు (మగ వారికి)కి మొత్తం 3500మందికి చదువు నేర్పించాలని ప్రతి 10 మంది అభ్యాసకులకు ఒక వాలంటీర్ టీచర్స్ (ఏ విధమైన పారితోషికం లేకుండా స్వచ్ఛందంగా) ను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందినవారికి పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశా జ్యోతి, ఏఓ రాము, అడల్ట్ ఎడ్యుకేషన్ ఏడీ చిన్ని కృష్ణ, Apm ఏపీఎం కొండమ్మ, ఏపీఓ స్వరూప హాజరయ్యారు.

# మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలుగా కర్రి పుష్ప



**దేవరాపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నాగయ్య పేట సర్పంచ్ కర్రి పుష్ప దేముళ్ళు నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పదవికి నన్ను నమ్మి పార్టీ పెద్దలు, మండల నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకట రమణ , రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రునాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరావు, జనరల్ సెక్రటరీ దొగ్గ దేముడు నాయుడు, మాడుగుల నియోజకవర్గం బీసీసెల్ అధ్యక్షులు కర్రి సింహాద్రి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ జనరల్ సెక్రటరీ శరఖాన సూర్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని, కార్యకర్తలను, నాయకులు కలుపుకుంటూ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని ఆమె స్పష్టం చేశారు.

# గ్రామీణ యువజన మందిరానికి లక్ష విరాళం



**మునగపాక, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామీణ యువజన మందిరానికి శాశ్వత నిధి కింద ఒక లక్ష రూపాయలు విరాళం అనకాపల్లి పార్లమెంట్ వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మంగళవారం కమిటీ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలకు, విజ్ఞానం, కళా రంగం ప్రోత్సహించడానికి తన వంతు సహాయంగా అందజేశానని, ఇప్పుడు పనిచేస్తున్న కమిటీ అందర్నీ కలుపుకుంటూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో యువజన మందిరం అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్, ఆడారి గంగ మహేష్, పెంటకోట స్వామి సత్యనారాయణ, ఆడారి అచ్చయ్య నాయుడు, సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఆడారి కాశి బాబు,స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్రరావు, ఆడారి లక్ష్మణరావు, ఆడారి రాంబాబు, మల్ల రామ జగన్నాథం,తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**పాయకరావుపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మంగళవారం పాయకరావుపేట పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది స్థానికంగా ఉండాలని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి. శ్రీనివాసరావు,సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. అప్పన్న,ఎస్. ఐ పురుషోత్తం,ఏ. ఎస్. ఐ నాయుడు బాబు,ఏ. ఎస్. ఐ గోవింద్, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక స్థాయి విద్యార్థుల అక్షరాస్యత సామర్థ్యం పై సర్వే



**రావికమతం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రాథమిక స్థాయి విద్యార్థుల అక్షరాస్యత సామర్థ్యం పై నిర్వహిస్తున్న సర్వే లో నూరు శాతం విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఎండిఓ మహేష్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం విద్యాశాఖ సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. జి ఎఫ్ ఎల్ ఎన్ పేరుతో ప్రాథమిక స్థాయి విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్, లెక్కలు లో సామర్థ్యంపై ప్రభుత్వం రూపొందించిన ఆన్లైన్ యాప్ లో పేర్కొన్న ప్రశ్నలకు ప్రతి విద్యార్థి నుంచి సమాధానాలను ఆన్లైన్ యాప్ లోనే నిక్షిప్తం చేయాలని సూచించారు. మండలంలో 60 పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న 1818 మంది విద్యార్థుల సామర్థ్యం ఆన్లైన్ యాప్ లో అప్లోడ్ చేయాలని కోరారు. ఈ సర్వేపై విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి 100 శాతం విద్యార్థులు పాల్గొనేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు దీని కోసం నియమించిన సచివాలయ సిబ్బంది సకాలంలో సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో ఎంఈఓ లింగమూర్తి, ఎంఈఓ2 బ్రహ్మాజీ డిప్యూటీ ఎం డి ఓ ఎం సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు

# కోరమాండల్ ఇంటర్నేషనల్ నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా మహిళా సాధికారతకు కృషి

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** భారతదేశంలో వ్యవసాయ పరిష్కారాలు అందించే అగ్రగామి సంస్థల్లో ఒకటైన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, తమ మహిళా సాధికారత, ఉపాధి కార్యక్రమంలో భాగంగా ఒక వేడుకను నిర్వహించింది. ఈ వేడుకలో, 21 మంది స్థానిక మహిళలు లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవింగ్‌లో శిక్షణ పొంది, లైసెన్స్ సాధించినందుకు వారి విజయాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అమీర్ అల్వి, వైస్ ప్రెసిడెంట్ & హెడ్ మ్యానుఫ్యాక్చరింగ్, విశాఖపట్నం ఎం. జ్ఞానసుందరం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు హెచ్ఆర్ బృందం, కోరమాండల్ లేడీస్ అసోసియేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు. ముఖ్య అతిథులు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేసి, వారి కృషిని, పట్టుదలను అభినందించారు. ఈ కార్యక్రమం ముఖ్యమైన ఫలితం, 15 మంది మహిళలకు ఫెమిరైడ్స్ సంస్థలో ఉద్యోగాలు లభించడం. దీని ద్వారా వారు ఆర్థిక స్వాతంత్ర్యం వైపు తమ ప్రయాణాన్ని మొదలుపెడతారు. ఈ విజయం ఆ మహిళల జీవితాల్లో ఒక మలుపు మాత్రమే కాదు, కోరమాండల్ తమ ప్రాంతాల్లో సుస్థిర జీవనోపాధి అవకాశాలను పెంచడానికి కట్టుబడి ఉందని కూడా స్పష్టం చేస్తుంది. ఈ సందర్భంగా కోరమాండల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అమీర్ అల్వి మాట్లాడుతూ, “మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించాలనే మా సంకల్పాన్ని ఈ కార్యక్రమం తెలియజేస్తోంది. వారికి ఉద్యోగానికి పనికొచ్చే నైపుణ్యాలు నేర్పి, మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా, మేము సేవలు అందిస్తున్న ప్రాంతాల్లో దీర్ఘకాలిక మార్పు, స్థిరత్వాన్ని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం” అని అన్నారు.



# అభివృద్ధికి అధికారులు సమగ్రమైన ప్రణాళికలు రూపొందించి, సమిష్టిగా కృషి చేయాలి

- జిల్లాలోపరిశ్రమ ఏర్పాటుకు ప్రాణాళికలు సిద్ధం చేయండి
- మెగా టీచర్స్ పేరెంట్స్ ఘనంగా నిర్వహించాలి
- విద్యలో వంద రోజులు యాక్షన్ ప్లాను రూపొందించలన్నారు

: జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** జిల్లాలో, మండల స్థాయిలోచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా రూపకల్పన చేయాలని, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పరిశ్రమలు , మైన్స్ అండ్ జియాలజి, పౌరసరఫరాలు , గృహ నిర్మాణం, సంక్షేమం, విద్యా శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఖనిజాల లభ్యత పై మండలాల వారీగా సమగ్ర సమాచారం తయారు చేయాలనీ , క్వారీల నిర్వహణలో ఆ ప్రాంత స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలని, సమస్యలు ఉన్న చోట గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయంతో సమస్య అధిగమించే ప్రణాళికలు రూపొందించాలనీ, క్వారీల నుండి వెలువడే కాలుష్య సమస్యను అధిగమించడానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో సమన్వయం చేసుకోని ఎంప్లాయిమెంట్, ఆదాయము జనరేట్ చేసుకునే విధంగా చూడాలన్నారు . కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా మండలాల వారీగా ఔత్సాహికులైన యువతకు వర్క్ షాప్ లను నిర్వహించి పరిశ్రమలు పెట్టే విధముగా ప్రోత్సహించాలన్నారు. గిరిజన ఉత్పత్తులైన కాఫీ, మిరియాలు, పసుపు, చిరుధాన్యాలు, అల్లం, చింతపండు మొదలగు సేంద్రియ ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ప్రతి మండలానికి ఒక డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ని మండల ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ గా నియమించడం జరుగుతుందని వారి ద్వారా ప్రతి మండలంలోని ఐదు నుండి పది ఇండస్ట్రియల్ యూనిట్స్ ని ఏర్పాటు చేసే విధముగా ఔత్సాహికులను గుర్తించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసే విధముగా ప్రోత్సాహించాలన్నారు. జిల్లా లో ఎంఎస్ఎం ఈ పరిశ్రమల అభివృద్ధికి మూడు ఐటిడిఏ పరిధిలోని మండల అభివృద్ధి అధికారులుతో , డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కి ప్రత్యేకమైన శిక్షణా శిబిరాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో రేషన్ పంపిణీ లబ్ధిదారులందరికీ శతశాతం పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సంబంధించి ప్యాడీ ప్రో క్యూర్ మెంట్ సెంటర్ లలో సిబ్బందికి నియమించి ధాన్యం సేకరణ చేపట్టడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చెయ్యాలి. ధాన్యం సేకరణ చేపట్టిన తరువాత ఆన్లైన్ ద్వారా రైతు ఖాతాలో అమౌంట్ జమ చేయాలన్నారు . జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు లక్షల గోనె సంచులు అందు బాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో నిర్మితమవుతున్న పి ఎం ఈ వై జన్ దన్, గృహాలను త్వరతగతిన పూర్తిచేయాలనీ, ప్రతి గృహానికి ఖచ్చితంగా మరుగు దొడ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఉగాది నాటికి గృహప్రవేశాలు జరగాలన్నారు. ప్రతి వారం గృహాల నిర్మాణాలకు సంబంధించి ప్రగతి నివేదికలు తయారుచేసి జిల్లా అధికార యంత్రంగానికి అందించాలన్నారు. జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు సమగ్ర ప్రణాళికలు జిల్లా విద్యాశాఖ అధికారులు తయారు చేయాలన్నారు. డిసెంబర్ 6 నుండి 100 రోజుల యాక్షన్ ప్లాన్ తయారుచేసి అమలు జరిగే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు చదువులో మెరుగ్గా రాణించడానికి అవసరమైనటువంటి పరీక్షలు నిర్వహించి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. మెగా టీచర్స్ పేరెంట్ మీటింగులో ఈ విషయమై సమగ్రంగా చర్చించి, తల్లిదండ్రులకు విద్యార్థులకు తెలియజేయాలన్నారు. రెండు రోజుల వ్యవధి ఉన్నందున మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి వచ్చేటువంటి అలసత్వం చేయకుండా, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, అతిథులు ఎవరెవరు ఏయే ప్రాంతాల్లో పాల్గొంటారో ముందుగానే ప్రణాళిక తయారు చేసుకోని, ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎవరికీ ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐ.టి.డి.ఏ. పి.ఓ. తిరుమాన శ్రీపూజ, రంపచోడవరం ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. ప్రసాద్ , జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వి రమణారావు, జిల్లా సహకార శాఖ అధికారి కృష్ణం రాజు, మండల ప్రత్యేక అధికారులు, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## గట్కా క్రీడలో నరసన్నపేట విద్యార్థుల ప్రతిభ



**నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ గట్కా చాంపియన్షిప్ లో 28 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. కర్నూల్లో జరిగిన ఈ పోటీలలో 12 జిల్లాల నుంచి గట్కా క్రీడాకారుల హాజరయ్యారు. శ్రీకాకుళం జిల్లా సత్యవరం ఉన్నత పాఠశాలకు చెందిన 28 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించి తమ సత్తా చాటారు. ఈ 28 మందిలో 15 మందిని జాతీయస్థాయి పోటీలకు స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ సొసైటీ సభ్యులు ఎంపిక చేశారు. వచ్చేనెల పంజాబ్లోని లుతియానాలో, చతిస్గడ్ లోని రాయిపూర్ ప్రాంతంలో జాతీయ స్థాయి గట్కా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో నర్సన్నపేటకు చెందిన పదిమంది విద్యార్థులు పాల్గొంటున్నారని పిడి జ్యోతి రాణి తెలియజేశారు. శ్రీకాకుళం స్కూల్ గేమ్స్ సెక్రెటరీ బీవీ రమణ, స్వాతి ఆధ్వర్యంలో ఈ పోటీలలో పాల్గొనడం జరిగినట్లు పిడి తెలియజేశారు. నరసన్నపేటకు చెందిన విద్యార్థులు కోచ్ బొమ్మాలి ఖగేశ్వరరావు, సూరపు సురేష్ కుమార్, హర్షవర్ధన్ వద్ద శిక్షణ పొందుతున్నారు. గత కొద్దిరోజులుగా వీరు అందించిన శిక్షణతో నరసన్నపేట సత్యవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభను కనబరుస్తున్నారు. విద్యార్థులను సత్యవరం ఉన్నత పాఠశాల పిడి జ్యోతి రాణి, శ్రీకాకుళం పీడీ ఎన్ పార్వతి, నరసన్నపేట పిడి గణపతి రావు విద్యార్థులను అభినందించారు. మంగళవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ్ కుమార్,లయన్స్ ప్రతినిధులు రమణ సాహూ,రంగనాథ్ విద్యార్థులను అభినందించారు. ఇంకా ఉన్నత శిఖరాల చేరుకోవాలని ఆకాంక్షించారు

## మంచి మనిషి త్రిపురనేని సంతాప సభలో ఎమ్మెలే



**నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మంచి మనిషి త్రిపురనేని నరసన్నపేట పట్టణంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మాజీ సర్పంచ్ పుచ్చల విశ్వేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన త్రిపురాన వెంకట్రావు సంతాప సభలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకట్రావు ఓ కార్యకర్తలా కాకుండా ప్రతి ఒక్క రాజకీయ నాయకుడితో మమేకమై ప్రతి ఒక్క అంశాన్ని ఆచరించాలని పార్టీపై ఎనలేని గౌరవం ప్రతిష్టలు తెచ్చారని తెలిపారు. అదే విధంగా నరసన్నపేటలో పార్టీని బలోపేతం చేయడానికి అన్ని విధాలుగా వెంకట్రావు కృషి చేశారని తెలిపారు. అతను మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని,వెంకట్రావు కుటుంబ సభ్యులను అన్నివేళలా తోడుగా ఉంటానని తెలిపారు. వెంకట్రావు రాజకీయ నాయకులతో కాకుండా సామాన్య ప్రజలతో సౌమ్యంగా, ఆత్మీయంగా మాట్లాడేవారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. వెంకట్రావు మిత్ర బృందం సభ్యులు పాల్గొని జ్ఞాపకాలు మధుర స్మృతులు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంకట్రావు మిత్రబృందం, వారి కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంకేతికతతో ఉజ్వల భవిత

- పద్మావతిలో కంప్యూటర్ లిటరసీ డే



**నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** పద్మావతి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా కంప్యూటర్ లిటరసీ డే నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ? నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు అత్యున్నత ఉద్యోగావకాశాలను పొందగలరని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి డిజిటల్ ప్రపంచంలో సమాన అవకాశాలు కల్పించి, వారిని ఆధునిక యుగానికి సన్నద్ధం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ అధ్యాపకులు జి అశ్విని, జీ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**సరుబుజ్జిలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** పేదలకు ఆర్థికపరంగా సహాయం చేసేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మండలం సైలాడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దివంజి పేట గ్రామానికి చెందిన జోగి ఉపేంద్రరావు కుటుంబానికి రూ. 24,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం పంపిణీ చేశారు. వైద్య పరంగా చాలా కుటుంబాలకు ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసా కల్పిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఎన్నో కుటుంబాలకు వైద్య ఖర్చుల కోసం విడతల వారీగా పంపిణీ చేసినట్లు తెలియజేశారు. పేదల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, మాజీ సర్పంచ్ జోగి చంద్రశేఖర్, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కొణతాల రామకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి



**మునగపాక, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని, కోరుతూ నాగులపల్లి కొణతాల అభిమానులు విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి మెట్ల మార్గం గుండా మొక్కుకుంటూ అమ్మవారిని దర్శించుకున్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆశీస్సులతో విస్తరించబోయే మంత్రివర్గంలో కొణతాల రామకృష్ణకు చోటు కల్పించాలని కోరారు, రైతు బాంధవుడు, నల్ల బెల్లం సమస్య తీర్చిన ఉద్యమకారుడు, మాజీ మంత్రి , అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణకు మంత్రి పదవి వరించాలని అమ్మవారని మొక్కుకున్నారు, ఈ కార్యక్రమంలో పోలమర శెట్టి మురళి నూకాలయ్య, మైలపల్లి పోతురాజు, కర్రీ గౌరి నాయుడు, బత్తుల జగదీష్,తదితరులు పాల్గొన్నారు

## తామరబ్బ యుపి స్కూల్ కు టీచర్లు కొరతను భర్తీ చేయాలి



**దేవరాపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బ యుపి స్కూల్ కు అదనంగా ఉపాధ్యాయులను నియ మించాలని డిఈఓ అప్పారావు నాయుడును సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న కోరారు. మంగళవారం ఆయన దేవరాపల్లి పర్యటనకు వచ్చినపుడు వెంకన్న స్కూల్ సమస్యను వివరించారు. దేవరాపల్లి మండలం తామరబ్బ పంచాయతీ యుపి స్కూల్ ను పరి శీలించి పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు కూడా తెలియ జేసామని అన్నారు. ఈ స్కూల్ లో 52 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారని, వీరు అందరూ ఆదివాసీ గిరిజన తెగలకు చేందిన వారు అత్యధికంగా ఉన్నారని అన్నారు. ఇద్దరు టిచర్లు 18 క్లాసులు చెబు తున్నారని, దీని వలన గిరిజన విద్యార్థిని విద్యార్థులు తీవ్ర మైన ఇబ్బందులు పడుతూ చదువులకు దూరం అవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గిరిజన విద్యార్దిని విద్యార్థులు సమస్యలు దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు సమస్య పరిష్కారం చేయాలి డిఈఓ ను కోరారు.

## వైజాగ్ మారథాన్ 2025 అధికారిక హైడ్రేషన్ భాగస్వామిగా టాటా కాపర్ ప్లస్ పవర్స్

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** వైజాగ్ మారథాన్ 2025కి అధికారిక హైడ్రేషన్ పార్టనర్‌గా టాటా కాపర్ ప్లస్ ప్రకటించబడింది. అసోసియేషన్‌తో, భారతదేశం యొక్క అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక పర్యావరణ వ్యవస్థలో ఈ బ్రాండ్ తన ఉనికిని బలోపేతం చేస్తుంది. అసోసియేషన్ గురించి మాట్లాడుతూ, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఆర్ టి డి బిజినెస్ ప్రెసిడెంట్ & హెడ్ పార్థ బిశ్వాస్ మాట్లాడుతూ, “భారతదేశం యొక్క నడుస్తున్న సంస్కృతి పెరుగుతూనే ఉంది, చురుకైన జీవనశైలి, క్రమశిక్షణ మరియు శ్రేయస్సును ఎంచుకునే కమ్యూనిటీలకు మద్దతు ఇచ్చే స్పష్టమైన అవకాశాన్ని మేము చూస్తున్నాము మరియు వైజాగ్ మారథాన్‌తో టాటా కాపర్ ప్లస్ యొక్క అనుబంధాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. బ్రాండ్ ‘టాటా కాపర్ ప్లస్ ఖుద్ సే ఆగే’ అనే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను కూడా పరిచయం చేసింది, ఇది శక్తి, గ్రిట్ మరియు పునరాగమనం యొక్క అద్భుతమైన రన్నర్ కథలను జరుపుకునే ఒక డిజిటల్ ప్లాట్‌ఫారమ్, ఇది నిజంగా భారతీయ స్థితిస్థాపకతను ప్రతిబింబిస్తుందని చెప్పారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రోస్టర్ పద్దతిలో భర్తీ చేయాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకన్న డిమాండ్**



**దేవరాపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఈస్టు పవర్ డిస్టుబ్యూసన్ కంపెనీలో (ఏపీఈపీడీసీఎల్ ) ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను రోస్టర్ పద్దతిలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా భర్తీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నర్సీపట్నం డివిజన్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఈపీడీసీఎల్) పరిధిలో ఇప్పటికే ఖాళీగా ఉన్న కొత్తగా 33/11 కెవి సబ్ స్టేషన్లలో ఖాళీలను భర్తీకై నిబంధనల ప్రకారం ఎటువంటి అవక తవకలకు అవకాశం లేకుండా ఎస్సి, ఎస్టీ బ్లాక్ లాగ్ పోస్టులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి భర్తీ చేయాలని కోరారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యేలు అధికార కూటమి పార్టీ నాయకులు ఉద్యోగాలను అమ్మకాలకు పెట్టారని దీని వలన దళితులు, గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈపీడీసీఎల్ పరిధిలో ఇప్పటికే ఖాళీగా ఉన్న కొత్తగా నిర్మాణం చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ లో ఖాళీలను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో భర్తీకై నిబంధనలకు అనుగుణంగా అధికారులు చేపట్టడం లేదన్నారు. ఇప్పటికైనా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే రూపొందించిన నిబంధనల ప్రకారం పత్రికల ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తులు స్వీకరణ, ఖాళీలు వివరాలు ప్రకారం ఎస్సీ, ఎస్టీ బీసీ ఇతర రిజర్వేషన్లు ఎంపిక, రోస్టర్ విధానం అమలు, మెరిట్ లిస్ట్ ఆధారంగా అభ్యర్థులు ఎంపిక పారదర్శకంగా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు కాంట్రాక్టర్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎటువంటి అవతవకులు జరగకుండా ఎంపికైన అభ్యర్థులకు టెండర్ స్పెసిఫికేషన్స్ ప్రకారం వేతనాలు అమలు,ఇతర సౌకర్యాలు కల్పించాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**నర్సీపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలోని పెద్దబొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర సొంత నిధులతో స్టడీ మెటీరియల్ ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, విద్యార్థుల ఉన్నతి కోసం జనసేన చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి మంచి స్థాయికి చేరుకోవాలనే దృష్టితో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ లభిస్తే వారు పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, అలివేలు మంగ, వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ వాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక మంత్రిత్వ శాఖ మరియు మాస్టర్ కార్డ్ అవగాహన ఒప్పందం

**- ప్రయాణికులకు ప్రైస్ లిస్ట్ డాట్ కామ్ ద్వారా సేవలు**

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు ప్రీమియం గమ్యస్థానంగా భారతదేశం పట్ల ఆకర్షణను వృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ, మాస్టర్ కార్డ్ రెండేళ్ల అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలోని గొప్ప సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సహజ, పాక సంపదలను హైలైట్ చేసేందుకు మాస్టర్ కార్డ్ ప్రఖ్యాత ప్రైస్‌లెస్ౕ ప్రోగ్రామ్‌తో సహా గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రభావితం చేస్తుంది. విభిన్న అవసరాలున్న



ప్రయాణికుల కోసం సంయుక్తంగా మార్కెటింగ్ క్యాంపెయిన్‌ను అమలు చేస్తూ, సురక్షితమైన, బాధ్యతాయుతమైన డిజిటల్ చెల్లింపు పద్ధతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ వాటాదారులను కలుపుకుని వెళ్లడం ద్వారా ఇది పర్యాటక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. గోవాతో ప్రారంభించి ప్రైస్ లెస్ డాట్ కామ్ వారణాసిలో అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్భాగాలలో అరుదైన అనుభవాలను అందుబాటులోకి తీసుకువస్తుండగా, భవిష్యత్తులో ఈ జాబితాలో మరిన్ని ప్రాంతాలు చేరనున్నాయి.

## డిఎస్‌డబ్ల్యూఓ శ్రీ బి రామానందం అచ్చుతాపురం సమీకృతవసు గృహంలో రాత్రి బస చేశారు



**అచ్చుతాపురం, డీసంబర్ 2, మేజర్‌న్యూస్:** నకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి డి ఎస్ డబ్ల్యూ ఓ శ్రీ బి రామానందం అచ్చుతాపురం సమీకృతవస్తు గృహంలో రాత్రి బస చేశారు. నిన్న సాయంత్రం 6:30 గంటలకు వసతి గృహాన్ని చేరుకొని వసతి గృహ నిర్వహణను విద్యార్థుల కు సమకూర్చే సౌకర్యాలను పరిశీలించారు. రాత్రి వసతిగృహం లోనే బస చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసి రాత్రి వారితోనే పడుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల ప్రతిభాపాటవాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రాబోయే పబ్లిక్ పరీక్షలలో సతశాతం ఉత్తీర్ణత సాధించాలని పిల్లలకు చెప్పారు. విద్యార్థులకు కల్పించే ఇతర సౌకర్యాలు భోజన వసతులు పరిశీలించారు. మరునాటి ఉదయం లేచి విద్యార్థులతో కలిసి ఫలహారం తీసుకొని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. హెచ్ డబ్ల్యు మరియు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకూడదని చెప్పారు. సంక్షేమాధికారి వసతి గృహం లోనే ఉంటూ విద్యార్థుల విద్యా పురోభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.

## గోకివాడ నుండి కాలినడకన ఇంద్రకీలాద్రికి



**అచ్యుతాపురం, డీసంబర్ 2, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం గోకవాడ గ్రామానికి చెందిన జనపరెడ్డి శ్రీనివాసరావు మంగళవారం కాలినడకన ఇంద్రకీలాద్రికి బయలుదేరారు. గురు భవాని రామకృష్ణ రాజు భవాని ఆధ్వర్యంలో కార్తీక మాసంలో మాలవేసిన శ్రీను భవాని 41 రోజులపాటు నిష్ఠగా పూజలు చేసి అమ్మవారికి ఇరుముడి కట్టుకొని సోమవారం గురుభవానిల ఆధ్వర్యంలో పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురు భవానీలు లక్ష్మణ భవాని,ఉమా, చిక్కాల లచ్చ, గోకివాడ దేవి తల్లి, భవాని భక్తులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో టిడిపి బలోపేతానికి కృషి చేయండి



**సరుబుజ్జిలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ మండలాల టిడిపి పార్టీ అధ్యక్షుల కోసం నిర్వహిస్తున్న నాయకత్వ శిక్షణ కార్యక్రమానికి మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై, పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం, నాయకత్వ లక్షణాల అభివృద్ధి, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాల విస్తరణపై పాల్గొన్న మండల అధ్యక్షులకు విలువైన సూచనలు అందించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ%-%అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లే విధానంపై కూడా ఆయన ప్రత్యేక శిక్షణను అందించారు.తన రాజకీయ అనుభవాలను పాఠాల రూపంలో వివరించిన ఆయన బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి నాయకుడి బాధ్యతను స్పష్టంగా వివరించారు. ప్రజలతో నిత్యం అనుసంధానం, సమస్యలపై వేగవంతమైన స్పందన, పార్టీ సిద్ధాంతాల ప్రచారం ఈ అంశాలు సంస్థ బలోపేతానికి కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**- క్వాంటం కంప్యూటింగ్ పై విద్యార్థులు దృష్టి సారించాలి**

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పెద్దాడ లత**

**నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ పొల్యూషన్ కంట్రోల్ డే ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని, గాలి నీటి కాలుష్యాలను అవగాహనతో తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. చెట్లను పెంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పెట్రోల్ డీజిల్ ఉపయోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని నిరోధించవచ్చునని ప్రిన్సిపల్ పెద్దాడ లత అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్వాంటం టెక్నాలజీ పై అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్వాంటం కంప్యూటర్,కమ్యూనికేషన్ భవిష్యత్తు పూర్తిగా మార్చివేస్తుందని, విద్యార్థులు ఈ నూతన సాంకేతిక క్వాంటం టెక్నాలజీ పై దృష్టి సారించాలని సూచించారు. పి పి టి ప్రజెంటేషన్ తో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు త్రినాధరావు, ఢిల్లేశ్వరరావు, శ్రీవిద్య, పవిత్ర, గిరీష్, వాసుదేవరావు, పాల్గొన్నారు.

## నలపై ఐదు ఏళ్ల తర్వాత భామినికి ముఖ్యమంత్రి

**కొత్తూరు, డిశంబర్ 02, మేజర్‌న్యూస్:** నలపై ఐదు సంవత్సరాల తర్వాత ఒకప్పుడు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా,ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలానికి ఐదవ తేదిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్నారు. భామిని మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేస్తున్న మెగా పేరెంట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులు తో మాట్లాడనున్నారు. ఒడిశా - ఆంధ్రప్రదేశ్ సరిహద్దు లో ఉన్న భామిని మండలానికి 1962 లో నేరేడు బ్యారేజ్ శంఖు స్థాపన కు అప్పటి ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య వచ్చారు. ఆ తర్వాత 1980 సెప్టెంబర్లో వంశధార నదికి భారీ ఎత్తున వరదలు రావడం తో పెద్ద ఎత్తున ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లింది. అదే సమయంలో ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన టి అంజయ్య,భామిని మండలంలో తీవ్రంగా నష్టపోయిన వరద బాధిత గ్రామం తాలాడ ను సందర్శించి బాధితులను పరామర్శించారు. ఆ తర్వాత 45 ఏండ్లు అయినా ఏ ఒక్క ముఖ్యమంత్రి భామిని మండలం రాలేదు. 45 ఏండ్లు చరిత్ర ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరగ రాస్తున్నారు. 45 ఏండ్లు తర్వాత మూడవ ముఖ్యమంత్రి గా భామిని మండలం వస్తున్నారు. 45 సంవత్సరాల తర్వాత ఒడిశా ఆంధ్ర సరిహద్దు లో మారుమూల మండలానికి రావడం తో గ్రామస్థాయి నుండి మండల స్థాయి తెలుగుదేశం నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గల ప్రధాన సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లాలని నేతలు భావిస్తున్నారు. ముఖ్యంగా పారిశ్రామికంగా అభివృద్ధి చర్యలు కోసం విజ్ఞప్తి చేయనున్నారు. ఇదిలా ఉండగా నేరడి బ్యారేజి రెండవ దశ విషయం ఆయన దృష్టికి దేశం నేతలు తీసుకొని వెళ్ళానున్నారు.

## జిల్లా స్థాయికి జలుమూరు ఉపాధ్యాయులు



**జలుమూరు, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండల స్థాయిలో కరవంజి పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల ఆటలు పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు క్రికెట్లో 17 మందిని, ఉపాధ్యాయినీలు త్రో బాలు కు 12 మంది మంగళవారము ఎంపికైనట్లు జిల్లాస్థాయిలో డిసెంబర్ 12న జరగబోయే పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆటల్లో ప్రాక్టీస్ విషయంలో కూడా మహిళలు రాణించారని పలువురు అంటున్నారు. ఈ నిర్వహణలో మండల విద్యాశాఖ అధికారులు బ మ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు, ప్రిన్సిపాల్ శివకుమార్, పీడీలు వినోద్ కుమార్, డి హరికృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తాం

**- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**టెక్కలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక జై కృష్ణాపురం గ్రామంలో ఉన్న దాలి చెరువు ముంపు వలన సుమారు 100 ఎకరాల పంట పొలాలు ముంపుకు గురై దెబ్బతింటున్నాయని బిజెపి నాయకులు దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. అయితే ఇటీవల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జి ఆ గ్రామాన్ని పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమస్యపై బిజెపి నాయకులు బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జై కృష్ణాపురం రైతుల సమస్యల గురించి తెలిపారు. వర్షాలు, తుఫాన్ ప్రభావాలు వచ్చే సమయాలలో దాలిచెరువు వలన ఎప్పుడు ఎలాంటి ముంపు వస్తుందో తెలియక రైతులు భయాందోళన చెందుతున్నారని వివరించారు. వెంటనే మంత్రి అచ్చన్న సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రైతు సమస్యలపై పరిశీలించి, సమగ్ర నివేదిక వెంటనే తనకు తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమస్యపై త్వరలోనే పరిశీలించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, బీజేపీ యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరి నరేంద్ర చక్రవర్తి, టెక్కలి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ సభ్యుడు జర్జాన రాంజీ,ధూపాన రాజ్ కుమార్ రెడ్డి, మరియు రైతులు తమ్మినేని ఆనందరావు, కణితి ఇందిరమ్మ, బమ్మిడి నాగమ్మ, పేడాడ వనజాక్షి, గురువెల్లి చిలకమ్మా, మెట్ట సీతమ్మ, బమ్మిడి సోమేశ్వరరావు, పేడాడ లచ్చయ్య, బెండి బాబురావు, వీరఘట్టపు పాల్గుణరావు, కణితి మల్లేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జలుమూరులో రైతులకు అవగాహన సదస్సు

**: డి ఏ ఓ**



**జలుమూరు, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని డిఇఓ త్రినాథ్ స్వామి వర్షాలుప్రభావం వలన రైతులు వరికుప్పలు తడిసిపోకుండా తార్పర్లు వేసే విధానం పై అవగాహన కల్పించారు. కల్లాలలో ధాన్యము తడిసిపోకుండా టార్పర్లు వేసే విధానము పై అవగాహన కల్పించారు. చల్లవానిపేట రైస్ మిల్లును తనిఖీలు చేయగా నాణ్యత ప్రమాణాలుకు లోబడి రైతుల వద్ద ధాన్యము కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణముగా ఉన్నట్లు డీఈవో త్రినాథ్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లవానిపేట పిఏసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, ఏవో రవికుమార్, రైతులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఐఎం విశాఖపట్నంతో ఐఎస్‌ఎఫ్‌బీ భాగస్వామ్యం

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:**ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం (ఐఐఎం విశాఖపట్నం), ఇమార్టికస్ లెర్నింగ్ స్థాపించిన ఇమార్టికస్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ & బిజినెస్ (ఐఎస్‌ఎఫ్‌బీ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఐఐఎం విశాఖపట్నం క్యాంపస్‌లో నిర్వహించనున్న నిర్మాణాత్మక విద్యా ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌లలో పాల్గొనడానికి అవకాశం కలుగుతుంది. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఐదు రోజుల అకడమిక్ ఇమర్షన్‌కు హాజరవుతారు. ఈ సమయంలో ఐఐఎం విశాఖపట్నం ఫ్యాకల్టీ నేరుగా బోధించే ప్రధాన కాన్సెప్ట్‌లను అభ్యసిస్తారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు మూడు రోజుల ఆన్-క్యాంపస్ ఇమర్షన్‌కు హాజరవుతారు. అదనంగా ఐఐఎం విశాఖపట్నం ఫ్యాకల్టీ అందించే 126 గంటల అకడమిక్ డెలివరీలో పాల్గొంటారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇమర్షన్ ట్రాక్‌ను విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఐఐఎం విశాఖపట్నం నుంచి ఎగ్జిక్యూటివ్ అలుమ్నీ స్టేటస్ కూడా లభిస్తుంది. ఈ ప్రోగ్రామ్‌లు విద్యార్థులకు ఐఐఎం వాతావరణం, బోధన విధానం, అకడమిక్ కల్చర్‌ను అర్థవంతంగా అనుభవించే అవకాశం కల్పించడం ద్వారా వారి విద్యా ప్రయాణాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లనుంది. ఈ సందర్భంగా ఐఎస్‌ఎఫ్‌బీ సీఈఓ జోయ్ పరేఖ్ మాట్లాడుతూ ఐఐఎం విశాఖపట్నంతో ఈ సహకారం ద్వారా విద్యార్థులకు వారి విద్యా ప్రయాణం ప్రారంభ దశలోనే ప్రపంచ స్థాయి అకడమిక్ వాతావరణాన్ని అందించాలన్న మా నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. ఐఎస్‌ఎఫ్‌బీలో తరగతి గదిలో నేర్చుకునే విద్య, వాస్తవ ప్రపంచ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించనుందన్నారు. ఐఐఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఇమర్షన్ కార్యక్రమాలు విద్యార్థులకు ఆధునిక ఫైనాన్స్, బిజినెస్ రంగాల్లో మెరుగ్గా రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తాయన్నారు. జాతీయ ప్రాధాన్యత కలిగిన ఇలాంటి సంస్థతో కలిసి పని చేయడం ద్వారా భారతదేశం తదుపరి తరం నిపుణుల రూపకల్పనలో భాగస్వాములు కావడం గర్వంగా ఉందన్నారు.

# ఏపీ ఓపెన్ స్కూల్లో చేరడానికి మరో అవకాశం

**- డిసెంబర్ 6 వరకు తత్కాల్ ద్వారా ప్రవేశాలు**

**- జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు**



**అనకాపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీ ఓపెన్ స్కూల్) ద్వారా 2025 - 26 విద్యా సంవత్సరానికి నేరుగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరడానికి తత్కాల్ ద్వారా ప్రభుత్వం మరో అవకాశాన్ని ఇచ్చిందని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నేరుగా 10వ తరగతి లోనికి, పది ఉత్తీర్ణత పొందిన వారు నేరుగా ఇంటర్మీడియట్ లోకి డిసెంబర్ 6వ తేదీ లోగా తత్కాల్ ద్వారా చేరవచ్చున్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జిల్లాలో ఉన్న అధ్యయన కేంద్రాల ద్వారా 6వ తేదీ లోగా నమోదు కావాలన్నారు. ఇప్పుడున్న ఫీజులతో పాటు ప్రతీ విద్యార్థి అదనంగా 600 రూపాయలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జిల్లాలో ఉన్న అధ్యయన కేంద్రాలు, అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలన్నారు. అలాగే పూర్తి సమాచారానికి ఓపెన్ స్కూల్స్ జిల్లా ఇంచార్జ్ పెనుమత్స కృష్ణంరాజు, ఫోన్ నెంబర్: 8008902915 లో సంప్రదించవచ్చున్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో డిప్యూటీ డీఈవో పొన్నాడ అప్పారావు, పరీక్షలు విభాగం సహాయ సంచాలకులు ఏ. శ్రీధర్ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు రామలింగేశ్వర రావు పార్వతి, సిసి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రాంకీ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలోమంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల తో అనకాపల్లి నియోజకవర్గ, అనకాపల్లి పట్టణం 80, 81, 82, 83, వార్డుల 6 గురికి, అనకాపల్లి మండలం నుంచి 6 గురికి, మొత్తం 12 మంది లబ్ధిదారులకు గాను 3,78,820/- రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీష్ మరియు జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ మాట్లాడుతూ ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు, ఖరీదైన వైద్యం పొందలేని రోగులకు కొండంత అండగా, అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 16 నెలలకాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సహాయం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాంకీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణం వివిధ వార్డుల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తట్టబంద జంక్షన్ లో ఆర్ అండ్ బి రహదారి ఆక్రమణలు తొలగింపు



**రావికమతం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** రావికమతం మండలం తట్టబంద జంక్షన్ లో ఆర్ అండ్ బి రహదారి ఆక్రమణలను మంగళవారం తొలగించారు.. జంక్షన్ లో రోడ్డు విస్తరణకు దుకాణాలు అడ్డంకి గా ఉన్నాయని ఆర్ అండ్ బి అధికారులు తాసిల్దార్ దృష్టికి తీసుకొచ్చారు ఈ మేరకు .రెండు శాఖల అధికారులు ఆర్ అండ్ బి స్థలాన్ని మార్కింగ్ చేశారు దీనిలో. ఆరుగురు వ్యక్తులు ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు దుకాణాలు నిర్మించుకున్నారని గుర్తించారు. స్వచ్ఛందంగా ఈ ఆక్రమణలు తొలగించాలని సంబంధిత యజమానులకు లిఖిత పూర్వకంగా తెలియజేశారు. దీంతో ఆక్రమణదారులు కోర్టు మెట్లు ఎక్కారు. రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు మరొకసారి సర్వే చేసి ప్రభుత్వ స్థలం ఆక్రమించినట్లయితే తొలగించాలని తీర్పు వచ్చింది. ఈ తీర్పును తెలియజేస్తూ ఆర్ అండ్ బి స్థలములో నిర్మించుకున్న ఇళ్లకు దుకాణాలుకు దస్తావేజులు , అనుమతులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మరొకసారి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. లేనియెడల స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులు కోరారు. ఈ నోటిస్ కు స్పందించకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో తాసిల్దార్ అంబేద్కర్, ఎస్సై రఘు వర్మ ల సమక్షంలో ఆర్ అండ్ బి అధికారులు ఆక్రమణలు తొలగించారు.. గత కొన్ని ఏళ్లుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న తమ శాశ్వత కట్టడాలును అర్ధంతరంగా కూల్చేయడంపై ఆక్రమణదారులు కన్నీరు మున్ని రయ్యారు.

# జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తపెంట మాజీ సర్పంచ్



**దేవరాపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని దేవరాపల్లి మండలం కొత్తపెంట గ్రామం మాజీ సర్పంచ్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు రోంగలి శంకరరావు, తన కుమారుడు ఎన్నారై(ప్రవాస భారతీయుడు) ఆర్గనైజింగ్ మెంబర్ రోంగలి కిరణ్ సాయి ప్రసన్న నాయుడు మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మాజీ సీఎం జగన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయంపై మాజీ సర్పంచ్ శంకరరావు మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి ప్రవాస భారతీయులుగా విదేశాల్లో ఉన్న వారిని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని తల్లిదండ్రులతో సహా ఎన్ఆర్ఐలు కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగన్ మాడుగుల నియోజకవర్గ పరిస్థితులను అడిగారని ఆయన తెలిపారు.పార్టీ అధినేతను కలవడం ఆనందంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సిబ్బంది సంఘ ఎన్నికలు



**రావికమతం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్ మినిస్టర్ సిబ్బంది రావికమతంయూనిట్ ఎన్నికలు బుధవారం నిర్వహిస్తున్నామని ఎండిఓ మహేష్ తెలిపారు. మండల పరిషత్ లో మధ్యాహ్నం నిర్వహించనున్న ఈ ఎన్నికలకు రావికమతం బుచ్చయ్యపేట మండలాల మండల పరిషత్ మినిస్ట్రీయల్ సిబ్బందితోపాటు జిల్లా పరిషత్ హైస్కూల్లో సిబ్బంది కూడా విధిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఎన్నికలకు సంఘ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సిహెచ్. సింహాచలం హాజరుకానున్నరని ఆయన తెలిపారు.

# గ్రామస్థాయి నుంచి యాదవ సంఘాన్ని బలోపేతం చేద్దాం

**- అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్నికాన బాబురావు**



**వి మాడుగుల, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం లో మాడుగుల నియోజవర్గ యాదవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ముల్లి సన్నీ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ యాదవ సంఘం ఆత్మీయ సమావేశం సందర్భంగా అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు బర్నికాన బాబురావు మాట్లాడుతూ సంఘానికి దశా దిశా నిర్దేశం గ్రామీణ స్థాయి నుంచి యాదవ సంఘం బలోపేతం చేసి మరింత అభివృద్ధి దిశలో ప్రయాణం చేసేందుకు కృషి చేయాలని ఆయన అనకాపల్లి జిల్లాలో యాదవులు అభివృద్ధికి ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు యాదవుల భాగ్యస్వామ్యంతో అందించాలని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు జిల్లాలో యాదవులకు ఏ విధమైన అన్యాయం జరిగినా జిల్లా యాదవ సంఘం ముందుంటుందని ఆయన అన్నారు నియోజవర్గ అధ్యక్షులు మొ ల్లి సన్నీ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతినెల సమావేశాలు నిర్వహించాలని దీనికి యాదవ సంఘం నాయకులు అందరూ సహకరించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో పలువురు వర్తకులు మాట్లాడుతూ సంఘానికి దశాదిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడ్డ మొల్లి సన్నిబాబు కు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ నాలుగు మండలాలకు నూతన మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 1 మాడుగుల మండలానికి అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా కోన నాగేశ్వరరావు 2చీడికాడ మండలానికి అధ్యక్షులుగా దాలి బోయిన చెల్లయ్య ప్రధాన కార్యదర్శిగా పంచదార దేవుళ్ళు 3 కే కోటపాడు మండలానికి అధ్యక్షులుగా నంబారి అప్పారావు ప్రధాన కార్యదర్శిగా బంధం రాము 4 దేవరా పల్లి మండలానికి అధ్యక్షులుగా కోన ఈశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా సబ్బి వెంకటరమణ కమిటీలను జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నియమించారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు బర్నకాన నరసింహమూర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు జిల్లా నాయకులు చల్లా నానాజీ దాలి బోయిన రాముగా గోవిందు ఉపాధ్యక్షులు ఎలమంచిలి ధర్మారావు పంచదార సూరిబాబు కన్నారావు మాడుగుల నియోజకవర్గ ఉపాధ్యక్షులు నంబరు అప్పారావు నాలుగు మండలాల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ మీటింగ్ కు నారా లోకేష్ 4న భామిని రాక

**కొత్తూరు, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హెచ్ ఆర్ డి, ఐటి, కమ్యూనికేషన్,మంత్రి నారా లోకేష్ ఈ నెల 4 న పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం రానున్నారు. ఈ మేరకు ఆయన పర్సనల్ కార్యదర్శి టూర్ ప్రోగ్రాం విడుదల చేశారు. నాల్గవ తేదిన ఉదయం 10.45 నిముషాలకు బయలు దేరి అదే రోజు సాయంత్రం 7గంటలకు భామిని చేరుకొంటారు. తర్వాత తొమ్మిది గంటల వరకు పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. పార్టీ అభివృద్ధి కోసం నాయకులు కార్యకర్తల తో చర్చిస్తారు. రాత్రి భామిని లో బసచేస్తారు. మరుసటి రోజు మోడల్ స్కూల్ లో జరిగే మెగా పేరెంట్ సమావేశం లో పాల్గొంటారు. 45 సంవత్సరాలు తర్వాత ముఖ్య నేతలు భామిని రావడం దేశం వర్గాల్లో సంతోషం వ్యక్తమౌతోంది.

## ఎర్నాకులం చేరుకున్న అయ్యప్ప స్వాములు



**సరుబుజ్జిలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి 41 రోజు దీక్ష ముగించుకొని ఆమదాలవలస అయ్యప్ప దేవాలయంలో ఇరుముడి కట్టుకొని సోమవారం షాలిమార్ ఎక్స్‌ప్రెస్ లో ఎర్నాకులం మంగళవారం అయ్యప్ప భక్తులు చేరుకున్నారు. గురుస్వామి సీల్లా మల్లి ఆధ్వర్యంలో భక్తులు శబరిమల చేరుకోవడానికి ఎర్నాకులం రైల్వే స్టేషన్లో సాయంత్రం ఇరుముడితో దిగి అక్కడి నుండి నేరుగా ఓవర్ స్వామిని దర్శించుకుని ఎరిమేలి మీదుగా బుధవారం ఉదయం అయ్యప్ప స్వామిని దర్శించుకుని వస్తారని ఆమదలవలస అయ్యప్ప స్వామి దేవాలయం కార్యదర్శి అన్నెపు సురేష్ తెలిపారు. ఎర్నాకులం చేరుకున్న వారిలో నాగరాజు స్వామి, ముద్దాడ గోవిందరావు స్వామి,గోండు రమణమూర్తి స్వామి, కె.వి రమణమూర్తి స్వామి,రెగన సత్యనారాయణ, వెంకన్న స్వామి, రమణ స్వామి, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## గంగువాడ, పంచాయతీలో రచ్చబండ కార్యక్రమం



**పాతపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలంలోని సింగుపురం పంచాయతీ లాభరా ప్రాంతంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం ఘనంగా జరిగింది. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, వైఎస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు ప్రజల హక్కు అని, వాటిని ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించడాన్ని ప్రజలు సమర్థించడం లేదన్నారు. వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వ వైద్య వ్యవస్థ బలోపేతం కావాలి అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకునేందుకు రచ్చబండ వంటి కార్యక్రమాల ద్వారా వినతులుస్వీకరించడం కొనసాగుతుందనితెలియజేశారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సంతకాలు చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమన్వయముతో పనిచేయండి



**మెలియాపుట్టి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** సామాజిక తనిఖీలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, ఏపీ డి. శైలజ, పిఎసిఎస్ అధ్యక్షుడు సలాన మోహన్ రావు అన్నారు. మంగళవారం మెలియాపుట్టి ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ సమన్వయ సమావేశానికి హాజరై మాట్లాడారు. మండలంలో సుమారు 27 కోట్ల 70 లక్షల రూపాయలకు సంబంధించిన పనులు పై తనకి నిర్వహణ జరుగుతుందని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ తనిఖీ బృందం కు దస్త్రాలు పూర్తిస్థాయిలో అందజేయాలని అన్నారు. తనిఖీ బృందం మాట్లాడుతూ సామాజిక తనిఖీ సమయంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని. పంచాయతీరాజ్ ద్వారా చేసిన రహదారులు భవనాలు, ఐటీడీఏ శాఖ ద్వారా చేసిన ప్రహరీ గోడలు భవనాలు రహదారులు అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పలు రకాల పనులు పరిశీలించి కొలతలు తీసుకొని నివేదిక తయారు చేసుకొని పై స్థాయి అధికారులకు పంపిస్తామని తెలిపారు. ఎక్కడ ఇటువంటి తారతమ్యం లేకుండా ఆడిట్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఈ సమావేశములో ఉపాధి ఏపీఓ రవి, ఈసీ తార ఆదినారాయణ రెడ్డి, డిఆర్పీలు శివ, రాజు, వెంకటేష్ పోర్రాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



సంతబొమ్మాళి, డిసెంబర్ 2,మేజర్ న్యూస్: కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్ననాయుడు. సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ డి మరువాడ గ్రామానికి చెందిన షావుకారి కళావతమ్మ కు 1,73,000( లక్ష డెబ్బై మూడు వేల రూపాయలు చెక్ అందజేశారు. మంత్రి అచ్చన్న మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరడా దాసురాజు, మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ గంట లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన బి. కృష్ణారావు



**పాతపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండల గ్రామ వార్డు సచివాలయ అధికారిగా బి. కృష్ణారావు మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో గ్రేడ్-వన్ పంచాయతీ సెక్రటరీగా సమర్థవంతంగా సేవలు అందిస్తున్న ఆయనకు ఇటీవల పదోన్నతి లభించడంతో పాతపట్నం మండలానికి బదిలీ అయ్యారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటిని అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా, వేగవంతంగా చేరేలా పని చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు సచివాలయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని, అందుకే బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. అలాగే, గ్రామీణ ప్రజలకు ప్రస్తుతం అత్యవసరంగా అవసరమైన వివిధ ఆన్లైన్ సేవలను విద్యా ధ్రువీకరణలు, ఆదాయ రేషన్ సంబంధిత ధృవపత్రాలు, సంక్షేమ పథకాల దరఖాస్తులు, పెన్షన్ సేవలు, భూ సంబంధిత సేవలు వెంటనే అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనలను అనుసరిస్తూ, మండలంలోని ప్రతి గ్రామం - ప్రతి కుటుంబం ప్రభుత్వ సేవల్ని సకాలంలో పొందేలా సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను వినడానికి, వాటికి వెంటనే పరిష్కారం చూపడానికి సచివాలయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. తరువాత మండల పరిషత్ అధికారులు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది కృష్ణారావును ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏకగ్రీవంగా యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కోటబొమ్మాళి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మండల యుటిఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గొండు నారాయణరావు తెలిపారు. ఈ నూతన కార్యవర్గంలో మండల గౌరవ అధ్యక్షులుగా రొక్కం నీలకంఠేశ్వరరావు, అధ్యక్షులుగా పంగ సింహాచలం, సహాధ్యక్షులుగా దండాసి చంద్రమోహన్, దుక్క కమలాభాయ్, కోశాధికారిగా బొంతల ఆది నారాయణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా కర్రి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా బోడాల ఆనందరావు, మహిళా కమిటీ కన్వీనర్ గా బలగ తవిటమ్మ, సిపిఎస్ కన్వీనర్ గా ఇంజరాపు సునీల్ కుమార్, సిపిఎస్ కమిటీ సభ్యులుగా నల్ల తారకేశ్వరరావు, చిగిరివలస లక్ష్మీనారాయణ, రఘుపాత్రుని సోహిని, మండల అకాడమిక్ సెల్ కన్వీనర్ గా పట్నాయకుని షణ్ముఖరావు ఎన్నికయ్యారని నారాయణరావు తెలిపారు. ఈ ఎన్నికల నిర్వాహకులుగా గేదెల శారద, ఎన్నికల పరిశీలకులుగా ఎర్నాగుల వాసుదేవరావు వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంపత్ రావు కిషోర్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్ మూర్తి, గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠ రావు, జె వి వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటు గిరిధర్, జిల్లా కార్యదర్శి గొండు నారాయణరావు హాజరయ్యారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, పదోన్నతులు కల్పించాలని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, 12వ పిఆర్సి కమిషన్ పునరుద్ధరించాలని, 29 శాతం ఐ.ఆర్. ప్రకటించాలని సభలో చర్చించి, తీర్మానాలు చేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

మునగపాక, నవంబర్ 3, మేజర్‌న్యూస్: మండలం లో మెల్లిపాక



గ్రామంలో శ్రీ డొంకాలమ్మ తల్లి అమ్మవారి పండుగకు . మహోత్సవంలో మంగళవారం పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్,ఉత్తరాంధ్ర జనసేన పార్టీ, ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, సతీష్ కు.స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక కూటమి నాయకులు ఎల్లెటి మాధవ, మాజీ సర్పంచ్ కరి నాగేశ్వరరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, ప్రధాన కార్యదర్శి కాళ్ల చంద్రమోహన్, వీర రాజశేఖర్, పాల్గొన్నారు.

## ఇంటి స్థలం పై అధికారులు స్పష్టతా ఇవ్వాలి

### - ప్రజలు సచివాలయం చుట్టూ తిరిగి ఇబ్బంది పడుతున్నారు

**అచ్యుతాపురం, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్నవారికి ఇళ్ల స్కీం, స్థలం లేని వారు స్థలంతో ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పడంతో ప్రజలు దరఖాస్తు సచివాలయానికి వెళ్ళి చేసుకోవాలి అని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు, ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి సచివాలయానికి వెళ్ళితే స్థలం ఉన్నవారికి ఇళ్ల స్కీం కొరకు మాత్రమే దరఖాస్తు తీసుకుంటాం, ఇంటి స్థలం కొరకు అయితే మా అధికారులు నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదు అని ప్రజలను వెనక్కి పంపు పించారు ఇంటి స్థలం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి నుంచి దరఖాస్తులు తీసుకో వద్దని చెప్పారు, ముందుగా కొద్ది మంది నుంచి స్థలం కొరకు దరఖాస్తు తీసుకొన్న అప్లోడ్ అవ్వలేదు, నవంబర్ 30 వ ఆఖరి రోజు అని నాలుగు రోజులు ముందు సచివాలయానికి వెళ్ళిన వారి నుంచి దరఖాస్తు తీసుకోలేదు లబ్ధిదారులను వెనక్కి పంపించారు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు స్థలం లేని వారికి స్థలంతో ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు, అధికారులు ఒక రకమైన ప్రకటన చేస్తుంటే ప్రజాప్రతినిధులు ఒక్క రకమైన ప్రకటన ఇవ్వడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది ఈ విషయం పై జిల్లా మండలం అధికారులు గ్రామ సచివాలయానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి కర్రి ఆదిబాబు కోరారు.

# వైభవంగా నూకాలమ్మ పండుగ

– నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ



**అచ్యుతాపురం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** నరేంద్రపురంలో నూకాలమ్మ తల్లి పండగ మంగళవారం వైభవంగా జరిగింది. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష జరిపిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** స్థానిక గుండాల జంక్షన్ లో గల జీవీఎంసీ ఎస్ఆర్ శంకరన్ మీటింగ్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష చేసి అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై చర్చించి అధికారులకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ డ్రామా, జెడ్ సి ,ఏపీ డి వోఎంపీడీఓ, డిఎంహెచ్వో, టిపిఓ, ఎలక్ట్రికల్ ఏయ్, వాటర్ వర్క్స్ ఏఈ, పబ్లిక్ వర్క్స్ ఏఈ, ఎంప్లాయిమెంట్‌అధికారులు, ఇంచార్జ్ అధికారులు, విజన్ యాక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# పౌర చైతన్యం తోనే ఆరోగ్య వంతమైన సమాజం

: కళాశాల ప్రిన్సిపాల్ రమేష్



**పలాస, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** పౌర చైతన్యం తోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలమని వజ్రపుకొత్తూరు మండలం పూండి గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. కళాశాల విద్యార్థులు జాతీయ సేవ పథకంలో భాగంగా మంగళవారం గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోవిందపురం గ్రామంలో గల పుచ్చ వీధి, గొల్లవీధి, పాఠశాల, బజారు వీధి,సాయిరాం వీధి తదితర వీధుల్లో పిచ్చి మొక్కలు, మురుగు నీరు తొలగించి బ్లీచింగ్ చల్లారు. అదేవిధంగా తెలుగు అధ్యాపకులు కేశవరావు వాలంటరీలకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన కల్పించారు.అనంతరం క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఎన్ఎస్ఎస్ పీవో ఎస్ రూప్ సుందర్, అధ్యాపకులు ఝాన్సి, రాంబాబు, శోభ, భాగ్యవతి, ఆలేఖ్య, సౌజన్య, వాణి, రమణ, పున్నయ్య, వాలంటరీ లు పాల్గొన్నారు.

# ఘనంగా కొణతాల చేతుల మీదుగా కసింకోట పి.ఎ.సి.ఎస్ ప్రమాణ స్వీకార మహోత్సవం



**కసింకోట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** 1957 సంవత్సరంలో ఏర్పడిన కసింకోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఎ.సి.ఎస్) ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన కారణంగా వారికి నివాళులర్పించి, అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్షులు సిద్దిరెడ్డి శ్రీనివాసరావు , డైరెక్టర్లుగా గండిబోయిన కాశీ రావు మరియు శిష్టి అప్పారావు కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ సహకార బ్యాంకు కూడా సుమారు 20.17 కోట్లు టర్న్ అవర్, షేర్ హెూల్డర్లు 5789 మంది , షేర్ ధనం 56.74 లక్షల, 3500 మంది రైతులు రుణాలు, బంగారు రుణాలు 11 కోట్లు, వ్యవసాయ రుణాలు 5 కోట్లు, రూపాయలు, పెట్టుబడులు 2 కోట్లు, ఎఫ్ డి, ఎఫ్ డి, ఆర్డి, సి టి డి రూపంలో 3.36 కోట్లు , నిధులు మంజూరు 158.27 లక్షలు, కాకుండా 2020 - 25 సంవత్సరం గాను 16.58 లక్షల రూపాయలతో లాభంలో ఉన్నది అన్నారు. ఎప్పుడూ కూడా సహకార బ్యాంకుని మనం కాపాడుకోవాలని అవసరం ఎంతైనా ఉందంటూ, ఇది మన బ్యాంకు, ఇది ప్రైవేటు వ్యక్తుల బ్యాంకు కాదు, వడ్డీల కోసం లాభాల కోసం నడిపే బ్యాంక్ కాదు, ప్రజల క్షేమం గురించి ప్రజలు మేలు జరగడం కోసం వ్యవసాయలు చక్కగా చేసుకోవడానికి వ్యవసాయ మీద వచ్చే ఆదాయం ద్వారా ఆ కుటుంబాలు నిలబడ్డానికి స్థాపించినటువంటి బ్యాంకు అని అన్నారు. ఇప్పుడు ఈ అధ్యక్షులు హయాంలో 20 కోట్లు టర్నోవర్ ఉన్నటువంటి బ్యాంకు టర్నోవర్ సుమారు 50 కోట్ల వరకు తీసుకువెళ్లే అవసరం ఉందని, బ్యాంకు కి ఆదాయం వచ్చే విధంగా వెనక ఉన్న స్థలంలో కసింకోట మండలం కేంద్రంగా కళ్యాణ్ మండపం నిర్మించాలని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు, ఏపీయూఎఫ్ఏడీసీ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, గొంతిన తెలుగుదేశం పార్టీ కసింకోట మండల అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, జనసేన. బిజెపి. కూటమిసభ్యులు. నాయకులు.కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం



**పలాస, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం యొక్క ప్రాధాన్యం, అవసరం,మరియు ప్రతి విద్యార్థి కనీస కంప్యూటర్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని వివరించారు.కార్యక్రమంలో లైబ్రేరియన్ బి. నరసింహులు,హిందీ అధ్యాపకురాలు వై. వెంకటలక్ష్మి,కంప్యూటర్ విభాగ అధ్యాపకులు పీ.తారకేశ్వరరావు, హేమరాజు,ఇతర విభాగాల అధ్యాపకులు పి.వి.సత్యనారాయణ,ఎం.హేమాచలం, బి.ప్రసాద్ రావు,వై.రాజేష్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం



**అనకాపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల అన్నారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదగా అనకాపల్లి నియోజకవర్గ, 81 వా వార్డ్ బొడ్డేడ ఆదిబాబు గారికి గాను 4, 97, 000 రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కును స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు, ఖరీదైన వైద్యం పొందలేని రోగులకు కొండంత అండగా, అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 16 నెలలకాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సహాయం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**పరవాడ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** లంకెలపాలెంలో గల శాంతి టాలెంట్ స్కూల్లో మంగళవారం దాదాపు 150 మంది విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, మైనర్ డ్రైవింగ్ మరియు రోడ్డు భద్రతపై స్థానిక సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ. ఆర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ, డ్రగ్స్ మరియు గంజాయి యువత ఆరోగ్యం, చదువు మరియు భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తాయని, ఇవి మానసిక - శారీరక సమస్యలకు దారి తీస్తాయని పేర్కొన్నారు. అలాగే, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, వాటి వినియోగం ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలకు దారి తీస్తుందని విద్యార్థులకు వివరించారు. “గంజాయి ఎక్కడ ఉన్నా లేదా ఎవరైనా విక్రయిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇది ప్రతి పౌరుడి బాధ్యత” అని ప్రత్యేకంగా సూచించారు.తదుపరి, మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, చట్టపరమైన శిక్షలు, మరియు తల్లిదండ్రుల బాధ్యతల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# గట్కా జాతీయ స్థాయి పోటీలకు అభిషేక్

**టెక్కలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఈ నెల కర్నూల్ లో SGF ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 19 రాష్ట్ర స్థాయి గట్కా పోటిల్లో టెక్కలి ఎన్టీఆర్ క్రీడా వికాస్ కేంద్రం నుండి పడాల అభిషేక్ స్వర్ణ పతకం గెలిపోంది జనవరి నెల 6వ తేది నుండి 12వ



తేదీల్లో పంజాబ్ రాష్ట్రం లో గల లుధియానాలో జరగబోయే జాతీయ స్థాయి పోటిల్లో ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొంటాడని కోచ్ నర్సిపురం శేఖర్ తెలిపారు, విజేత అభషేక్ మరియు కోచ్ కు జిల్లా క్రీడా శాఖ అధికారి(డి ఎస్ డి ఓ) మహేశ్వర్ రావు అభినందనలు తెలియజేశారు.

## పలాస ను జిల్లా కేంద్రం గా ప్రకటించాలి

**– ఈ నెల 4 న రౌండ్ టేబుల్ సమావేశం**

**– 'గాలిమేడ' వేదికగా ప్రజా సంఘాలు, మేధావులకు "దువ్వాడ" పిలుపు**



**పలాస, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఎన్నో దశాబ్దాలుగా ' పలాస ' కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలన్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని తెలియజేసేందుకు ఈనెల 4 వ తేదీన కాశీబుగ్గ ఎస్.ఎఫ్.ఎస్ కాన్వెంట్ సమీపంలో గల గాలిమేడ వద్ద వివిధ ప్రజా సంఘాలతో పాటు మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సామాజికవేత్త, న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం పరిపాలన సౌలభ్యం తోపాటు పాలనను ప్రజలకు చేరువ చేయడం కోసం ప్రభుత్వాలు కొత్త జిల్లాల ఏర్పాటు కు శ్రీకారం చుట్టడం హర్షనీయమైనప్పటికీ, వెనుకబడిన ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లాలో పలాస ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ,ఆ అంశం కార్యరూపం దాల్చకపోవడంతో ఈ ప్రాంత ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని దువ్వాడ శ్రీధర్(బాబా) ఆవేదన వ్యక్తం చేశారు.నూతన జిల్లాలు ఏర్పాటు చేయడానికి గల కారణాలు పరిశీలిస్తే..పరిపాలనలో మెరుగుదల,కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల మౌలిక రంగ సదుపాయాలైన రోడ్లు,విద్య,వైద్యం, విద్యుత్తు,పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాలు ప్రభావితం కానున్నాయని ఆయన పేర్కొన్నారు.అంతేకాక ప్రజల సౌలభ్యం కోసం తమ పనుల కోసం ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం తగ్గుతుందని,దీనివల్ల వారికి సమయం%శీ%,డబ్బు ఆదా అవుతుందన్నారు. వాస్తవానికి పలాస..జీడి వ్యాపారం పారిశ్రామిక వాడగా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని,దేశంలో నాణ్యమైన జీడి ఎగుమతులకు నిలయంగా గుర్తింపు ఉందన్నారు.పలాస ను జిల్లాగా ఏర్పాటు చేస్తే ఉద్దానం ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజలు,ప్రజా ప్రతినిధులు ఆశించారన్నారు.ఈ ప్రాంతంలో ఒక భారీ పరిశ్రమ కూడా లేకపోవడంతో జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే పరిశ్రమలు,పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడతారని అందరూ భావించారన్నారు.బాహుద, మహేంద్ర తనయ నదులు,వంశధార కాలువ,ఇచ్ఛాపురం నుంచి సంతబొమ్మాళి మండలం వరకు 80 కిలోమీటర్ల పొడవునా సముద్రం తీరం కలిగి ఉండడంతో పరిశ్రమలు పెట్టడానికి అనువైన ప్రాంతం అన్నారు.ఇటీవల కాలంలో మూలపేట పోర్టు పనులు శరవేగంతో కొనసాగుతున్నాయని,ఈ పోర్టు వినియోగంలోకి వస్తే ఈ ప్రాంతం ఎంతో పారిశ్రామిక అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని దువ్వాడ శ్రీధర్ (బాబా) స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం పలాస ను జిల్లా కేంద్రంగా ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని,పలాస కొత్త జిల్లా ఆవశ్యకతపై సాధ్య అసాధ్యులను అధికారులు అధ్యయనం చేశారని,ఈ దశలో ఈ ప్రాంత జనాభా,భౌగోళిక పరిసరాలు,పరిపాలన సౌకర్యాలు, వనరుల లభ్యతతో పాటు ఈ ప్రాంత సామాజిక పరిస్థితులు మొదలైన వాటిని పరిగణలోకి తీసుకుంటే ..నూటికి నూరు శాతం పలాస ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అందుకు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు క్షేత్రస్థాయి నుంచి ప్రజాభీష్టం మేరకు సంతకాల సేకరణ తోపాటు పలు ప్రజా సంఘాలు,మేధావులు,డాక్టర్లు, న్యాయవాదులు,విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు,వ్యాపారులు,కార్మిక సంఘాలు,ఇతర పౌర సమాజ సంఘాలు స్వచ్ఛందంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో వారి అభిప్రాయాలు,సలహాలు,సూచనలు అందజేసి,భవిష్యత్ కార్యాచరణకై స్పష్టమైన ఎజెండా రూపొందించేందుకు సహకరించాలని దువ్వాడ శ్రీధర్ (బాబా) కోరారు.

## పారా ఒలింపిక్ క్రీడల్లో కోటబొమ్మాళి విద్యార్థులకు కాంస్య పతకాలు



**కోటబొమ్మాళి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మంగళవారం నిర్వహించిన జిల్లాస్థాయి పారా ఒలింపిక్ క్రీడలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కాంస్య పథకాలు సాధించారు. పదవ తరగతికి చెందిన దుర్గాప్రసాద్ జావలిన్ త్రో లో తృతీయ స్థానం, అలాగే ఏడో తరగతికి చెందిన కొల్లి రాజేష్ 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం పొంది ఇద్దరూ కాంస్య పథకాలు సాధించారు. వీరిరువురూ స్థానిక భవిత కేంద్రం విద్యార్థులు. వీరికి సమగ్ర శిక్ష జిల్లా ఏపీసీ వేణుగోపాల్, సహిత విద్య సమన్వయకర్త గోవిందరావు, ఇతర అధికారుల చేతుల మీదుగా పథకాలు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భవిత కేంద్రం సహిత విద్య ఉపాధ్యాయిని కే. శరత్ చంద్రిక పాల్గొన్నారు. విద్యార్థులు పథకాలు సాధించడంపై ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, పాఠశాల ఉపాధ్యాయులు, పీడీలు, ఐ.ఇ.ఆర్పి దేవమణి అభినందనలు తెలిపారు.

## పబ్లిసిటీ లో చంద్రబాబు

**– విశాఖ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కెకె రాజు ఘాటైన వ్యాఖ్యలు**



**విశాఖ సిటీ, డిసెంబర్ 02, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 18 నెలలు అవుతోంది. గతంలో చంద్రబాబు నాయుడు గారు ప్రతీ సోమవారం పోలవరం అనే పేరుతో పబ్లిసిటీ చేసుకునేవారు. ప్రస్తుతం కూడా అదే పద్ధతిలో "పబ్లిక్ గ్రీవెన్స్" పేరిట ప్రతి సోమవారం జీవీఎంసీ ఆఫీసుల్లో కావచ్చు, కలెక్టరేటులో కావచ్చు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారు. అయితే వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా ఒక్క పెన్షన్ కూడా మంజూరు కాలేదు. భర్తను కోల్పోయిన వితంతువులకు పెన్షన్ ఇవ్వడం లేదు. అర్హత ఉన్న 60 ఏళ్లు దాటిన వారికీ పెన్షన్ ఆపేశారు. పేద ప్రజలకు ఒక్క పెన్షన్ కూడా శాంక్షన్ చేయడంలేదు. ఈ పరిస్థితిని వర్ణించలేని స్థాయి నిర్లక్ష్యం గా ప్రజలు పేర్కొంటున్నారు. గ్రీవెన్స్ కోసం వచ్చిన ప్రజల సమస్యలను స్వీకరించడం మాత్రమే. సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు మాత్రం పూర్తిగా శూన్యం!పేరుకు గ్రీవెన్స్ ప్రజల కోసం చేయాల్సిన సేవ కనీసం కూడా లేదని ప్రజల ఆగ్రహం వ్యక్తమౌతోంది. ప్రజల హక్కులను రక్షించాల్సిన ప్రభుత్వం. ప్రజల్ని పట్టించుకోవాల్సిన నాధుడే లేని పరిస్థితి నెలకొందన్నారు.

## గ్రామ సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవోగా లీలరాజు



**కోటబొమ్మాళి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి గ్రామ సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవోగా టీ.వీ లీలరాజు బాధ్యతలు చేపట్టారు. ఈయన శ్రీకాకుళం డివిజన్ నుంచి పదోన్నతిపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలకు సంబంధించిన సమాచారాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ద్వారా జిల్లా గ్రామ సచివాలయాల అధికారికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. అందరు అధికారులు, సిబ్బంది సహకారంతో బాధ్యతలు నిర్వహిస్తానని చెప్పారు.

## జీవితాంతం పార్టీకి రుణపడి ఉంటాను

**– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ గోవింద రావు**



**కోటబొమ్మాళి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** జీవితాంతం తెలుగుదేశం పార్టీకి, కింజరాపు కుటుంబానికి రుణపడి ఉంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ టెక్కలి కి చెందిన దుంప గోవింద రావు అన్నారు. సోమవారం నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నుకోబడిన ఆయన కళింగ కమిటీ కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నా యుడుని గౌరవ ప్రధంగా కలసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుస్సాలువతో గోవింద రావుని పార్టీ కార్యాలయంలో సత్కరించారు. అంతకుముందు శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో గోవిందరావును కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు దృశ్యాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరం కలిసి కష్టపడి పని చేద్దామని, తద్వారా గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. మాకు ఇచ్చే ఈ పదవులు పార్టీపై మరింత బాధ్యతను పెంచాయని, అధిష్ఠానం సూచన మేరకు నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటామని గోవిందరాజులు, గోవిందరావు అన్నారు. వీరితోపాటు టెక్కలి కోటబొమ్మాళి మండలాల చెందిన పలువురు టీడిపి నేతలు ఉన్నారు.

## ఎఫ్ ఎల్ ఎన్ సమీక్ష సమావేశం



**నరసన్నపేట, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎఫ్ ఎల్ ఎన్ సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, సిఆర్ఎంటిలు , ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రతి విద్యార్థి యొక్క సామర్థ్యాలను లీప్ యాప్ నందు వెల్ఫేర్ అసిస్టెంట్ క్లస్టర్ సిబ్బంది నాలుగవ తేదీ లోగ ఆన్లైన్లో అప్డేట్ చేయాలని సూచించారు.మెగా పిటీఎం సమావేశం డిసెంబర్ 5వ తేదీన ఉన్నందున సచివాలయం సిబ్బంది అందరూ కూడా స్కూల్ టీచర్స్ కి సహకరించి జాగ్రత్తగా ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా తెలియజేశారు.

## రెండు వేరు, వేరు కేసుల్లో జరిమానా..



**నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మంగళవారం రెండు వేరువేరు కేసుల్లో ముద్దాయిలకు అపరాధ రుసుము విధిస్తూ తీర్పులు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాన్ని నడిపిన రెండు కేసులలో ఒక్కో వ్యక్తికి రూ 2500/–రూపాయలు చొప్పున జరిమానా విధించినారు.అదేవిధంగా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో ఇద్దరు వ్యక్తులకు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నరసన్నపేట వారు ఒక్కో వ్యక్తికి Rs 600/–రూపాయలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు తెలియజేశారు.

# కంబకాయకు కీర్తి తెచ్చిన పాగోటి సతీష్..

## - థాయిలాండ్‌లో మిస్టర్ ఆసియా ఛాంపియన్‌షిప్ గెలుపు

**నరసన్నపేట డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** కంబకాయ గ్రామానికి చెందిన యువకుడు పాగోటి సతీష్ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. థాయిలాండ్‌లోని సత్తాహిప్ చోన్‌బురిలో నవంబర్ 27-28, 2025 తేదీల్లో జరిగిన యునైటెడ్ వరల్డ్ స్పోర్ట్స్ & ఫిట్‌నెస్ ఫెడరేషన్ (UWSFF) మిస్టర్ & మిస్ ఆసియా బాడీబిల్డింగ్ & ఫిట్‌నెస్ ఛాంపియన్‌షిప్లో ఆయన బాడీ బిల్డింగ్, బిలో -75 కేజీల విభాగంలో పాల్గొని రెండో (II) స్థానం (సెక్యూర్డ్ II ప్లేస్) గెలుచుకున్నారు. ఈ పోటీని ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ప్రతిష్టాత్మకమైన బాడీబిల్డింగ్ & ఫిట్‌నెస్ ఈవెంట్గా UWSFF ప్రకటించింది. ఆసియా ఖండం నలుమూలల నుండి వచ్చిన బలమైన పోటీదారులను అధిగమించి పాగోటి సతీష్ ఈ ఘనత సాధించడం జిల్లాకే గర్వకారణం. ఆయనకు ఈ పోటీలలో విజయం సాధించినందుకు UWSFF తరపున సర్టిఫికేట్ అందించారు. మాజీ డిప్యూటీ సీఎం అభినందనలు కంబకాయకు చెందిన పాగోటి సతీష్ అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పతకం గెలిచిన సందర్భంగా, మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ సతీష్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. రాష్ట్రం తరపున, ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా నుండి ఒక యువకుడు అంతర్జాతీయ వేదికపై రాణించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాగోటి సతీష్ పట్టుదల సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి, ఎంతో పట్టుదలతో కఠోరంగా శిక్షణ పొంది ఈ స్థాయికి చేరుకున్న సతీష్ యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ విజయం ఆయన నిబద్ధతకు, అంకితభావానికి నిదర్శనం. ఆయన భవిష్యత్తులో దేశం తరపున మరిన్ని అంతర్జాతీయ టైటిల్స్ గెలుచుకోవాలని గ్రామస్తులు మరియు అభిమానులు కోరుకుంటున్నారు.



# నగరంలో వాహనాలు తనిఖీలు..





**విశాఖ క్రైం, డిసెంబర్ 02, మేజర్ న్యూస్:** విశాఖ పోలీసు కమిషనర్ ఆదేశాలతో పలు స్టేషన్ల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు భాగంగా భద్రతతో పాటు ఎటువంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా నగరంలో పలు ప్రదేశాలలో అధికారులు సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. భద్రతను మరింత పెంచేలా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారు.ప్రజలకు పోలీసింగ్ కనిపించేలా ప్రధాన కూడలి వద్ద పోలీసు పహారా నిర్వహిస్తున్నారు.

# గిరిజన గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు



**అరకులోయ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని గిరిజన గ్రామాల్లో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ప్రత్యేక సేవా శిబిరాలు మంగళవారం ప్రారంభమయ్యాయి.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ప్రోగ్రాం ఆఫీసర్స్ పి. నాగబాబు,వై.విజయలక్ష్మి,ఎం. అనితకుమారి పర్యవేక్షణలో గిరిజన గ్రామాల్లో వాలంటీర్లు సేవా శిబిరాలను నిర్వహిస్తున్నారు.తొలి రోజు పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన దత్తత గ్రామాలైన రవ్వలగుడ,ఆర్.డుంబ్రిగుడలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్,స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు సేవా శిబిరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా వాలంటీర్లు మరింత సేవాభావాన్ని అలవర్చుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ముఖ్యఅతిథి స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ గిరిజన యువతీ,యువకులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. అరకులోయ ఎంపీటీసీ(పెదలబుడు) దురియా.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తెలుసుకొని తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ద్వారా తెలుసుకునే సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.అనంతరం ముఖ్య అతిథులు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, ఎంపీటీసీ,గిరిజన నాయకుడు సత్యానందంలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఘనంగా సన్మానించారు. అంతకుముందు కాలుష్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దత్తత గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. కొండబాబు,పెదలబుడు మాజీ వైస్ సర్పంచ్ సత్యానందం, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పి. నాగబాబు, వై.

# జ్యోతిర్గమయ స్పెషల్ డ్రైవ్ చేపట్టిన పోలీసులు..





**విశాఖ క్రైం, డిసెంబర్ 02, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీసు కమిషనర్, మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా.శంఖబ్రత బాగ్చి తలపెట్టిన జ్యోతిర్గమయ కార్యక్రమంలో నగరంలో భిక్షాటన చేస్తున్న 243 యాచకులను ఆశ్రయం కల్పించిన విషయం విధితమే.మంగళవారం సీపీ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ సి.ఐ, సిబ్బందితో కలిసి మరియు జివిఎంసి షెల్టర్ హోమ్ సిబ్బందితో "జ్యోతిర్గమయ" స్పెషల్ డ్రైవ్ చేపట్టి నగరంలో భిక్షాటన చేస్తున్న 32 మంది యాచకులను రక్షించి షెల్టర్ హోమ్‌కు తరలించారు.దీనితో సీపీ కంట్రోల్ రూమ్ సి.ఐ.,తమ సిబ్బందిని మరియు జివిఎంసి షెల్టర్ హోమ్ సిబ్బందిని అభినందించారు.విజయలక్ష్మి, అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సమయపాలన లేని సచివాలయం సిబ్బంది

## - కాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న సచివాలయాలు - ఇదేంటని ప్రశ్నిస్తే ఫీల్డ్ కి వెల్లామని నిర్లక్ష్యపు సమాధానం - జాడ లేని బయోమెట్రిక్ - గాడప్పుతున్నసచివాలయం వ్యవస్థ - ఎవరు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని దుస్థితి - ఎల్ ఎన్ పేట డిప్యూటీ ఎంపీడీవో పర్యవేక్షణలో కాళీ కుర్చీలతో దర్శనమిచ్చిన లక్ష్మీనర్సు పేట, పెద్దకోట 1 సచివాలయం



**ఎల్ ఎన్ పేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** గ్రామ సచివాలయం వ్యవస్థ గాడి తప్పుతోంది సచివాలయం సిబ్బంది విధులకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు రారో అనేది ప్రజలకు అర్థం కాలేని పరిస్థితి ఏర్పడుతోంది ఉదాహరణకు మండలంలోని లక్ష్మీనర్సుపేట, పెద్దకోట 1 సచివాలయానికి ఎల్ ఎన్ పేట డిప్యూటీ ఎంపీడీవో జి. వెంకట అప్పలనాయుడు మంగళవారం ఉదయం 10-30 నిమిషాలకు వెళ్లారు. ఆ సచివాలయంలో కాళీ కుర్చీలు తప్ప ఏ ఒక్క శాఖ సిబ్బంది లేరు. ఇంతవరకు సచివాలయం సిబ్బంది రాకపోవడం కారణమేంటని వెనుతిరిగి 11 గంటల వరకు వేచి చూశారు. ఆ సచివాలయం ఎదుట పింఛన్ ధారులు, ఇతర లబ్ధిదారులు వివిధ పనుల మీద సచివాలయానికి వచ్చారు. వాళ్లందరికీ నచ్చజెప్పి మీరు ఏ ఏ పనుల మీద వచ్చారు మీ పనులు చేయించే బాధ్యత నాది అని వాళ్లకి భరోసా కల్పిస్తూ ఉన్నప్పటికీ అంతలో 11-05 నిమిషాలకు ముగ్గురు సచివాలయ ఉద్యోగులు వచ్చారు ఇంతవరకు సచివాలయానికి రాకపోవడమేంటిని డిప్యూటీ ఎంపీడీవో కోరగా ఫీల్డ్ కి వెళ్ళామని నిర్లక్ష్యపు సమాధానం చెప్పారు. వెంటనే సిబ్బందితోపాటు సచివాలయం లోపలికి వెళ్లి డిప్యూటీ ఎంపీడీవో సంబంధిత రికార్డులను పరిశీలించగా సచివాలయ సిబ్బంది రికార్డుల్లో సరిగ్గా హాజరు కూడా లేదని దీనిపై ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు.. ఇదిలా ఉండగా డిప్యూటీ ఎంపీడీవో పలువురు గ్రామస్తులతో మాట్లాడగా ఏ ఒక్క రోజు కూడా సచివాలయం సిబ్బంది సమయానికి రారని ఎప్పుడు వస్తారో ఎప్పుడు రారో తెలియదని, సచివాలయంలో అన్ని శాఖల సిబ్బంది కూడా లేరని, ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు కలుగజేసుకొని ఎల్ ఎన్ పేట పెద్దకోట 1 సచివాలయంలో అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బందిని నియమించాలని గ్రామస్తులు డిప్యూటీ ఎంపీడీవో ముందు మొరపెట్టుకున్నారు... అనంతరం డిప్యూటీ ఎంపీడీవో జి వెంకట అప్పలనాయుడు కు వివరణ కోరగా ఇటీవల ఆయన నందిగాం మండలంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసి పదోన్నతపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈయన మండలంలోని 12 సచివాలయాలకు పర్యవేక్షణ బాధ్యతలను చేపట్టనున్నారని తెలిపారు. ఇకనుంచి ఏ ఒక్క సచివాల సిబ్బంది కూడా సమయపాలన లేకుండా విధులకు హాజరైతే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# రైస్ మిల్లర్స్ ని తనిఖీ చేసిన జె సి ....



**ఎల్ ఎన్ పేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉన్న రైతులు వద్ద నుంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. మంగళవారం ఎల్ ఎన్ పేట మండల పరిధిలో ధాన్యం కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేశారు. మిల్లులో అనధికారికంగా ధాన్యం నిల్వలు ఉండరాదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇంటర్నెట్ సిగ్నల్స్ సంబంధించి సాంకేతిక సమస్యలు ఉంటే వైఫై ని వినియోగించుకొని రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ఎల్ ఎన్ పేట తహసిల్దార్ జె.ఈశ్వరమ్మ, వీఆర్వో రమణమ్మ తదితరులు ఉన్నారు.

# గీతంలో ఐఐసి ప్రాంతీయ సమావేశం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలోని ఇన్నోవేషన్ సెల్ మరియు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఇ) ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ.ఐ.సి) ప్రాంతీయ సమావేశాన్ని మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విశాఖ జిల్లా కలక్టర్ ఎమ్.ఎన్.హరేంద్రప్రసాద్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహలను వివరించారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ యువతలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి గీతంలో వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్ సిఇఓ డాక్టర్ బి.వి.ఆర్.మోహన్‌రెడ్డి, సిఇఓ సుధాకర్ పోటుకూచి, ఆర్‌టిఐహెచ్ విశాఖపట్నం సిఇఓ డాక్టర్ రవిఈశ్వరప్పు, వాద్వాని ఫౌండేషన్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్స్ డైరక్టర్ దయాకర్ ఎస్.మూర్తి, విద్యామంత్రిత్వ శాఖ ఎఐసిటిఇ ఛీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ బుద్ధ, విద్యామంత్రిత్వశాఖ ఇన్నోవేషన్ సెల్ ఎఐసిటిఇ ఇన్నోవేషన్ ఆఫీషర్ సెల్వరాణి సెల్వకుమార్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఉన్నత విద్యా సంస్థలో ఆవిష్కరణలు మరియు స్టార్టప్‌ల సంస్కృతిని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఐఐసి పనిచేస్తుందని వారు తెలిపారు. అలాగే ఈ ప్రాంతీయ సమావేశంలో నూతన ఆవిష్కరణలపై చర్చా వేదికలు, ఇన్నోవేషన్ ప్రదర్శనలు, స్టార్టప్ షోకేస్‌లు, ఆలోచనల సమర్పణలు, శిక్షణ సెషన్లు, యువ ఇన్నోవేటర్లు మరియు సంస్థాగత బృందాలకు మార్గనిర్దేశం చేసే పరిజ్ఞానం పంచుకునే కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, అధ్యాపకులు, ఎకోసిస్టమ్ ఎనేబ్లర్లు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు మరియు స్టూడెంట్ అంబాసిడర్లు, ఐఐసి సంస్థలు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 44 వార్డ్ లోని తాగునీటి సరఫరా సమయం మార్పు

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 5వ జోన్ 44 వ వార్డు లోని పలు ప్రాంతాలలో తాగునీటి సరఫరా సమయం తాత్కాలికంగా మార్పు చేస్తున్నట్టు జీవీఎంసీ నీటి సరఫరా నిర్వహణ విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలయ్య శాస్త్రి లేఔట్ గ్రీన్ పార్క్ కాలనీలో ఉన్న 1800 కె.ఎల్, జి. ఎల్. ఎస్. ఆర్ రిజర్వాయర్ స్లాబ్ అత్యవసర మరమత్తుల నిమిత్తం 44 వ వార్డులోని ముస్లిం తాటిచెట్లపాలెం ఏరియా, ఆంధ్రజ్యోతి కార్యాలయం పరిసర ప్రాంతాలలో ఉన్న త్రాగు నీటి సరఫరా సమయం ఉదయం 6 గంటల నుండి 6:45 నిమిషాల వరకు ఉన్న సమయాన్ని కొత్తగా సాయంత్రం 4 గంటల నుండి 4:45 నిమిషాల వరకు, రామచంద్ర నగర్ ఏరియా సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలు ఉదయం 6:45 నుండి 7:30 వరకు ఉన్న సమయాన్ని సాయంత్రం 4:45 నుండి 5:30 వరకు, ముస్లిం తాటిచెట్లపాలెం ఏరియా ఉర్దూ స్కూల్, పెద్దూరు మసీదు పరిసర ప్రాంతాలలో ఉదయం 7:30 నుండి 8:15 నిమిషాల వరకు ఉన్న సమయాన్ని సాయంత్రం 5:30 నుండి 6:15 నిమిషాల వరకు, అబిద్ నగర్ ఏరియా రంగరాజు కాలనీ, పల్లవి అపార్ట్మెంట్ వెనక రోడ్డు పరిసర ప్రాంతాలలో ఉదయం 8:15 నిమిషాల నుండి 9 గంటల వరకు ఉన్న సమయాన్ని సాయంత్రం 6:15 నుండి 7 గంటల వరకు తాగునీటి సరఫరా సమయ వేళలను మార్పు చేస్తున్నట్టు స్పష్టం చేసారు. ఈ మరమ్మత్తు పనులు పూర్తయ్యే వరకు పైన తెలిపిన సమయంలో నీటి సరఫరా జరుగుతుందని పనులు పూర్తయిన వెంటనే పాత సమయాలలో తిరిగి యధాతథంగా అమల్లోకి తీసుకు వస్తామని సుధాకర్ తెలియజేశారు. త్రాగునీటి సరఫరా సమయాల మార్పునకు నగర ప్రజలు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కోరారు.

# విశాఖ ఉత్తరలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు పార్టీ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జి హాసిని వర్మ రాజు ఆధ్వర్యంలో ఎన్జిజిఓ కాలని వద్ద ఒక ఫంక్షన్ హాల్ లో జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ ఐ సి సి పరిశీలకులు సునీల్ కొండా ఏపిసీసీ వైస్ ప్రెసిడెంట్, పిసిసి పరిశీలకులు మార్టిన్ లూథర్, అమర్ జహ బెగ్ , వేగి వెంకటేష్,స్టేట్ యూత్ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏఐసిసి పరిశీలకులు సునీల్ కొండా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ లో బలోపేతం దిశగా అడుగులు వేస్తుంది అని దాని కోసం పార్టీ ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అని అందుకే తాము ప్రధానంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు గ్రామ స్థాయి నుండి పార్టీకి సేవ చేసిన సీనియర్ నాయకులు కార్యకర్తలను ఆయన ప్రశంసించారు..కాంగ్రెస్ పార్టీ ఎక్కడ బలహీన పడలేదని త్వరలో త్వరిత గతిన పునరుత్తేజం పొందుకుంటుందని తెలిపారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి విశాఖ లో బలమైన పార్టీ ఎదగాలి అని స్టీల్ ప్లాంట్



ను అదానీ పాలు కాకుండా మనం కాపాడుకోవాలని యువతరం కాంగ్రెస్ ను ముందుండి నడిపించే బాధ్యత తీసుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో పార్టీ నీ నడిపించే సరియైన నాయకులు అవసరం ఉందని ప్రతి ఒక కార్యకర్త కాంగ్రెస్ బలోపేతం దిశగా కష్టపడి పని చేయాలని తెలిపారు. ముఖ్య నాయకులు, సమన్వయ కర్తలు హాసిని వర్మ,కే వి సూర్యనారాయణ,ప్రియాంక దండి డి సి సి ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, కార్యదర్శి గౌతం, పద్మిని చంద్ర శేఖర్ ఇంకా ఇతరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 9న మూడో జోన్ లో బహిరంగ వేలం



**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మూడో జోన్ (ఆశీలు మెట్ట) పరిధిలో ఖాళీగా వున్న షాపులు, కమ్యూనిటీ హాల్ లకు ఈ నెల9న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.3వ జోన్ పరిధిలో గల యం.వి.పి కాలనీ వాణిజ్య సముదాయములో షాప్ నెం.10,11,12,13,14,15,16 లకు, డైమండ్ పార్క్ వాణిజ్య సముదాయములో షాప్ నెం.08 , 09 లకు, జగ్గారావు బ్రిడ్జి వాణిజ్య సముదాయములో షాప్ నెం.06 నకు మరియు బి.టి.ఆర్ కాలనీ, రెల్లివీధి లో గల కమ్యూనిటీ హాల్ లకు 3 సంవత్సరముల కాలమునకు గుత్తలకు ఇచ్చేందుకు ఆశీలు మెట్ట జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 3వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## మెనింజైటిస్ టీకాతోనే పిల్లల భవిష్యత్ ఆరోగ్యం

### – నెస్ట్ పిల్లల వైద్యురాలు డా. డి. వి. ప్రియాంక



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** పిల్లల భవిష్యత్ ఆరోగ్యం టీ కా లపై ఆధార పడి ఉంటుందని నెస్ట్ పిల్లల ఆస్పత్రి ప్రముఖ పీడియాట్రీషియన్ డాక్టర్ డి వి ప్రియాంక అన్నారు. మంగళవారం ఆమె విలేకరుల తో మాట్లాడుతూ టీకా కున్న ప్రాధాన్యత వివరించారు. అందులో భాగంగా మెనింజైటిస్ వ్యాధి తీవ్రత ను వివరించారు. మెనింజైటిస్ ను సాధారణంగా బ్రెయిన్ ఫీవర్ అని కూడా పిలుస్తారని, ఈ వ్యాధిని టీకాతో నివారించగలమన్నారు. ఇది ముఖ్యంగా పిల్లల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, మెనింజైటిస్ అవేర్‌నెస్ ఇనిషియేటివ్ ఈ వ్యాధి గురించి అవగాహన పెంచడం, తొందరగా గుర్తించడం, టీకాల ద్వారా నివారణ యొక్క ప్రాణరక్షక సామర్థ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్లోబల్ స్థాయిలో ఈ వ్యాధిని పూర్తిగా ఎదుర్కొనే ప్రయత్నాలను ముందుకు తీసుకెళుతున్నమ్మన్నారు. మెనింజైటిస్ లేదా బ్రెయిన్ ఫీవర్ అనేది మెదడు మరియు వెన్నెముకను కప్పి ఉంచే పొరలు (మెనింజీస్) వాపు చెందడం వల్ల వ్యాధి వస్తుందన్నారు. ఇది సాధారణంగా బ్యాక్టీరియా, ఫంగస్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుందన్నారు. మెనింజైటిస్ విషయంలో, టీకాలు ప్రధానమైన నిరోధక సాధనంగా పని చేస్తాయని చెప్పారు. బలహీన రోగనిరోధక శక్తి ఉన్న పిల్లలు, విద్యార్థులు వంటి హై-రిస్క్ గ్రూపులు తప్పనిసరిగా టీకాలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యక్తిని రక్షించడం అంటే కుటుంబాన్ని మరియు సమాజాన్ని రక్షించడం."గా అభివర్ణించారు. ఈ ప్రమాదకరమైన వ్యాధిని నివారించడానికి, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ 9-23 నెలల వయసున్న పిల్లలకు 2-డోస్ టీకా షెడ్యూల్‌ను, అలాగే 2 సంవత్సరాల పైబడిన ప్రమాదంలో ఉన్న పిల్లలకు ఒకే డోస్ టీకా ఇవ్వాలని సూచిస్తోందని వివరించారు. "మీ పిల్లవాడు/పిల్ల 9 నెలల వయసు దాటితే, ఇన్వేసివ్ మెనింజోకోకల్ డిసీజ్‌కి వ్యతిరేకంగా టీకా పొందడం తప్పనిసరి." అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా 2030 నాటికి బ్యాక్టీరియల్ మెనింజైటిస్ వ్యాధి విస్తరణను పూర్తిగా నిర్మూలించేందుకు రోడ్‌మ్యాప్‌ను విడుదల చేసిందని, ఈ ప్రణాళికలో టీకాతో నివారించగల కేసులను 50శాతం తగ్గించడం, మరణాలను 70శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మెనింజైటిస్ అవేర్‌నెస్ ఇనిషియేటివ్‌ను కొనసాగిస్తూ, మన పిల్లలు మరియు సమాజాన్ని రక్షించేందుకు మనమందరం కట్టుబడి ఉండాలని, నేడు తీసుకునే ముందస్తు చర్యలు, రేపు ఎన్నో ప్రాణాలను రక్షిస్తాయని, ఆరోగ్యకరమైన మరియు సురక్షిత భవిష్యత్తు కోసం ఇవి అత్యంత కీలకంగా చెప్పారు.

# ప్రజా వైద్యం ప్రజల హక్కు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో చిన్న శ్రీను

పద్మనాభం, డిసెంబర్ 02,మేజర్ న్యూస్: పద్మనాభం మండలం కొవ్వాడ గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు అన్యాయం చేసే వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందని తెలిపారు. పెత్తందారుల మీద ఉన్న ప్రేమ, పేద ప్రజల మీద చూపించలేకపోతుందని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. "ప్రజా వైద్యం ప్రజల హక్కు" అనే విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు అన్ని రకాల అత్యాధునికమైన సదుపాయాలతో పేద ప్రజలకు వైద్యాన్ని అందించామని, కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు సరైన వైద్యాన్ని అందించకపోగా, ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం చాలా బాధాకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి దారుణమైన పరిస్థితి నుండి రాష్ట్రాన్ని కాపాడాలంటే అది కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని ఆయన తెలిపారు. మరీ ముఖ్యంగా కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వ్యతిరేకంగా చేస్తున్న కార్యక్రమాలను ప్రజలలోనికి బలంగా తీసుకెళ్లాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రశ్నించే వారిపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల లో భాగంగా కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలు ఇటువంటి తప్పుడు కేసులకు భయపడవద్దని, కార్యకర్తలు అందరికీ మండలంలో ఉన్న ముఖ్య నాయకులు, నేను కూడా 24 గంటలు అందుబాటులో ఉంటామని కార్యకర్తలలో ధైర్యాన్ని నింపారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని నాయకులకు,కార్యకర్తలకు సూచించారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని కల్పిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ్ , ఎంపీపీ కంటుబోతు రాంబాబు, మురళి రాజు ,



బోని దుర్గారావు, మాజీ సర్పంచ్ భాస్కరరావు , వెంకటరావు, దేముడు బాబు, శివ, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖలో డొమెస్టిక్ విమానాశ్రయం కొనసాగించాలి

**– అనకాపల్లిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ నిర్మించాలి – పౌర విమానయాన మంత్రి కి లేఖ రాసిన ప్రొఫెసర్ కె ఎస్.చలం**



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పౌర విమానయాన రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో మీరు చేస్తున్న అద్భుతమైన పనికి మా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నామని అయితే, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం వివిధ నగరాల నుండి విమానాల సంఖ్యను తగ్గించడం, నగరాన్ని నిర్లక్ష్యం చేయడం వలన అభివృద్ధి కుంటుపడుతుందని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కి ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక గౌరవ అధ్యక్షులు ఆచార్య చేస్తున్న లేఖ రాశారు. విమానాశ్రయాన్ని భోగాపురం, విజయనగరం జిల్లా కు మార్చాలనే ప్రతిపాదనను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాము. విమానాశ్రయం నావికాదళ నియంత్రణలో ఉందని, అనేక సంవత్సరాలుగా పౌర విమానయాన శాఖ ద్వారా ఉపయోగించబడుతుందని మాకు తెలుసు. ఎయిర్ కనెక్టివిటీ మద్దతుతోనే నగరం అభివృద్ధి చెందింది. రాష్ట్ర భవిష్యత్తు, ఆర్థిక రాజధానిగా విశాఖను సిఎం చంద్రబాబు నాయుడు ఊహించారు. మీలాంటి ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు, ఈ ప్రాంతం అభివృద్ధిని కాంక్షించే వారు అది నిజం కావాలని కోరుకుంటున్నాము. విశాఖపట్నం వంటి పెరుగుతున్న అంతర్జాతీయ, ప్రాంతీయ కేంద్రానికి విమానాశ్రయం లేకపోతే అది ఒక పెద్ద అవరోధంగా మారుతుంది. ఇది జిల్లా పౌరులకు, వ్యాపార మరియు కార్పొరేట్ ఉద్యోగులకు దేశీయ గమ్యస్థానంగా పనిచేయాలి. పాత జిల్లా అయిన అనకాపల్లికి కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తారని మేము ఆశిస్తున్నాము. విజయనగరం జిల్లాలోని రూపొందుతున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విశాఖ నగరం నుండి 40-50 కిలోమీటర్ల దూరంలో ఉంది. రవాణా ఖర్చులు, చేరుకోవడానికి పట్టే సమయాన్ని మధ్యతరగతి పౌరులు భరించలేరు. ప్రయాణీకులు విమానాశ్రయానికి చేరుకోవడం చాలా కష్టం. అందువల్ల నగరానికి మరిన్ని విమానాలు వచ్చేలా చేయడంతో పాటు ప్రస్తుత వైజాగ్ విమానాశ్రయాన్ని దేశీయ కేంద్రంగా మార్చడంలో మీరు సహృదయంతో అభివృద్ధి చేస్తారని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.

# విశాఖ లో స్కేటింగ్ టోర్నీ జరుగుతుందా...?

**- ఈ నెల 5నుంచే స్కేటింగ్ టోర్నమెంట్...**

**- ఇంకా పూర్తి కాని నిర్మాణ పనులు...**

**- అయోమయం లో క్రీడా కారులు**

**- కేంద్ర, రాష్ట్ర సమాఖ్య ల మధ్య భిన్న వాదనలు**



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** విశాఖ వేదికగా జరగాల్సిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల చుట్టూ గందరగోళం నెలకొంది. జాతీయ, రాష్ట్ర స్కేటింగ్ సమాఖ్య ల మధ్య నెలకొన్న స్వార్థ రాజకీయాలు కారణంగా ఈ సమస్య దాపురించింది. ఈ రెండు సమాఖ్య ల మధ్య నెలకొన్న గందరగోళ నిర్వహణ లోపం కారణంగా వేలాది మంది యువ స్కేటర్ల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ కమిటీ నుండి ఎలాంటి ఆమోదం లేనప్పటికీ, స్థానిక కార్యదర్శి భగీరథ్ కుమార్ దధిచ్ విశాఖపట్నం వేదికగా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏకపక్షంగా ప్రకటించారు. దీని ఫలితంగా అనేక చట్టపరమైన అడ్డంకులు తలెత్తాయి. స్కేటింగ్ రింక్ లు సిద్ధంగా లేకపోయినా ఉన్నట్టు తప్పుడు నివేదికలతో అందరినీ బురిడీ కొట్టించే యత్నం చేశారు. మొత్తానికి హైకోర్టు నుండి బహుళ స్టే ఉత్తర్వులు వచ్చాయి. వైజాగ్ స్కేటింగ్ రింక్‌లోని అన్ని పునరుద్ధరణ పనులు నవంబర్ 25 నాటికి పూర్తవుతాయని ఏపీ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ (ఏపీ ఆర్ ఎస్ ఏ) కోర్టుకు సమర్పించింది. కానీ వాస్తవ పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంది. దాదాపు 20 శాతం పనులు అసంపూర్ణంగా ఉన్నాయి. రింక్ నిర్మాణ స్థలంగానే ఉంది. జాతీయ ఛాంపియన్‌షిప్‌కు అవసరమైన సౌకర్యాలు ఎక్కడా విశాఖ వీ ఎం ఆర్ డి ఏ పార్కు లో వున్న స్కేటింగ్ రింక్ సిద్ధంగా లేవు. కానీ ఈ తప్పుదారి పట్టించే రింక్ నిర్మాణ హామీలు ఇప్పుడు మొత్తం జాతీయ ఈవెంట్‌ను అనిశ్చితిలోకి నెట్టాయి. స్థానిక అసోసియేషన్ నిర్వాకం కారణం గా జాతీయ స్థాయి రింక్ నిర్మాణం లో జరిగిన లోపాల కారణంగా 25కు పైగా రాష్ట్రాల నుండి రావాల్సిన అథ్లెట్లు ప్రయాణం, వసతిని బుక్ చేసుకోలేక గందరగోళంలో పడ్డారు. ఛాంపియన్‌షిప్ జరుగుతుందో లేదో తెలియక ప్రొఫెషనల్ కోర్సుల కోసం జాతీయ స్థాయి సర్టిఫికెట్లపై ఆధారపడిన విద్యార్థులు ఇప్పుడు కొంతమంది వ్యక్తుల బాధ్యతారహిత చర్యల కారణంగా బాధపడుతున్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ చుట్టూ ఉన్న గందరగోళ నిర్వహణ లోపం కారణంగా వేలాది మంది యువ స్కేటర్ల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ ఎస్ ఎఫ్ ఐ) వైజాగ్ స్కేటింగ్ రింక్‌లోని అన్ని పునరుద్ధరణ పనులు నవంబర్ 25 నాటికి పూర్తవుతాయని ఏ పీ రోలర్ స్కేటింగ్ (ఏపీ ఆర్ ఎస్ ఏ ) కోర్టుకు సమర్పించింది. కానీ వాస్తవ పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంది. దాదాపు 20శాతం పనులు అసంపూర్ణంగా ఉన్నాయి, రింక్ నిర్మాణ స్థలంగానే ఉంది మరియు జాతీయ ఛాంపియన్‌షిప్‌కు అవసరమైన అవసరమైన సౌకర్యాలు ఎక్కడా సిద్ధంగా లేవు. ఈ తప్పుదారి పట్టించే హామీలు ఇప్పుడు మొత్తం ఈవెంట్‌ను అనిశ్చితిలోకి నెట్టాయి. రింక్ సిద్ధం కాకుండా నే మరో రెండు మూడు రోజుల్లో జాతీయ స్థాయి టోర్నమెంట్ ఎలా నిర్వహిస్తారోనన్న అనుమానం క్రీడా పండితుల్లో వ్యక్తమవుతోంది. తల్లిదండ్రులు మరియు అథ్లెట్లు గౌరవ హైకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులను తప్పుదారి పట్టించి, సమాఖ్య నియమాలను విస్మరించి, వేలాది మంది పిల్లల బంగారు కెరీర్‌లను ప్రమాదంలో పడేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వ పెద్దలు, అధికార యంత్రాంగం ఈ టోర్నమెంట్ పై దృష్టి సారించి వాస్తవాలను ప్రభుత్వం దృష్టిలో తీసుకెళ్లాలని కోరుతున్నారు.

# అన్నవరం రైతుల సమస్యకు పరిష్కారం



**పద్మనాభం, డిసెంబర్ 02, మేజర్‌న్యూస్:** భీమిలి మండలంలోని అన్నవరం భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. ఈ ప్రాంతంలో మే ఫెయిర్, ఒబెరాయ్ వంటి ప్రముఖ హోటల్స్.. రిసార్ట్స్.. కు ప్రభుత్వం భూములు కేటాయించిన విషయం విదితమే. 28 మంది రైతులు ఒక్కొక్కరు 50 సెంట్లు చొప్పున దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో సాగు చేసుకుంటున్నారు. ఆతిథ్య రంగానికి ప్రభుత్వం భూములిచ్చిన సమయంలో రైతులు ఆందోళన చేశారు. అయితే భూ సాగుకు సంబంధించి ఎలాంటి అధికారిక రికార్డులు లేకపోవడంతో రైతులకు పరిహారం చెల్లింపు సాధ్యపడదని అధికారులు అప్పట్లో తేల్చి చెప్పారు. దీంతో తమకు న్యాయం చేయాలని రైతులు కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో రైతులు ఎమ్మెల్యే గంటా ను మంగళవారం ఎం.వి.పి. కాలనీ లోని ఆయన నివాసంలో కలిశారు. రైతులు.. భీమిలి ఎమ్మార్వో పి.రామారావు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, చిక్కాల విజయ్ బాబు లతో చర్చించిన తర్వాత ఒక్కో రైతుకు స్థానికంగా 6 సెంట్ల స్థలాన్ని, కుటుంబానికి ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ ప్రతిపాదనకు రైతులు సానుకూలంగా స్పందిస్తూ.. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న గంటా కు కృతజ్ఞతలు తెలిపారు. కోర్టులో దాఖలు చేసిన కేసు విత్ డ్రా సహకరించడానికి రైతులు సుముఖత వ్యక్తం చేశారు.

## 12 వ వార్డు లో అక్రమ అంతస్తులకు సెక్రెటరీ శ్రీకాంత్ అండ

**– క్రింద ఫార్మసీ..పైన అక్రమ అంతస్తులు – అధికారులకు ముడుపులు అందిస్తున్న సచివాలయం సెక్రటరీ శ్రీకాంత్**

**– చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**




**ఆరిలోవ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు చినగదిలి, సంతపాలెం లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. సచివాలయం సెక్రటరీ నుంచి మొదలుకొని టౌన్ ప్లానింగ్ అధికారుల వరకు ముడుపులు చెల్లిస్తే గాని అక్రమ అంతస్తులు కు అనుమతులు ఇవ్వడం లేదు. సంతపాలెం నేషనల్ ఫార్మసీ పైన అక్రమ అదనపు అంతస్తులు కు 21 సచివాలయం సెక్రెటరీ శ్రీకాంత్ భారీ మొత్తంలో బిల్డింగ్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ టౌన్ ప్లానింగ్ ఏ సి పి కి సంబంధిత అధికారులకు ఆయన చేతుల మీదుగా ముడుపులు అందిస్తున్నారని సమాచారం. తన సచివాలయం పరిధిలో ఏ అదనపు అంతస్తులు వెయ్యాలన్న సెక్రటరీని సంప్రదిస్తే చాలు.... బిల్డింగ్ యాజమానులకు ఒక్కొక్క అదనపు అంతస్తుకు ఒక్కొక్క రేట్ చెబుతూ ఆయనే పర్మిషన్లు ఇచ్చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కూడా చక్రం తిప్పుతూ డబ్బులు వసూలు చేసేవాడని ఇతను పై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. నేషనల్ ఫార్మసీ పై వేసినంతస్తులకు ఫిర్యాదులు రావడంతో ఆయనే దగ్గరుండి పై అదనపు అంతస్తుకు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో చిన్న రంధ్రం పెట్టించి, భారీగా సొమ్ములు ముట్టడంతో కొద్ది రోజుల్లోనే మూసి వేయించాడు. శ్రీకాంత్ పై మహావిశాఖ జీవీఎంసీ కమిషనర్ ఇతను చేస్తున్న వ్యవహారాలపై దృష్టి సారించి చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని,లక్షల్లో జీవీఎంసీ కి గండి కొడు తూ పైన వేసిన అదనపు అంతస్తులు కూలగొట్టాలని పలువురు కోరారు.

## జంగం జోషి ఆధ్వర్యంలో ఘనంగా కాలుష్య నియంత్రణ దినోత్సవం



**ఆనందపురం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆనందపురం వేములవలస లో ప్రపంచ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం, ఆనందపురం జోనల్ ఆఫీసు నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జంగం జోషి మాట్లాడుతూ, కాలుష్య నియంత్రణనే, పర్యావరణ పరిరక్షణ, ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని అరికట్టాలని, దీనికి గాను ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వస్తువులను వాడకం తగ్గించాలని తెలిపారు దీని ద్వారా,భావితరాలకు భరోసా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ సలహాదారులు కోన ప్రకాష్, మండల ఆర్ఎంపీ అధ్యక్షులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, గొట్టుముక్కుల రఘు, పాస్టర్ అసోసియేషన్ సభ్యులు బొత్స దేవిడ్ రాజు, ఇర్మియ మరియు ఆఫీస్ సిబ్బంది సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## పలు కార్యక్రమాలు పై అవగాహన కల్పించిన ఆరోగ్య, పారిశుద్ధ్య అధికారులు




**మధురవాడ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** జోన్2 మధురవాడ 7వవార్డ్ 67సచివాలయం పరిధిలో దాబీ కాలనీలో ఉన్న ప్రభుత్వ బాలుర హాస్టల్‌లో ఆరోగ్యం మరియు డ్రై డే ఫ్రైడే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జోన్ 2 ఆరోగ్య అధికారి మంగరాజు మరియు వార్డ్ పారిశుద్ధ్య అధికారి సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహనలో అధికారులు విద్యార్థులకు హాస్టల్ సిబ్బందికి పరిసరాలలో పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిశుభ్రత వల్లే అనారోగ్యం నివారించవచ్చని తెలిపారు. నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ప్రతి శుక్రవారం అన్నీ కాళీ చేసి డ్రైడే ఫ్రైడే నిర్వహించాలని సూచించారు. 7వ వార్డ్ మలేరియా,డెంగ్యూ సిబ్బంది,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో స్పెషల్ డ్రైవ్ పరీక్షల నోటిఫికేషన్ విడుదల

**- 2010-11 నుంచి 2025 వరకు విద్యార్థులకు అవకాశం**

**- ఒక్కో పేపరక్కు రూ 1500 ఫీజుగా నిర్ణయం**

**- విద్యార్థులకు భారీ ఊరట**

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో స్పెషల్ డ్రైవ్ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్ను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి. చిట్టిబాబు విడుదల చేశారు. 2010-11 సంవత్సరం నుంచి 2025 వర కు వర్సిటీలో ప్రవేశం పొందిన విద్యార్థులు స్పెషల్ డ్రైవ్ పరీక్షలకు అర్హులు. డిసెంబర్ 4వ తేదీ నుంచి ఏయూ పరీక్షల విభాగం వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. డిసెంబర్ 26వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను ఫిబ్రవరి 20వ తేదీనుంచి నిర్వహించాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పరీక్షలన్నీ ఏయూ క్యాంపస్లోలోనే జరుగుతాయి. థియరీ పరీక్షకు ఒక్కదానికి రూ.1500, ప్రాక్టికల్ పరీక్ష, వైవా, ప్రాజెక్ట్ పరీక్షలకు ఒక్కోదానికి రూ. 3 వేలు చొప్పున పరీక్ష ఫీజుగా చెల్లించాలి. పరీక్ష కేంద్రాలు, టైం-టేబుల్ తదితర వివరాలను ఏయూ వెబ్సైట్లో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు సంబంధించి రీ వెల్యుయేష సీ విధానం అమలు చేయమని అధికారులు సూచించారు. డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కోర్సులలో బ్యాక్ లాగ్స్ ఉన్న విద్యార్థులంతా సత్వరం దరఖాస్తు చేసుకోవాలని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గతంలో విద్యార్థులకు స్పెషల్ ఎగ్జామినేషన్స్ నిర్వహించేవారు. దీనికి ఒక్కో పేపరకు రూ 15 వేలు పరీక్ష రుసుముగా విద్యార్థి చెల్లించాల్సి ఉండేది. ఇది విద్యార్థికి ఆర్థికంగా భారంగా నిలుస్తోంది. దీనిని గుర్తించిన అధికారులు స్పెషల్ ఎగ్జామినేషన్ స్థానంలో స్పెషల్ డ్రైవ్ విధానం తీసుకువచ్చారు. దీని ఫలితగా కేవలం రూ 15వేలు చెల్లించి థియరీ, రూ 3 వేలు చెల్లించి ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులకు హాజరయ్యే అవకాశం కలుగుతోంది. అదే విధంగా 2010-11 సంవత్సరం నుంచి 2025 మధ్యలో చదివిన విద్యార్థులు తమ బ్యాక్ లాగ్లకు సంబంధించి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఇది మంచి అవకాశంగా నిలుస్తోంది.

# ఎల్‌యుబితో గీతం అవగాహన ఒప్పందం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఎల్‌యుబితో గీతం అవగాహన ఒప్పందం చిన్న, మధ్యతరహ పరిశ్రమలకు సహకారం దేశంలోని చిన్న మధ్యతరహ పరిశ్రమలకు సహకరించడానికి లఘు ఉద్యోగ్ భారతి (ఎల్‌యుబి) సంస్థతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మంగళవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు ఎల్‌యుబి ప్రతినిధులు ఓం ప్రకాష్‌గుప్తా, టి.యోగేష్ చంద్ర, ఎ.కృష్ణబాలాజి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. గీతం ప్రో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వందకోట్ల రూపాయిల వ్యయంతో గీతం డీమ్డ విశ్వవిద్యాలయంలో మూర్తి ప్రయోగశాలలను ఏర్పాటు చేసి పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా పరిశోధనలను చేపడుతున్నామని వెల్లడిరచారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం ఆధ్వర్యంలో గీతం టెక్నాలజి ఎనేబిలింగ్ సెంటర్ (జి-టెక్) ద్వారా పరిశోధనల ఫలితాలను పరిశ్రమలకు అందిస్తున్నామని తెలిపారు. లఘు ఉద్యోగ్ భారతి (ఎల్‌యుబి) జాతీయ కోఆర్డినేటర్ జయంతి గోయల మాట్లాడుతూ దేశంలోని 27 రాష్ట్రాలలోని 590 జిల్లాలలో గల 60 వేలకు పైగా చిన్న, మధ్యతరహ పరిశ్రమలు ఎల్‌యుబిలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న చిన్న,మధ్యతరహ పరిశ్రమలలో పనిచేస్తున్న యువతకు నైపుణ్య శిక్షణ, విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలను పారిశ్రామిక ఉత్పత్తులుగా మలుచుకునే నేర్పును అందించడానికి ఈ అవగాహన ఒప్పందం ఉపయోగపడగలదన్నారు. వంద రోజులలో వంద టెక్నాలజీలను విద్యాలయాల నుంచి పరిశ్రమలకు అందించాలనే లక్ష్యంతో ఇప్పటికే దేశంలోని ప్రముఖ ఐఐటిలు, గీతం వంటి విద్యాసంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడిరచారు. అనంతరం ఎల్‌యుబి ప్రతినిధి బృందం గీతంలోని వివిధ పరిశోధన కేంద్రాలను, ప్రయోగశాలలను సందర్శించారు.

# క్రీడల్లో ప్రతిభ సాదిస్తే ఉన్నత స్థానాలు




**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** క్రీడల్లో ప్రతిభ సాదిస్తే ఉన్నత స్థానాలను అదిరోహిస్తారని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ అన్నారు. ఆంధ్రాయూనివర్శిటి ఫుట్బాల్ జట్టు ఎంపిక మంగళవారం జరిగింది. ఈసందర్భంగా ఏయూ యూనివర్శిటి ఫుట్బాల్ క్రీడాకారులను డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులకు క్రీడా రిజర్వేషన్ అందిస్తుందని, క్రీడాకారులు రిజర్వేషన్ ను వినియోగించుకోవాలని కోరారు. ఇటీ వల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో వందలాది మంది క్రీడాకారులు ఉపాధి అవకాశాలు సాదించారన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని సూచించారు. ఏయూ ఫుట్ బాల్ జట్టులో బి. వరుణ్ ఎసిటి కాలేజ్, సిహెచ్ పావన్ బాబు ఎవిఎన్ కాలేజ్, ఆర్. కృష్ణ, ఎ.కె.రామ్, ప్రణీత్, బి.ఎం. కుమార్, ఎస్.కె. రెడ్డి, కాలేజ్,యుబి రాజేష్ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల, టి రాజశేకర్, ఎ. విజయకుమార్, ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల, వి. హర్షవర్ధన్ డాక్టర్ ఎల్ బి కళాశాల, ప్రభాత్ గౌన్నా కేలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, నవీన్ ఎస్.డి. కాలేజ్, బి. రామకృష్ణ ఏక్టె కాలేజ్, ఎండి అమాన్, ఎం. రేవంత్, ఎ. అక్సిత్, ఏక్ట్ కాలేజ్, ఆర్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు. బుల్లయ్య కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, పీడీ డాక్టర్ లక్షణ్ రెడ్డి, డాక్టర్ రాజ్ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం

# జయప్రదం చేయండి

**- కాలుష్యం నివారణకు కృషి చేయండి - ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు - మన సముద్రాలను మనమే కాపాడుకుందాం - జెవి రత్నం వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ**





**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం జయప్రదం చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. మంగళవారం విశాఖపట్నం లోని పెద్ద జాలారి పేటలో ఎ ఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు బీచ్ క్లీనప్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కాసు నేతృత్వంలో, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లు సుశీల, స్వాతి ల పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో రత్నం మాట్లాడుతూ కాలుష్యం నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు ని పిలుపునిచ్చారు. మన సముద్రాలను మనమే కాపాడుకుందాం అని, సముద్రాలు చెత్త కుండీలు కావని వివరించారు. ఇంటి వద్ద కూరగాయల పంటలు పండించడం ఎలా అనేది వివరించారు. ఈ కార్యక్రమంలో మిద్దె తోట రైతు అన్నపూర్ణ అవగాహన కల్పించారు, ఏక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ అనకాపల్లి హెచ్ ఆర్ డి ఐ.కృష్ణ కుమారి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపి పిసిబి, కోరమాండల్ ఫెర్టలైజర్స్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ లు అందజేసిన గుడ్డ సంచులు విద్యార్థులకు పంపిణీ చేశారు, ఇంటింటికీ వంగ, టమాటా, పచ్చిమిర్చి, పచ్చి మిర్చి మొక్కలు పంపిణీ చేశారు. ఒక్క సారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు అనె నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అనాలోచిత నిర్ణయం..



## • 37వ వార్డులో కోటి సంతకాల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** పేదల కోసం నిర్మించిన 17 వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం కూటమి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయమని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 37వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, వార్డ్ ప్రెసిడెంట్ ఆకుల యేసు ఆధ్వర్యంలో మంగళవారం ఏవిఎన్ కాలేజీ వద్ద కోటి సంతకాల (రచ్చబండ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసుపల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు. మేధావులు, విద్యార్థులు, ప్రజలు నుండి సంతకాలు సేకరించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ వైద్య విద్యను పేదలకు చేరువ చేసిన జగన్మోహన్ రెడ్డి పై అక్కసు తో చంద్రబాబు చేస్తున్న 17 మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ దుర్మార్గమని మండిపడ్డారు. తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని వాసుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ ఆకుల యెషు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్యి దేవిద్రాజు,జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ గుంటూ ఆనంద్,37వ వార్డ్ ఇంచార్జి గంగళ్ల రామరాజు,ప్రతి రమణ,జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్,29వ వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు,30వ వార్డ్ ప్రెసిడెంట్ దస్మతుల మణికయాల రావు,వార్డ్ జనరల్ సెక్రటరీ నోళ్ళ చంటి, వార్డ్ సెల్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి , రోజా,రమణి, సౌత్ ప్రెసిడెంట్ కోరాడ సురేష్, సంతోష్, జిల్లా యూత్ సెక్రటరీ తమినేని శ్రీను,మని కిషోర్, ఆనంద్,37వ వార్డు సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.